అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 2-8-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 213 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

జడలు విప్పిన మతోన్మాదం

హర్యానాలో ఐదుగురు మృతి...పలువురికి గాయాలు

- మసీదు, వాహనాలకు నిప్పు
- నూహ్‌లో కర్ఫ్యూ...గురుగ్రామ్‌లో 144వ సెక్షన్

చండీఘర్ : హర్యానాలో రెండు వర్గాల మధ్య చెలరేగిన మతపరమైన హింసాకాండలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఐదుకు చేరింది. నూహ్ జిల్లాలో సోమవారం వీహెచ్‌పీ నిర్వహించిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. ర్యాలీలో పాల్గొన్న వారు మార్గమధ్యంలో ముస్లింలతో ఘర్షణకు దిగారు. ఆందోళనకారులు వందలాది వాహనాలను తగలబెట్టారు. నూహ్ పొరుగున ఉన్న గురుగ్రామ్, ఫరీదాబాద్, పల్వాల్ జిల్లాలకు కూడా అల్లర్లు వ్యాపించాయి. నూహ్‌లో కర్ఫ్యూ విధించగా గురుగ్రామ్‌లో 144వ సెక్షన్ అమలులో ఉంది. సోమవారం చెలరేగిన ఘర్షణల్లో ఇద్దరు హోం గార్డులు సహా నలుగురు చనిపోయారు. అనేకమంది గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో సాద్ అనే వ్యక్తి మంగళవారం చనిపోవడంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది.

నూహ్‌లో చెలరేగిన హింస తొలుత గురుగ్రామ్‌కు పాకింది. అక్కడ సెక్టార్ 57లోని ఓ మసీదుకు మతోన్మాదులు నిప్పుపెట్టారు. మారణాయుధాలతో అర్ధరాత్రి స్వైరవిహారం చేసిన దుండగులు ముందుగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు గాయపడగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి చనిపోయాడు. అతనిని బీహార్‌కు చెందిన సాద్‌గా గుర్తించారు. నూహ్‌లో చెలరేగిన హింసాకాండలో తీవ్రంగా గాయపడిన హోం గార్డులు నీరజ్, ...13లో



సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఖండన 6లో..

వ్యవస్థ కుప్పకూలింది

మణిపూర్ హింసపై సుప్రీం ఆగ్రహం

- విచారణ జరిపేది ఇలాగేనా..?: పోలీసులను నిలదీసిన కోర్టు
- కేసుల నమోదులో తీవ్ర జాప్యం జరిగిందని మండిపాటు
- విచారణ కూడా నత్తనడకలా సాగుతోందని వ్యాఖ్య



న్యూఢిల్లీ : మణిపూర్‌లో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు దారుణంగా విఫలమయ్యారని తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు తన ఎదుట స్వయంగా హాజరు కావాలని, తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని మణిపూర్ డీజీపీని ఆదేశించింది. రాష్ట్రంలో దాఖలైన 6,523 ఎఫ్ఐఆర్‌లపై ప్రభుత్వం సమర్పించిన నివేదికను ప్రస్తావిస్తూ ధర్మాసనం ...6లో

అవిశ్వాస తీర్మానంపై 8న చర్చ

అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 8 నుంచి 10 మధ్య పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన లోక్‌సభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ బీఏసీ సమావేశాన్ని ప్రతిపక్షాలు బహిష్కరించాయి. అవిశ్వాస తీర్మానంపై తక్షణమే చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ తీర్మానంపై ప్రధాని మోడీ శుక్రవారం మధ్యాహ్నం స్పందించే అవకాశం ఉందని ప్రభుత్వం సమావేశంలో పేర్కొంది.





ఎస్ఎఫ్ఐ రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం..

విద్యార్థి నేతలు మూర్తి, నాగరాజు సహా పలువురి అరెస్టు

- ఎన్ఈపీని రద్దు చేయాలి
- ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలి
- విభజన హామీలను కేంద్రం అమలు చేయాలి : విద్యార్థుల డిమాండ్
- అక్రమ అరెస్టులను ఖండిస్తూ నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020) రద్దు చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. రాజ్‌భవన్ లోపలికి వెళ్లేందుకు ఆ సంఘం నాయకులు యత్నించారు. ప్లకార్డులు ప్రదర్శించి 'ఎన్ఈపీని రద్దు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలి'అంటూ నినాదాలు చేశారు. అప్పటికే పెద్దఎత్తున మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆ సంఘం నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దొరికిన వారిని దొరికినట్టుగానే ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సంతోష్ రాథోడ్, కె ప్రశాంత్, సహాయ కార్యదర్శులు కె అశోక్‌రెడ్డి, బి శంకర్, కేంద్ర కమిటీ సభ్యురాలు ఎం మమత సహా పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మూర్తి, నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే కరోనా సమయంలో పార్లమెంటులో బిల్లు పెట్టి చర్చ లేకుండానే ఆమోదించిన ఎన్ఈపీని తక్షణమే రద్దు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ఈపీ అమల్లోకి వస్తే ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి వెళ్తుందనీ, కార్పొరేట్, ప్రయివేటు విద్యారంగం మరింత బలోపేతమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా విద్యారంగం మరింత వ్యాపారంగా మారుతుందన్నారు. ఇంకోవైపు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్ఈపీలో ప్రాథమిక స్థాయిలోనే ఫౌండేషన్ కోర్సు పేరుతో అంగన్‌వాడీ వ్యవస్థను రద్దు చేసి విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి తీసుకెళ్లే కుట్ర చేసిందని విమర్శించారు. పాఠశాల విద్యకు సంబంధించి చదువు మధ్యలో మానేసి వృత్తివిద్యాకోర్సులను తీసుకోవచ్చనే నిబంధనతో డ్రాపౌట్లు పెరుగుతారని చెప్పారు. ఎన్నైనా ప్రయివేట్ వర్సిటీలను ఏర్పాటు చేసుకోవచ్చనే నిర్ణయంతో విద్య మరింత ప్రయివేటుపరం అవుతుందని విమర్శించారు. విదేశీ వర్సిటీలు రావడం వల్ల ఫీజులు భారీగా పెరుగుతాయనీ, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతారని అన్నారు. విభజన హామీలను నెరవేర్చాలని ...13లో

సర్కారు బస్సు స్టీరింగ్ ఎటు?



- విలీనాన్ని స్వాగతిస్తున్నా.. అనేక అనుమానాలు..
- ప్రయివేటీకరణ దిశగా తీసుకెళ్తారేమోనని ఆందోళన

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర మంత్రిమండలి సోమవారం తీసుకున్న నిర్ణయాన్ని ఆ సంస్థ ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. అయితే వారిని పలు అనుమానాలు వెంటాడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే కార్పొరేట్ ఎలక్ట్రిక్ బస్సుల రూపంలో టీఎస్ఆర్టీసీ పెట్టుబడుదారుల చేతుల్లోకి వెళ్తున్న దశలో ఉన్నపళంగా సీఎం కేసీఆర్ తీసుకున్న ప్రభుత్వంలో విలీన నిర్ణయంపై ఉద్యోగుల్లో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం తరహాలోనే విలీనం చేసి ఆ తర్వాత ప్రయివేటీకరణకు పూనుకునే యోచన ఏమైనా ఉందా అనే అనుమానాలను కూడా ఆర్టీసీ సంఘాలు వెలిబుచ్చుతున్నాయి. ఈ విలీన ప్రక్రియలో ప్రభుత్వం చూపే చిత్తశుద్ధిపైనే ఆర్టీసీతో పాటు ఆ సంస్థ ఉద్యోగుల భవితవ్యం ఆధారపడి ఉన్న నేపథ్యంలో ఏపీలో ఆర్టీసీ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు కొన్ని కార్మిక సంఘాలు సమాయత్తం అవుతున్నాయి.

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై భిన్నస్వరాలు

వెసులుబాట్లు ఉంటాయా..?

రాష్ట్రంలోని 40వేలకు పైగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తుండటాన్ని స్వాగతిస్తున్నా.. విలీనంతో ఇప్పుడున్న అనేక వెసులుబాట్లను కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందేమో అన్న భయం సిబ్బందిలో ఉంది. దీనిలో ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన 2017, 2021 పీఆర్సీలు, అలాగే 2013లో బాండ్ల రూపంలో ఉన్న 50శాతం పీఆర్సీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఇంకా 160 డీఏ, ఒకాయిల చెల్లింపుల వంటి అంశాల ప్రస్తావన ప్రభుత్వ ప్రకటనలో లేదు. ప్రస్తుతం కార్పొరేషన్‌గా ఉండటంతో కార్మిక సంఘాలు సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వంలో విలీనంతో ట్రేడ్ యూనియన్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. యూనియన్లు ఉండకుంటే తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీలో ఉన్న సీసీఎస్ (సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ) సౌకర్యం, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ బీమా, అన్‌లిమిటెడ్ వైద్య సౌకర్యాన్ని కోల్పోయి రూ.3 లక్షల వరకే వైద్యం ఖర్చులు పరిమితమవుతాయి. అంతకుమించితే చేతి నుంచి చెల్లించాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా రాష్ట్రంలో దాతలు సమకూర్చిన ఎన్నో విలువైన ఆస్తులు ఆర్టీసీకి ఉన్నాయి. విలీనం అంటే సిబ్బంది మాత్రమే. సంక్షేమం కూడా ...6లో

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సీపీఐ(ఎం) హర్షం

ఇది రాజకీయ ప్రకటనగా మిగిలిపోవద్దని సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తున్నట్టు రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. మెట్రో రైల్ విస్తరణ, అనాథ పిల్లల సంరక్షణకు ఆర్ఫన్ పాలసీ, వరంగల్ విమానాశ్రయం, హకీంపేట్ విమానాశ్రయం, మరో ఎనిమిది వైద్య కళాశాలలకు ఆమోదం లాంటి అంశాలన్నీ హర్షించదగ్గవేనని తెలిపింది. అయితే ఆర్టీసీకి సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ...13లో

చిత్తశుద్ధి లేకుంటే విలీనం సహేతుకం కాదు

ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీని విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ ఇది చిత్తశుద్ధి లేని విలీనమైతే మాత్రం సిబ్బందంతా ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఏపీ తరహాలో కాకుండా నిజాయితీగా విలీన ప్రక్రియ కొనసాగించాలని కోరుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్న అన్ని రకాల వెసులుబాట్లు ఆర్టీసీ సిబ్బందికి లభించేలా ప్రభుత్వం నిజాయితీగా విలీన ప్రక్రియ చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాం.

గడ్డం లింగమూర్తి, ఎస్‌డబ్ల్యూఎఫ్ స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ,
పిట్టల సుధాకర్, ఖమ్మం రీజియన్ కార్యదర్శి

చందమామ వైపుగా.. చంద్రయాన్-3




బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్-3 చందమామ దిశగా సాగుతోంది. చంద్రయాన్-3 భూమి చుట్టూ తన కక్ష్యలను విజయవంతంగా పూర్తి చేసిందని, ప్రస్తుతం చంద్రునిపైకి వెళుతుందని ఇస్రో మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చంద్రయాన్-3ను ప్రవేశపెట్టామని, ఈ నెల 5న చంద్రుడి కక్ష్యలోకి చేరుకుంటుందని ఇస్రో ట్వీట్ చేసింది. ఈ నెల 23న చంద్రయాన్-3ను చంద్రుడిపై ల్యాండ్ చేయాలని ఇస్రో ప్రణాళికలు వేస్తుంది. జులై 14న శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3ను ప్రయోగించిన సంగతి తెలిసిందే.

సెప్టెంబర్ 15న టెట్

27న ఫలితాలు విడుదల

- నేటినుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- వాటి సమర్పణకు తుది గడువు 16
- నోటిఫికేషన్ విడుదల
- దరఖాస్తు ఫీజు రెట్టింపు
- రూ.200 నుంచి రూ.400కు పెంపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, టెట్ చైర్‌పర్సన్ శ్రీదేవసేన, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ...13లో



మతోన్మాద, ఆధిపత్యభావాలపై యుద్ధం చేయాలి

ప్రత్యామ్నాయ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : నవతెలంగాణ 8వ వార్షికోత్సవంలో తమ్మినేని

- మానవవాదాన్ని సృష్టించాలి : దేవరాజు మహరాజు
- నిజాలను నిర్భయంగా చెప్పాలి : తెలకపల్లి రవి
- పత్రికా, మీడియా వ్యాపారమయమైంది : సీజీఎం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రస్తుతం పెట్టుబడిదారీ సమాజం వేగంగా విస్తరిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది వ్యక్తుల వద్ద విపరీతమైన సంపద పోగవుతున్నదనీ, దాని చుట్టే వ్యవస్థలు తిరుగుతున్నాయని చెప్పారు. అందుకే పెట్టుబడిదారీ సమాజంలో ...14లో

ప్రజలు చస్తుంటే, మహారాష్ట్రలో రాజకీయాలా?

తెలంగాణతో కేసీఆర్ పేగు బంధం తెగిపోయింది

- మృతుల కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి : రేవంత్ రెడ్డి
- ఢిల్లీ తెలంగాణ భవన్‌లో ఎంపీ కోమటి రెడ్డితో కలిసి నిరసన
- రైతులను ఆదుకోకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం : కోమటిరెడ్డి



న్యూఢిల్లీ : రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు తెలంగాణతో పేగుబంధం తెగిపోయిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి విమర్శించారు. భారీ వర్షాలతో రాష్ట్రంలో రైతులు కష్టాలు, కన్నీళ్లలో ఉంటే రైతులను పరామర్శించాల్సిన కేసీఆర్, రాజకీయాల కోసం మహారాష్ట్రలోని కొల్హాపూర్ వెళ్లారని విమర్శించారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయమా? అని ప్రశ్నించారు. మానవత్వం ఉన్న వారు ఇలాంటి రాజకీయాలు చేస్తారా? అని నిలదీశారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లకుండా మహారాష్ట్రకి వెళ్లి పార్టీ ఫిరాయించిన వారికి కండువాలు ...13లో

466 అమ్మఒడి వాహనాలు

జెండా ఊపి ప్రారంభించిన సీఎం కేసీఆర్



- కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు.....
- కరోనా కాదు... దాని తాతొచ్చినా....ఎదుర్కొంటాం
- బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాల్లో ఘర్షణలు లేదా స్కాంలు
- తెలంగాణలో స్కీంలే ...స్కీంలు : మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరోనా కాదు... దాని తాతొచ్చినా ఎదుర్కొనేంతగా వైద్యారోగ్యశాఖ బలోపేతమైందని ఆ శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ కొత్తగా 466 అమ్మఒడి, 108 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రభుత్వాస్పత్రుల్లో 17 వేల పడకలుంటే వాటిని 50 వేలకు పెంచుకోగలిగామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అమ్మఒడి వాహనాలతో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులను ఇంటి నుంచి ఆస్పత్రికి, ఆస్పత్రి నుంచి ఇంటికి ఉచితంగా చేరుస్తున్నామని తెలిపారు. జిల్లాకో మెడికల్ కాలేజీలు, అత్యధిక ఎంబీబీఎస్ సీట్లతో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్నట్టు తెలిపారు. కొత్త వాహనాల రాకతో అంబులెన్సుల సంఖ్య 455కు పెరిగి, గతంలో లక్ష మందికి ఒకటుంటే ప్రస్తుతం 75 వేల మందికి ఒక అంబులెన్స్ అందుబాటులోకి వచ్చిందన్నారు. అమ్మఒడి వాహనాల ద్వారా ప్రతి రోజు నాలుగు వేల మందికి, 108 వాహనాల ద్వారా రెండు వేల మందికి సేవలందుతున్నాయని ...13లో

నేడు, రేపు మోస్తరు వానలు

రాష్ట్రంలో 144 ప్రాంతాల్లో వర్షం

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కూడా పడే సూచనలున్నాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. మంగళవారం రాత్రి 10 గంటల వరకు 144 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్‌లో అత్యధికంగా 2.78 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఖనిజ సంపద దోపిడీకే మణిపూర్ అల్లర్లు

మెయితీల ఆకృత్యాలకు పాలకుల వత్తాసు

- అమిత్‌షా పర్యటన తర్వాత పెరిగిన హింస: ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

మణిపూర్‌లో విస్తారంగా ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టడానికి సాగుతున్న కుట్ర ఫలితంగానే అక్కడ హింస చెలరేగుతోందని రాజకీయ శాస్త్రవేత్త, హక్కుల ఉద్యమ నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఇండియా (మెఫి) మంగళవారం ఏర్పాటు చేసిన 'మెఫీ టేక్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన మెయితీ తెగ వారిని రెచ్చగొట్టి, వారి ఆకృత్యాలకు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. విభజించి పాలించు సిద్ధాంతాన్ని పాటిస్తున్న ప్రభుత్వాలు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండటం వల్లే హింస మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార వర్గాలకు సన్నిహితంగా ఉన్న మెయితీలకు దొడ్డిదారిన ప్రభుత్వ ఆయుధాలు అందుతున్నా స్థానిక పోలీసులు, పారా మిలిటరీ బలగాలు మౌనం పాటిస్తున్నాయని ఆరోపించారు. మూడు వేల నుంచి నాలుగు వేల దాకా తుపాకులను, రెండు నుంచి మూడు లక్షల దాకా బుల్లెట్లను మెయితీలు లూటీ చేస్తే.. తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన భద్రతా దళాలు ఆయుధాలు అప్పజెప్పండి అంటూ ప్రాధేయపడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటిదాకా మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో, పరిసర ప్రాంతాల్లో నివసిస్తూ ప్రభుత్వ కాంట్రాక్టులతో ధనికులుగా మారిన మెయితీలు ఇప్పుడు కొండ ప్రాంతాల్లోని అటవీ సంపదపై కన్నేశారని తెలిపారు. వాస్తవానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మణిపూర్‌లో పర్యటించిన తర్వాతే అక్కడ ఘర్షణలు మరింత ఎక్కువయ్యాయని చెప్పారు. దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలన్న ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాలను సాధించడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

గుజరాత్‌లో జరిగిన నరమేధం కానీ, ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న దురాఘతాలు కానీ అందులో భాగమేనని చెప్పారు. క్రిస్టియన్‌లైన కుకీలకు చెందిన 300 చర్చీలను మెయితీలు కూల్చేయడం దారుణమన్నారు.

ఈ కార్యక్రమానికి మెఫీ ట్రస్టీ, సీనియర్ జర్నలిస్టు, ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

మెఫీ మేనేజింగ్ ట్రస్టీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి ఏ రాజేష్, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

సత్వరమే లక్ష రుణమాఫీ చేయాలి

- విపత్కర పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం బాసటగా నిలవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవ తెలంగాణ- అచ్చంపేట

గత ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ.. లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సోమవారం అచ్చంపేట పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో దేశనాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రైతులకు లక్ష రుణమాఫీ చేస్తామన్న హామీని సీఎం కేసీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. భారీ వర్షాలతో నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ.. ఎరువుల ధరలను విపరీతంగా పెంచుతూ.. సబ్సిడీలు తగ్గిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి బాసటగా నిలవాలని సూచించారు. పీఎం కిసాన్ సమ్మాన్ రూ.2000 రైతులను ఆదుకునే విధంగా లేదని, ఏడాదికి మూడు దఫాలుగా రూ.6000 చొప్పున 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట బీమా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేకూర్చేవిధంగా ఉందని, దాన్ని రైతులకు ఉపయోగకరంగా మార్చాలని అన్నారు. ఆయా పంటలకు మద్దతు నిర్ణయించి, కేంద్రంలో చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, చింత ఆంజనేయులు, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు శంకర్‌నాయక్, శివవర్మ శ్రీనివాసులు, అశోక్ మల్లయ్య, నిర్మల, బాలస్వామి, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

కండ్లకలకపై ప్రజలకు అవగాహన కల్పించాలి

అధికారులకు మంత్రి హరీశ్ రావు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా కండ్లకలక కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆ వ్యాధి రాకండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాప్తి నివారణా చర్యలు, చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కండ్లకలక, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల తమ వైద్యారోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు. కండ్లకలక విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ తరహా ఇన్ఫెక్షన్ కారణంగా ప్రమాదకర పరిస్థితులేమి ఏర్పడవని స్పష్టం చేశారు. సరోజినీ దేవి కంటి ఆస్పత్రి వేళలు పెంచాలని ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజలింగంను మంత్రి ఆదేశించారు.

తెలుగులోనూ.... ఏఎన్‌ఎం పరీక్ష

ఎంపీహెచ్‌ఏ ఫిమేల్ (ఏఎన్‌ఎం) పరీక్ష నిర్వహణ విషయంలో ఏఎన్‌ఎంల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వారి కోరిక మేరకు పరీక్షను ఇంగ్లీష్‌తో పాటు, తెలుగులోనూ నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వారికి ఉచితంగా శిక్షణ ఇప్పించాలనీ, అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని ఆదేశించారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న వారికి తగిన వెయిటేజ్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు.

'ఇండియా' కూటమి ఏర్పాటు ఆహ్వానించదగిందే..

- ఎంసీపీఐ(యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ఓంకార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సెక్యులర్, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఏర్పడ్డ 'ఇండియా' కూటమి ఏర్పాటును ఆహ్వానిస్తున్నామనిఎంసీపీఐ(యు) ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, ఆర్‌ఎంపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగ రామ్ పాస్ల తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో ఎంసీపీఐ (యు), ఆర్‌ఎంపీఐ సంయుక్తంగా ఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) సమావేశాల ముగింపు సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. మతోన్మాద ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ప్రజాసమీకరణ చేయనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే మణిపూర్‌లో మారణహోమం జరిగిందని ఆరోపించారు. ఆదివాసీ ప్రజల ప్రాణాలపై, ఆస్తులపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రజలందరి సమక్షంలో నగ్నంగా ఊరేగిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన హీనమైన చర్యల వల్ల దేశమంతా సిగ్గుతో తల దించుకున్నదని తెలిపారు. ఆ ఘటనపై మోడీ తన నేర పూరిత ఉదాసీన ప్రకటన, స్పందనను తీవ్రంగా తప్పు పడుతున్నామన్నారు. తక్షణమే మణిపూర్ సీఎంను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

కార్మిక చట్టాల నిర్వీర్యానికి కుట్రలు : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- మిర్యాలగూడ

కార్మికులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. నేడు సమాజంలో అన్ని పనులనూ యంత్రాలతో చేయడం వల్ల కార్మికులకు పని దొరకడం లేదని తెలిపారు. కార్మికులకు ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పాలకులు పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా మార్చి కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికుల కుటుంబాలు వీధినపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం శ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ కార్పొరేట్ల కోసం పనిచేస్తున్నదని, పేదలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసి హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మిక చట్టాలు లేకుండా చేసేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని చెప్పారు.

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ రాజకీయ లబ్ది కోసం ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలను గుర్తించి అప్రమత్తతతో ఉండాలని కార్మికులకు సూచించారు. ప్రతి కార్మికునికీ విద్య వైద్యం ఉచితంగా అందించడంతో పాటు ఉపాధి కల్పించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలు, కార్మికుల పక్షాన పోరాడే నాయకులను చట్టసభలకు పంపించాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలన్నారు. కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. అనంతరం కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎంనాయుడు, సీపీఐ(ఎం) నాయకులు భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, యూనియన్ అధ్యక్షులు మందరాజు తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం

ఊపిరి పీల్చుకున్న వరద బాధితులు

నవతెలంగాణ - భద్రాచలం

భద్రాచలం వద్ద గోదావరి మంగళవారం మరింత తగ్గుముఖం పట్టింది. ఉదయం 10 గంటలకు 32 అడుగులు ఉన్న గోదావరి, రాత్రి 7 గంటలకు 28.40 అడుగులకు చేరుకుంది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదావరి కూడా అదే రీతిన తగ్గటంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సారి మూడో ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవహించింది. ఇక వరదల నెలగా భావించే ఆగస్టులోకి ప్రవేశించడంతో మళ్లీ టెన్షన్ అలముకుంది. ఇప్పటికే అనేక నష్టాలను, ఇక్కట్లను చవిచూసిన గోదావరి ప్రాంత ప్రజలు.. మున్ముందు ఎలా ఉండబోతుందోనని ఆందోళనలో ఉన్నారు.

ఇదిలా ఉండగా గోదావరి వరదలతో పునరావాస కేంద్రాలకు తరలిన వరద బాధితులు ఇంటి ముఖం పడుతున్నారు. ఇండ్లో పేరుకుపోయిన బురదను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

వివరించిన హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో వరద నష్టాన్ని అంతర్ మంత్రిత్వ శాఖ కేంద్ర బృందం మంగళవారం పరిశీలించింది. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందంలో ఎన్‌డీఎంఏ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి (టీం లీడర్), డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల్, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్ ఎన్‌ఆర్‌ఎస్సీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే ఉన్నారు. ఈ బృందం గ్రేటర్ వరంగల్‌లో దెబ్బతిన్న ఇండ్లు, రహదారులతో పాటు దెబ్బతిన్న పంటలు, వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ముందుగా హన్మకొండ కలెక్టరేట్‌లో హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అనంతరం వరదలతో దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా కేంద్ర బృందానికి వివరించారు.

వరంగల్ నగరంలో జులై 18 నుంచి 27 వరకు 600 ఎంఎం వర్షపాతం నమోదయిందని కమిషనర్ తెలిపారు. దెబ్బతిన్న 150.61 కి.మీ సీసీ రోడ్లకు రూ110.71 కోట్లు, 82.73 కి.మీ బీటీ రోడ్లకు రూ.92.94 కోట్లు, 84.56 కి.మీ మెటల్ రోడ్లకు రూ.43.55 కోట్లు, 75.23 కి.మీ గ్రావెల్ రోడ్లకు రూ.9.37 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. అలాగే, 128 కి.మీ మురుగు కాలువలకు రూ.63.9 కోట్లు, 71 కల్వర్టులకు రూ.52.41 కోట్లు, 41.3 కి.మీ మంచినీటి పైప్‌లైన్‌లకు రూ.25 కోట్లు నష్టం జరిగిందని వివరించారు.

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌కు.. 535 కంప్లైంట్స్ రాగా 5 రెస్పాన్స్ టీమ్‌ల ద్వారా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, నగరంలో 199 కాలనీలు పాక్షికంగా నీటిలో మునగగా క్లియర్ చేసినట్టు తెలిపారు. పడిపోయిన 32 వృక్షాలను తొలగించామన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ద్వారా 27 ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు 3500 వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి భోజన సదుపాయం కల్పించినట్టు తెలిపారు. అనంతరం కేంద్ర బృందం కలెక్టర్లు కమిషనర్, అధికారులతో కలిసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని జవహర్ నగర్, పోతననగర్ ప్రాంతంలో భద్రకాళి బండ్ చెరువుకు గండిపడిన ప్రాంతాన్ని, బొంది వాగు ప్రాంతాన్ని పరిశీలించారు.

కేంద్ర బృందంతో అడిషనల్ కలెక్టర్ జి.మహేందర్, నీటి పారుదల శాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆర్ అండ్ బీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

ఐకేపీ వీఓఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి వీఓఏల వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించేలా, ఇతర సమస్యల పరిష్కరించేలా కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్వీ. రమ, రాష్ట్ర అధ్యక్షులు కె. రాజ్‌కుమార్, కోశాధికారి సుమలత, ఆఫీస్ బేరర్లు అంజి, వసియా బేగం, రాములు, దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ్మినేని దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. సమ్మె విరమిస్తే సమస్యలు పరిష్కరిస్తామన్న సెర్ప్ ఉన్నతాధికారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించేలా, రూ.26 వేల వేతనం ఇప్పించేలా రాష్ట్ర సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు విఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామా సంఘానికి ల్యాప్ ట్యాప్, నెట్ సౌకర్యం కల్పించేలా చూడాలని విన్నవించారు. వీఓఏలకు పది లక్షల రూపాయల సాధారణ బీమా, ఐడీకార్డులు, యూనిఫాం, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, సిసీలుగా పదోన్నతులు తదితర డిమాండ్లను నెరవేర్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌హెచ్‌జి, వీఓ లైవ్ మీటింగ్‌లను రద్దు చేసేలా చూడాలని కోరారు.

పోరాటాల ఫలితంగా జీవో 33 విడుదల

- గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు పట్ల హర్షం : ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పోరాటాల ఫలితంగానే జీవో నెంబర్ 33ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పలు సార్లు మంత్రిని, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించామని గుర్తు చేశారు. ఫలితంగానే జీవో నెంబర్25కు సవరణచేసి జీవో 33ను జారీ వల్ల వికలాంగుల ప్రయోజనాలు కొంత మేరకు నెరవేరుతాయని తెలిపారు. ఈ జీవో ప్రకారమే లబ్ధిదారుల ఎంపికలో వికలాంగులకు 5శాతం కేటాయిస్తామని ప్రభుత్వం పేర్కొనడం హర్షించదగిందని పేర్కొన్నారు. జీవో ప్రకారం జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గురుకుల పరీక్షకు 86.54శాతం అభ్యర్థులు హాజరు

- సజావుగా సాగిన పరీక్ష
- ట్రిబ్ కన్వీనర్ డాక్టర్ మల్లయ్య బట్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ గురుకుల పాఠశాలల్లో ఉద్యోగ నియామకాల కోసం నిర్వహిస్తున్న పరీక్షల్లో మొదటి రోజు 86.54 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్)కన్వీనర్ డాక్టర్ మల్లయ్య బట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సారిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో 10,920 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 9,450 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని తెలిపారు. మూడు షిఫ్టుల్లో హాజరైన అభ్యర్థులు.. ఫస్ట్ సెషన్‌లో 5,032 మంది హాజరు కావాల్సి ఉండగా 4,368 మంది, రెండో సెషన్‌లో 5,454 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4,720 మంది, మూడో సెషన్‌లో 434 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 362 మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు తమ పరీక్ష తేదీలను తెలుసుకుని వారం రోజుల ముందుగా హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని మల్లయ్య బట్టు సూచించారు.

జాతీయ విపత్తు కింద కేంద్రం రూ.5వేల కోట్లు కేటాయించాలి

- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి : సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో భారీవర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు కింద రూ.5 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ పట్టణంలో వరద ముంపునకు గురైన నయీంనగర్ పెద్ద మోరీ, జవహర్ నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి చాడ సందర్శించారు. అనంతరం బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులకు తీరని నష్టం జరిగిందని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి వెళ్లడంతో సరిపోదని, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేవలం రూ. 500కోట్లు కేటాయించడం కంటితుడుపు చర్యగానే ఉందని, వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్, హన్మకొండ పట్టణాల్లో నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయని, వాటిపై పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం వల్లనే కాలనీలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. పాలకుల అలసత్వం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ఆక్రమణకు గురైన నాలాలపై సర్వే చేసి, నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. నాలాలు వెడల్పు చేయాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సూచించారు. ఇటీవల వరదల వల్ల కొట్టుకొని పోయిన, కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, వరదల వల్ల మృతిచెందిన వారికి ఎక్స్‌గ్రేషియా అం దించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ కు ఏటా రూ.300 కోట్లు ఇస్తామని చెప్పిన సీఎం మాట నీటిమూటగా మారిందని, స్మార్ట్ సిటీ కింద ప్రకటించిన కేంద్రం ఏమిచ్చిందో బీజేపీ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.20వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పశువులు చనిపోయి నష్ట పోయారని, యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మారు పాక అనిల్‌కుమార్, కొట్టెపాక రవి, బాషబోయిన సం తోష్, మాలోతుశంకర్, మునిగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతాంశాల విస్మరణ...

శాసనసభకు మరికొద్ది నెలల్లో ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో... అసెంబ్లీ సమావేశాలకు రెండు రోజుల ముందుగా సోమవారం నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నది. కీలకాంశాలపై తీర్మానాలు చేసి... వాటిని వెంటనే అమలు చేయాలంటూ ఉన్నతాధికారులను, కలెక్టర్లను ఆదేశించింది. ప్రజా

రైతు బంధు, రైతు బీమాతోనే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయనే ధ్యాసలో ఉన్న ప్రభుత్వం... రుణమాఫీపై దృష్టి సారించకపోవటం రైతన్నకు నిజంగా శాపమే. ఇక డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి అసలు చెప్పనక్కర్లేదు. అనేక జిల్లాలు, మండలాల్లో లక్షలాదిగా దరఖాస్తులు వస్తే... వేలల్లో మాత్రమే ఇండ్లు కట్టించారు. ఆ కట్టించిన వాటిని కూడా లబ్దిదారులకు అందజేయకపోవటంతో కొన్ని చోట్ల అవి శిథిలావస్థకు చేరటం బాధాకరం. మరికొన్ని చోట్ల కట్టించిన ఇండ్లు కూడా ఇప్పటికే పెచ్చులూడుతుండటం, చిన్నపాటి వర్షానికే కురుస్తూ ఉండటం నిర్మాణంలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

రవాణా అయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవటం, రూ.60 వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, అనాథల సంరక్షణకు ప్రత్యేక విధానం, గతంలో గవర్నర్ తిరస్కరించిన బిల్లులను మరోసారి శాసనసభకు పంపి... ఆమోదింపజేయటం తదితరాంశాలు వీటిలో ప్రధానమైనవి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటాన్ని కార్మిక సంఘాలు ఆహ్వానించగా... మెట్రో విస్తరణపై భాగ్యనగర వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అనాథలకు సంబంధించిన నిర్ణయం తీసుకోవటాన్ని మనం కచ్చితంగా అభినందించాల్సిందే.

మంత్రివర్గంలో ఇంతటి కీలక, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్న సర్కారు... ప్రాధాన్యత, ప్రజలకు అత్యంత అవసరమైన, ప్రధానంగా అట్టడుగు వర్గాలకు చెందిన అంశాలను మాత్రం విస్మరించిందని చెప్పక తప్పదు. దళితులకు మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీ టూ పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డుల జారీ తదితరాంశాలు వాటిలో చెప్పుకోదగ్గవి. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి, గులాబీ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్ల నుంచి బీఆర్ఎస్ ప్రతి నిత్యం చెబుతూ వస్తున్న ప్రతిష్టాత్మక పథకాలు, కార్యక్రమాలివి. దళితులకు మూడెకరాల భూ పంపిణీ అనేది వారి ఆర్థిక, సామాజిక స్వావలంబనకు ఆధారమని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే ఉద్ఘాటించారు. ఊరికి దూరంగా ఉంటూ తరతరాలుగా అణచివేతకు, ఆధిపత్య భావాలానికి, వెట్టి చాకిరీకి గురైన ఎస్సీలను వారి కాళ్ల మీద వారిని నిలబెట్టేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించిన విషయం విదితమే. ఇది జరిగి ఏండ్లు గడిచినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది తప్ప సర్కారు తన హామీని పూర్తిగా నెరవేర్చలేదు. 2014 పంద్రాగస్టు రోజున



ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటి వరకూ మొత్తం 5,607 మందికి 14,282 ఎకరాలను మాత్రమే పంచారంటే దీనిపై సర్కారుకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటితో విదితమవుతున్నది.

అకాల వర్షాలు, వరదలతో అనునిత్యం కడగండ్ల పాలవుతున్న అన్నదాతను.. అప్పులు, రుణాలు ఆత్మహత్యలకు పురిగొలుపుతున్నాయి. ఈ బలవన్మరణాలను నివారించాలంటే రైతుల రుణాలను మాఫీ చేయటమే ఏకైక మార్గమని వ్యవసాయ నిపుణులు, రైతు సంఘాలు పదే పదే చెబుతున్నాయి. కానీ రైతు బంధు, రైతు బీమాతోనే అన్ని సమస్యలూ పరిష్కార మవుతాయనే ధ్యాసలో ఉన్న ప్రభుత్వం... రుణమాఫీపై దృష్టి సారించకపోవటం రైతన్నకు నిజంగా శాపమే. ఇక డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి అసలు చెప్పనక్కర్లేదు. అనేక జిల్లాలు, మండలాల్లో లక్షలాదిగా దరఖాస్తులు వస్తే... వేలల్లో మాత్రమే ఇండ్లు కట్టించారు. ఆ కట్టించిన వాటిని కూడా లబ్దిదారులకు అందజేయకపోవటంతో కొన్ని చోట్ల అవి శిథిలావస్థకు చేరటం బాధాకరం. మరికొన్ని చోట్ల కట్టించిన ఇండ్లు కూడా ఇప్పటికే పెచ్చులూడుతుండటం, చిన్నపాటి వర్షానికే కురుస్తూ ఉండటం నిర్మాణంలోని లోపాలను ఎత్తి చూపుతున్నాయి.

కేజీ టూ పీజీ కింద ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న గురుకులాల దుస్థితి చెప్పనలవి కాకుండా ఉంది. అద్దె భవనాలు, అరాకొరా వసతులు, కప్పుకోవటానికి దుప్పట్లు, రగ్గులు సైతం లేని పిల్లలు, కాంట్రాక్టు అధ్యాపకులు, సిబ్బంది... వెరసి అవి సమస్యలకు నిలయాలుగా మారాయి. ఇవిగాక నిరుద్యోగ భృతి, కొత్త రేషన్ కార్డు అప్లికేషన్ల సంగతినే ప్రభుత్వ పెద్దలు మరిచిపోయిన వైనం కళ్లకు కట్టినట్టు కనబడుతున్నది. కనీసం వివిధ బహిరంగ సభలు, వేదికల మీద కూడా వాటిని సర్కారు వారు ప్రస్తావించకపోవటాన్నిబట్టి ఆయా అంశాల గురించి మనం మరిచిపోతేనే మంచిదనే దుస్థితిలోకి జనాలు నెట్టబడ్డారు.

ఇదంతా ఒక ఎత్తయితే.. ఇప్పుడు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనబాట పట్టారు. 26రోజులుగా వారు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం గమనార్హం. వీరితోపాటు ఐకేపీ వీవోఏలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, మోడల్ స్కూళ్లలోని బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీల్లోని సిబ్బంది తదితరులు తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్నారు. పంచాయతీ కార్మికుల్లో 95శాతానికి పైగా దళితులే. ఇలాంటి వారి సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల మంత్రివర్గంలో నామమాత్రపు చర్చ కూడా జరక్కపోవటం విస్తుగొలిపే అంశం. రానున్న ఎన్నికల్లో ఆయా కార్మికులు, సిబ్బంది ఆశలను నెరవేర్చటం ద్వారానే ప్రజామోదం పొందగలమనే నిజాన్ని పాలకులు ఇప్పటికైనా గుర్తిస్తే మంచిది.



మనుషులు కావాలి

కార్పొరేట్ డైనోసార్ నోట'హిందుత్వ 'మంట
మొన్న గుజరాత్, నేడు మణిపూర్
ఆ మంటల్లో కాలిపోతున్నాయి!

ఇది 'కార్పొరేట్ 'తరహా పోడు వ్యవసాయం!
నీ కాళ్ళకింద ఖనిజాలున్నాయని తెలిస్తే చాలు
నిన్ను నిలువునా కాల్చేస్తారు!
నీ సాటివాడు నీతోడు రాకుండా
మతం, కులం, ప్రాంతం అంటూ
ఏదో ఒక మంట రగిలిస్తారు!

వాళ్ళ వ్యవసాయానికి
మానవ కళేబరాలే ఎరువు!
ఖనిజ సంపదలు కొల్లగొట్టి
అంతస్తులకొద్దీ ఆస్తులు
కూడగట్టుకోవడమే వాళ్ళపని!

ఈశాన్యం ఎక్కడో వుందని
వాళ్ళంతా మన వాళ్ళు కాదులే అని
మతిలేని మాటలు విని
పట్టించుకోకుండా వుంటే,
రేపు మన ఆవాసాలూ లేచిపోతాయి
మనంకూడా అలాంటి మంటల్లోనే కాలిపోతాం!

రాబందుల రెక్కల చప్పుడు ఇప్పటికే
మన రాష్ట్రంలోనూ వినబడుతోంది!
హిందుత్వ వైరస్ చాపకింద నీరులా పాకుతోంది!
ఆ డైనోసార్ రాకకోసం రంగం సిద్ధం చేయడుతోంది!
మనం నమ్ముకున్న పాలకులంతా
దానికి దాసోహం అంటున్నారు!

దాని మంటలు మనమీద విరుచుకు పడకముందే
మనమంతా మనుషులుగా ఏకం కావాలి!
మనిషంటే దానికి భయం!మానవత్వమంటే
దానికి వణుకు!ఐకమత్యంతోనే దాన్ని
గ్రహాంతరాలకు తరిమికొట్టగలం!!

-సత్య భాస్కర్, 9848391638

రానున్నది రోబోట్లు, కోబోట్ల యుగం!



ఒక నాడు కంప్యూటర్ల ప్రవేశం, వినియోగం గురించి అనుకూల వ్యతిరేక వాదనలు జరిగినట్లుగానే ఇప్పుడు ప్రపంచంలో రోబోట్లు, కోబోట్ల గురించి మాట్లాడుతున్నారు. మానవులతో పని లేకుండా ప్రోగ్రామ్ చేసి వదిలితే వాటంతట అవే పని చేసేవి రోబోట్లు, మనుషులు పని చేయించేవి కోబోట్లు. రెండూ ఉత్పత్తిని పెంచేవే. ఎవరు వద్దన్నా కద్దన్నా వచ్చే రోజులు వాటివే. అంతర్జాతీయ రోబోటిక్స్ ఫెడరేషన్ వెల్లడించిన తాజా అధ్యయనం ప్రకారం చైనా పెద్ద మొత్తంలో రోబోట్ల మీద పెట్టుబడి పెడుతోంది. ప్రతి పదివేల మంది కార్మికులకు అక్కడ ప్రస్తుతం 322 రోబోట్లు ఉన్నాయి. దీన్ని రోబోట్ల సాంద్రతగా పరిగణిస్తున్నారు. ఉత్పాదక రంగ పరిశ్రమల్లో 2021 సమాచారం ప్రకారం ప్రపంచ సగటు 141రోబోలు ఉన్నాయి. దేశాల వారీగా దక్షిణ కొరియా 1,000, సింగపూర్ 670, జపాన్ 399, జర్మనీ 397, చైనా 322, స్వీడన్ 321, చైనీస్ హాంకాంగ్ 304, చైనీస్ తైవాన్ 276, అమెరికా 274, స్లోవేనియా 249తో తొలి పది స్థానాల్లో ఉన్నాయి. గతంలో వ్యవసాయం నుంచి పరిశ్రమలకు మారినప్పుడు, 1980వ దశకంలో వచ్చిన కంప్యూటర్ల తరువాత పరిస్థితులకు అనుగుణంగా కొత్త ఉపాధి దొరికినట్లే రోబోలు వచ్చినా కొత్త అవకాశాలు వస్తాయని సమర్థకులు చెబుతున్నారు. కార్మికుల స్థానంలో గతంలో యంత్రాలు వచ్చినా వాటిని నడిపేందుకు కార్మికులు కావాల్సి వచ్చింది. ఇప్పుడు రోబోలకు ఎవరితోనూ అవసరం ఉండదు. అందువలన అంత తేలిక కాదు అంటున్నారు మరికొందరు.

ప్రపంచ పరిణామాలను చూస్తున్నప్పుడు పెద్ద మొత్తంలో భారీ పరిశ్రమలను నిర్వహించేవారు లాభాలు ఎక్కువగా

చైనాలో 140కోట్ల జనాభా వినియోగం కోసం ఉత్పత్తి, సేవలను ఎంతగానో పెంచాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారీ దేశాల్లో లాభం కొన్ని సంస్థల చేతుల్లో చేరుతుంది, చైనాలో ఎక్కువ భాగం సమాజపరం అవుతుంది. ఐరోపా, జపాన్ మాదిరి చైనాలో సగటు జీవిత కాలం పెరగటం, పిల్లల్ని కనటం తగ్గింది కనుక రానున్న కాలంలో కార్మికులకు కొరత ఏర్పడనుందని అక్కడి నిపుణులు అంచనా వేశారు. ఆ పరిణామం పశ్చిమ ఐరోపా దేశాల్లో చూస్తున్నదే. ఈ కారణంగా కూడా చైనా రోబోట్లను ప్రవేశపెడుతున్నది.

ఉంటాయి గనుక రోబోట్ల మీద ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. చిన్న సంస్థలు కోబోటిక్స్ వైపు మొగ్గు చూపుతున్నాయి. మరింత ఆధునిక రోబోలను రూపొందించేందుకు పరిశోధన-అభివృద్ధికి దేశాలూ, సంస్థలు కూడా భారీ మొత్తాలను వెచ్చిస్తున్నాయి. రోబో రంగంలో ప్రపంచ అగ్రగామిగా మారే లక్ష్యంతో చైనా 2021 డిసెంబరు 21న పద్నాలుగవ పంచవర్ష ప్రణాళికను ప్రకటించింది. ఐదు సంవత్సరాల్లో ఎనిమిది కీలక పరిశ్రమలను రోబోట్లతో నింపాలని పేర్కొన్నారు."తెలివైన రోబో"ను ఆవిష్కరించేందుకు 2022 ఏప్రిల్ 23న 4.35కోట్ల డాలర్లతో పరిశోధనకు శ్రీకారం చుట్టారు. 2018లో ప్రపంచంలో చైనా 20వ స్థానంలో ఉండగా మూడు సంవత్సరాల్లో ఐదవ స్థానానికి ఎదిగింది. నూతన రోబోట్ వ్యూహం పేరుతో జపాన్ 93కోట్ల డాలర్లతో నూతన ఆవిష్కరణలతో తమ దేశాన్ని ప్రపంచ రోబో హబ్‌గా మార్చేందుకు పూనుకుంది. స్వంతంగా వాహనాలను నడిపే రోబోలతో సహా ఇతర ఆధునిక ఆవిష్కరణలకు నిధులు వెచ్చిస్తున్నది. పారిశ్రామిక రోబోల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్న జపాన్ 2021లో ప్రపంచానికి 45శాతం సరఫరా చేసింది.

నాలుగవతరం పారిశ్రామిక విప్లవానికి అవసరమైన రోబోలను అందించేందుకు దక్షిణ కొరియా 2022వ సంవత్సరానికే 17.25కోట్ల డాలర్లను కేటాయించింది. శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు 2021 నుంచి 2027వరకు 9.43 కోట్ల డాలర్లను ఐరోపా సమాఖ్య వెచ్చించనుంది. 2021-22లో రోబో సంబంధిత కార్యక్రమానికి 19.85కోట్ల డాలర్లను కేటాయించింది. హైటెక్ వ్యూహం 2025 పేరుతో జర్మనీ పరిశోధనలకు శ్రీకారం చుట్టింది. ఏటా 6.9కోట్ల డాలర్లను 2026 వరకు ఖర్చు చేస్తుంది. జాతీయ రోబోటిక్ చొరవ(ఎన్ఆర్ఐ 3.0) పేరుతో అమెరికా కూడా 2021లో 1.4కోట్ల డాలర్లతో నవీకరణకు పూనుకుంది. అంతరిక్షంలో పరిశోధనలకు అవసరమైన రోబోలను రూపొందించటం కూడా దీనిలో ఉంది. రోబో సాంద్రతలో వెనుకబడ కూడదని అది భావిస్తున్నది.



ఎం. కోటేశ్వరరావు

రానున్న రోజుల్లో పారిశ్రామిక ఉత్పత్తి, అంతరిక్షం, వైద్యం మొదలు అనేక రంగాల్లో ముందుండేందుకు ప్రపంచ దేశాలన్నీ పరుగులు పెడుతున్నాయి. కృత్రిమ మేథలో ఎవరికి వారు పైచేయి సాధించాలని చూస్తున్నారు. వైద్యం వంటి రంగాలలో రోబోలతో మరింత మెరుగైన సేవలను అందించవచ్చుగానీ పారిశ్రామిక రంగంలో వీటి ప్రవేశంతో వేతనాల తగ్గుదల, నిరుద్యోగం పెరుగుతుందనే అభిప్రాయాలతో పాటు దీర్ఘకాలంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని చెప్పేవారు కూడా ఉన్నారు. చైనాలో జరిగిన పరిశోధనలో పారిశ్రామిక రోబోలు ప్రతికూల ప్రభావం చూపుతాయని తేలిందని కొందరు ఉటంకిస్తున్నారు. 2016లో ప్రచురితమైన ఒక పత్రం ప్రకారం యాంత్రీకరణ వలన 77శాతం మంది ఉపాధికి గండిపడుతుందని పేర్కొన్నారు. దానికి ఫాక్స్‌కాన్ కంపెనీని ఉదహరించారు. 2020నాటికి 30శాతం ఆటోమేషన్ చేసేందుకు గాను 2012-16 సంవత్సరాల్లో నాలుగు లక్షల ఉద్యోగాలను రోబోలతో నింపారు. అన్నింటా అదే జరుగుతుందని చెప్పలేం. గంటలవారీ చెల్లించే వేతనాలు తొమ్మిదిశాతం తగ్గినట్లు కూడా తేలింది. కార్మికుల పని గంటలు కూడా పెరిగాయి. మెకెన్సీ గ్లోబల్ సంస్థ 2017లో వెల్లడించిన నివేదిక ప్రకారం 2030 నాటికి ప్రపంచంలో ఐదో వంతు అంటే 80కోట్ల ఉద్యోగాలు రద్దుకానున్నట్లు అంచనా వేశారు. నలభై ఆరు దేశాల్లోని పరిస్థితిని విశ్లేషించారు. ధనిక దేశాల్లో యాంత్రీకరణ మరింత ఎక్కువగా ఉంటుంది కనుక నిధులు కూడా ఎక్కువగానే ఖర్చు పెట్టాల్సి ఉంటుందని, పేద దేశాల దగ్గర డబ్బు ఉండదు కనుక వాటి మీద ప్రభావం తక్కువేనని కూడా పేర్కొన్నది. యాంత్రీకరణతో మెషిన్ ఆపరేటర్లు, ఆహార కార్మికులు, ఆఫీసు సిబ్బంది, అకౌంటెంట్లు ఎక్కువగా ప్రభావితులవుతారు. భారత్‌లో తొమ్మిదిశాతం ఉద్యోగాలను నూతన సాంకేతిక యంత్రాలతో నింపుతారని మెకెన్సీ పేర్కొన్నది. వైద్యులు, లాయర్లు, బార్లలో పనిచేసే వారు, తక్కువ వేతనాలతో పనిచేసే గార్డెనర్లు, ప్లంబర్లు, సంరక్షణ సిబ్బంది మీద పెద్దగా ప్రభావం ఉండదు. తక్కువ చదువుకున్నవారికి ఉపాధి తగ్గుతుంది, అభివృద్ధి చెందిన దేశాలలో విశ్వవిద్యాలయాల చదువు అవసరాలు పెరుగుతాయి. అమెరికాలో 2030 నాటికి 3.9 నుంచి 7.3కోట్ల వరకు ఉద్యోగాలు రద్దవుతాయని, ఉపాధి కోల్పోయే రెండు కోట్ల మందిని ఇతర పరిశ్రమల్లోకి సర్దుబాటు చేయవచ్చని, బ్రిటన్‌లో 20శాతం ఉద్యోగాలను రోబోలతో నింపుతారని మెకెన్సీ పేర్కొన్నది.

అమెరికాలో రోబోల ప్రవేశం గురించి జరిగిన పరిశోధనలో ప్రతి 1000మంది కార్మికులకు ఒక రోబోను ఏర్పాటు చేస్తే 0.42శాతం వేతనాలు తగ్గుతాయని, ఉపాధి జనాభా దామాషాలో 0.2శాతం తగ్గుతుందని అంచనా వేశారు. ప్రదేశాలను బట్టి ఇవి మారతాయి. మరొక రోబోను తోడు చేస్తే ఆరుగురికి ఉపాధి ఉండదు. వెల్డింగ్, పెయింటింగ్, పాకింగ్ వంటి వాటిని పూర్తిగా ఆటోమేషన్ చేయవచ్చు. 1993-2007 కాలంలో అమెరికాలో పారిశ్రామిక రోబోట్లు నాలుగు రెట్లు పెరిగాయి. యాంత్రీకరణ కంటే ఇవి ఎక్కువ మంది ఉపాధి పోగొట్టినట్లు తేలింది. ఆటోమోటివ్ పరిశ్రమలో ఎక్కువగా రోబోట్లు వస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్‌లో 15, కెమికల్స్‌లో 10శాతం రోబోట్లను పెట్టగా ఆటోపరిశ్రమలో 38శాతం ఏర్పాటు చేశారు. పెట్టుబడిదారీ దేశాల్లో కార్పొరేట్ల లాభాల ప్రాతిపదికనే రోబోలను ఏర్పాటు చేస్తే చైనాలో ఎందుకు వేగంగా ప్రవేశపెడుతున్నారనే ప్రశ్న తలెత్తవచ్చు. అమెరికా, ఐరోపా ధనిక దేశాల్లో జనాభా తక్కువ, ఉత్పత్తి ఎక్కువ గనుక లాభాల కోసం చేస్తే చైనాలో 140కోట్ల జనాభా వినియోగం కోసం ఉత్పత్తి, సేవలను ఎంతగానో పెంచాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారీ దేశాల్లో లాభం కొన్ని సంస్థల చేతుల్లో చేరుతుంది, చైనాలో ఎక్కువ భాగం సమాజపరం అవుతుంది. ఐరోపా, జపాన్ మాదిరి చైనాలో సగటు జీవిత కాలం పెరగటం, పిల్లల్ని కనటం తగ్గింది కనుక రానున్న కాలంలో కార్మికులకు కొరత ఏర్పడనుందని అక్కడి నిపుణులు అంచనా వేశారు. ఆ పరిణామం పశ్చిమ ఐరోపా దేశాల్లో చూస్తున్నదే. ఈ కారణంగా కూడా చైనా రోబోట్లను ప్రవేశపెడుతున్నది. చైనాలో గత దశాబ్దిలో 50లక్షల జనాభా తగ్గింది. సామర్థ్యపెంపుదలకు, డ్రైవర్లతో పని లేని కార్లు, రోబోలతో నడిచే గోదాముల వంటి వాటి ఏర్పాటుకు అనేక పరిశోధనలు చేస్తున్నారు. పది

నూతన ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగితే ఆ మేరకు మానవ శ్రమ పని గంటలను తగ్గించి అందరికీ ఉపాధి కల్పించటం, సంపదల పంపిణీతో జనం అవసరాలను తీర్చటం వంటి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందువలన ఈ నూతన సవాలును ప్రజల పట్ల బాధ్యత కలిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ అధిగమించటం ఖాయం, అయితే ఎలా పరిష్కరిస్తుంది అన్నది ఆసక్తికరం, ఇదే సమస్యను ఎదుర్కొనే పెట్టుబడిదారీ దేశాలు ఎలా పని చేసేది చూడాల్సి ఉంది.

సంవత్సరాల క్రితం ఫైనాన్సియల్ రంగంలో పని చేసే ఒక కార్మికుడి ఉత్పాదకత ఐరోపాతో పోల్చితే చైనాలో 20శాతం ఉంది. తరువాత 40, 50 శాతం వరకు పెరిగినప్పటికీ ఇంకా చాలా తేడా ఉంది. అందువలన వాటితో పోటీ పడాలంటే తగిన మార్పులు అవసరం అని భావిస్తున్నారు. మన దేశంలో కారు డ్రైవర్లకు తక్కువ వేతనాలకు దొరుకుతున్నారు గానీ ఐరోపాలో, అమెరికాలో అలా దొరకరు. అందుకే డ్రైవర్లతో పనిలేని కార్ల గురించి పరిశోధనకు తెరతీశారు. రోబో, యాంత్రీకరణ కారణంగా చైనాలో 2018-30 మధ్య 30శాతం మంది కార్మికులు ఒక పని నుంచి మరొకదానికి మారాల్సి ఉంటుందని మెకెన్సీ సంస్థ అంచనా వేసింది. ఇది అక్కడి ప్రభుత్వం, పౌరులకూ పెద్ద సవాలే అనటంలో సందేహం లేదు. దాన్ని అధిగమించేందుకు చైనా సన్నద్ధం అవుతున్నది.

చైనాలో రోబోట్ల ప్రవేశం వలన కలిగే ప్రతికూల పర్యవసానాలు రానున్న రెండు దశాబ్దాల్లో కనిపిస్తాయని కొందరు చెబుతున్నారు. కృత్రిమ మేథ, రోబోట్ల వలన రెండు దశాబ్దాల్లో 26శాతం మంది వేరే ఉపాధి చూసుకోవాల్సి ఉంటుందని ప్రైస్‌వాటర్ కూపర్ హౌస్ అంచనా వేసింది. దీనికీ మెకెన్సీ అంచనాకు చాలా తేడా ఉంది. కొన్ని పోవటం, కొత్త ఉపాధి రావటం ఏతా వాతా వచ్చే రెండు దశాబ్దాల్లో నికరంగా పన్నెండు శాతం ఉపాధి పెరుగుతుందని కూడా ప్రైస్‌వాటర్ చెప్పింది. 2017-37 మధ్య సేవారంగంలో 9.7కోట్లు, నిర్మాణ రంగంలో 1.4కోట్లు, పరిశ్రమల్లో 40లక్షల మందికి ఉపాధి పెరిగితే వ్యవసాయంలో 2.2కోట్లు తగ్గితే మొత్తంగా 9.3కోట్లు పెరుగుతాయని అంచనా వేసింది. అక్కడ ఉన్నది ప్రజానుకూల సోషలిస్టు ప్రభుత్వం గనుక వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని తగిన సర్దుబాటు చేస్తుందని వేరే చెప్పనవసరం లేదు. ఇదంతా దానికంతటికి అదే జరుగుతుందని ఎవరూ భావించనవసరం లేదు. ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించిన చైనా గత చరిత్రను బట్టి ఇలా చెప్పవచ్చు. జనానికి పని కల్పించి ఉత్పత్తి పెంచి ఎగుమతులు చేసి ఎంతో ప్రగతి సాధించిన చైనాలో మాదిరి ఇతర దేశాల్లో కార్మికుల వేతనాలు పెరగలేదు. ఒకనాడు తక్కువగా ఉన్న కారణంగా అనేక దేశాలు తమ పెట్టుబడులతో అక్కడకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వేతనాలు పెంచిన కారణంగా ఆశించిన మేర లాభాలు రావటం లేదని కొన్ని సంస్థలు అక్కడి నుంచి వెనక్కు పోతున్నాయి. ఎగుమతుల మీద ఎల్లకాలం ఆధారపడటం సాధ్యం కాదని గ్రహించిన కారణంగానే తమ జనాల కొనుగోలు శక్తిని పెంచేందుకు వేతన పెంపుదల వంటి చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. నూతన ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగితే ఆ మేరకు మానవ శ్రమ పని గంటలతను తగ్గించి అందరికీ ఉపాధి కల్పించటం, సంపదల పంపిణీతో జనం అవసరాలను తీర్చటం వంటి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అందువలన ఈ నూతన సవాలును ప్రజల పట్ల బాధ్యత కలిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ అధిగమించటం ఖాయం, అయితే ఎలా పరిష్కరిస్తుంది అన్నది ఆసక్తికరం, ఇదే సమస్యను ఎదుర్కొనే పెట్టుబడిదారీ దేశాలు ఎలా పని చేసేది చూడాల్సి ఉంది.

సెల్:8331013288

శ్రమదోపిడీ, వెట్టిచాకిరీ: రాష్ట్రంలో కార్మికుల దైన్యస్థితి



భూపాల్

పెరిగిన ధరలకనుగుణంగా ప్రతి ఐదేండ్లకో సారి కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని చట్టం చెబుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు. పది సంవత్సరాలుగా వేతనాలు సవరించకుండా కాలయాపన చేస్తున్నది. అందుకే కనీస వేతనాలు సవరించి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జూన్ 12 నుండి జూలై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్ జరిగింది. ఈ సంవత్సరం రెండు దశలుగా ఆందోళనా, పోరాటాలు కొనసాగాయి. అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగానే ఉంటోంది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో సుమారు కోటీ మంది కార్మికులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా విజ్ఞప్తి చేసినా, కనీస వేతనాల సలహా మండలి తీర్మానాలు చేసి పంపినా ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించకుండా రాష్ట్రంలోని పెట్టుబడుదారులకు యజమానులకు ప్రయోజనం కలిగించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుండి 2012 మధ్యకాలంలోనే కనీస వేతనాలు సవరించబడ్డాయి. ఈ కాలంలో ధరలు ఆకాశాన్నంటిన కార్మికుల జీతభత్యాలు మాత్రం పెరగలేదు. వాస్తవంగా పరిశ్రమల కార్మికుల జీతాలు మూడుసార్లు పెరగాలి. కార్మిక సమస్యలు పరిష్కరిం చడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను సమర్థించింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీస వేతనం రోజుకు 178 నిర్ణయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 2012 సంవత్సరం నాటి కాంట్రాక్టు కార్మికుల కనీస బేసిక్ 5,579 తోనే వెట్టిచాకిరి చేయిస్తున్నది.

ఈ రకంగా 73రంగాలలో కార్మికుల జీతాలు చాలా నామమాత్రంగా ఉన్నాయి. వీటిని సవరించాలని సిఐటియు రెండవ దశ పోరాటాన్ని ప్రారంభించింది. జూలై 4న రంగారెడ్డి జిల్లా కాటేదాన్లో జీపు యాత్ర ప్రారంభించింది. రంగారెడ్డి జిల్లా హైదరాబాదు సంగారెడ్డి మెదక్, సిద్దిపేట, మేడ్చల్ జిల్లాలలో అనేక పారిశ్రామిక కార్మికులను కలుసుకుంటూ, వాళ్ళ సమస్యలను తెలుసు కుంటూ 13న చర్లపల్లిలో యాత్రను ముగించడం జరిగింది. జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీస్‌ల ఎదుట, హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల స్పందించకుండా మొండిగానే వ్యవహరిస్తున్నది.

ఈ యాత్రలో భాగస్వాములైన కార్మికులు తమ సమస్యల్ని బృంద నాయకత్వం దృష్టికి తీసుకొచ్చారు. దయనీయమైన పరిస్థితులలో కార్మికులు బతుకులు వెళ్ళదీస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు రోజుకు రూ.300 మహిళలకు, పురుషులకు రూ.400 ఇస్తూ 12గంటలు పనిచేయించు కుంటున్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఓవర్ టైం వేతనాలు, సెలవులు అమలు చేయడం లేదు. రావిర్యాల హార్డ్‌వేర్ పార్కులో ఆస్ట్రా మైక్రోవేవ్, ఆవిష్కరణ కంపెనీలలో వందలాది మంది కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. పెండ్లికాని వందల మంది అమ్మాయిలను హాస్టల్స్‌లో పెట్టి నెలకు మూడు వేల రూపాయలు వసూలు చేసుకుని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారు. 11గంటల పాటు పనిచేయిస్తున్నారు. మంకాల ఇంజనీరింగ్ కెమికల్, ప్లాస్టిక్ పరిశ్రమలలో 12గంటలు పని చేయించుకుని 8వేల నుంచి 9వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో మహేంద్ర ముసుకో కంపెనీ భారీ పరిశ్రమలు కూడా కనీస వేతనాలు జీఓ కన్నా తక్కువ చెల్లిస్తున్నారు. జిల్లాలోని అనేక పరిశ్రమలలో ప్రొడక్షన్ వైపు కాంట్రాక్ట్ కార్మికులతో పని చేయించుకుని జీతాలు చెల్లిస్తున్నారు. పాషా మైలారం, పటాన్‌చెరు, జిన్నారం, బొల్లారం లాంటి పారిశ్రామిక ప్రాంతాలలో వలస కార్మికుల బతుకులు కడు దయనీయంగా ఉన్నాయి. వేల మంది కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు, 12 గంటల పాటు పని చేయించుకుంటున్నారు. హేటిరో, ఏసేన్, గ్రాంన్



వెల్స్, రెడ్డి ల్యాబ్స్ ఇలాంటి పరిశ్రమలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్పత్తిలో పని చేయించుకొని కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ జీతాలు చెల్లిస్తున్నారు. కొన్ని కంపెనీలలో బోనస్ కూడా చెల్లించడం లేదు.

అంతర్ రాష్ట్ర వలస కార్మికులకు 1979 చట్టం ప్రకారంగా కనీస వసతి సౌకర్యాలు లేకుండా చిన్న పూరి గుడిసెల్లో ఉంచి కనీసం మంచినీరు, టాయిలెట్స్, సౌకర్యాలు లేకుండా నిర్బంధంగా గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నారు. మెదక్ జిల్లాలోని కూడా కాళ్ళకల్ పారిశ్రామిక ప్రాంతాల్లో స్టీల్ మిల్లులలో ఇంజనీరింగ్ పరిశ్రమల్లో కార్మికుల దుస్థితి కూడా ఇదే విధంగా ఉంది. శివంపేట చేగుంట తూప్రాన్ పారిశ్రామిక ప్రాంతాలలో చట్టాలు అమలు గురించి అడిగే పరిస్థితి లేదు. సిద్దిపేట జిల్లాలో కూడా ముఖ్యమంత్రి నియోజకవర్గమైన గజ్వేల్, కరకపట్ల ప్రాంతాలలో కార్మిక చట్టాల అమలు జరగడం లేదు. 12గంటలు పని చేయించుకుని ఓవర్ టైం వేతనాలు చెల్లించకుండా దోపిడీ చేస్తున్నారు. కొన్ని పరిశ్రమలలో మహిళలకు ఆరువేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో సుమారు 2500 పరిశ్రమల్లో రెండు లక్షల పైగా కార్మికులు ఉన్నారు. ఏ పారిశ్రామిక ప్రాంతానికి వెళ్లిన కార్మిక చట్టం అమలు జరగడం లేదు. చర్లపల్లి ప్రాంతంలో రెండువేల మంది మహిళలు పనిచేసే ఒక గార్మెంట్ కంపెనీలో ఏడు వేల రూపాయలు ఇస్తూ దోపిడీ చేస్తున్నారు. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు కావడం లేదు. కార్మిక చట్టాలు అమలు చేయాలని చిత్తశుద్ధిగాని ఇటు ప్రభుత్వానికి, అటు అధికార యంత్రాంగానికి లేదు.

రాష్ట్రంలో కార్మిక చట్టాల అమలు ఇంత దయనీయంగా ఉండడానికి కనీస వేతనాలు లేకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వంలో పెట్టుబడిదారులు భాగస్వాములై ఉండటం. అది తన వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నది. కొంతమంది పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పారిశ్రామికవేత్తలు అవడం వల్లే కనీస వేతనాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదు. కార్మిక శాఖ మంత్రి ఒక పెట్టుబడిదారుడు కావడం వల్ల కూడా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

రాష్ట్రంలో కార్మిక చట్టాల అమలు ఇంత దయనీయంగా ఉండడానికి కనీస వేతనాలు లేకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వంలో పెట్టుబడిదారులు భాగస్వాములై ఉండటం. అది తన వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నది. కొంతమంది పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పారిశ్రామికవేత్తలు అవడం వల్లే కనీస వేతనాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లేదు. కార్మిక శాఖ మంత్రి ఒక పెట్టుబడిదారుడు కావడం వల్ల కూడా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెట్‌తో వేతనాలు పెంచే ఉద్యోగులకు మాత్రం రెండుసార్లు పీఆర్సిని ఇచ్చింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులందరూ జీతభత్యాలు పెంచుకున్నారు. ప్రయివేటు పరిశ్రమలో పనిచేస్తూ యజమానులకు లాభాలు తెస్తున్న కార్మికుల వేతనాలు నిర్ణయించడానికి మాత్రం ప్రభుత్వం ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం తన పెట్టుబడుదారి అను కూల వైఖరి వల్లేనని స్పష్టంగా చెప్పొచ్చు. రాష్ట్రంలో అనేక పారిశ్రామిక ప్రాంతాల్లో భూములు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. కానీ కార్మిక జీతభత్యాలు పెంచడానికి మాత్రం ముందుకు రావడం లేదు. కార్మిక సంఘాల కోరినా, హైకోర్టు చెప్పినా కనీస వేతనాలు సలహా మండలి తీర్మానం చేసిన ప్రభుత్వంలో చలనం లేకపోవడానికి ఇదే కారణం. కంటితుడుపు చర్యగా కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి కొందరికి రాజకీయ ఉపాధిని కల్పిస్తుందని అపవాదు ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు సవరించి కార్మికులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో కోటి మంది కార్మికుల ఆగ్రహం చూడవలసిన పరిస్థితి వస్తుంది.

సెల్:9490098034



దేశంలో తొలి డిజిటల్ సైన్స్ పార్క్‌ను ప్రారంభించిన కేరళ

తిరువనంతపురం : ఇప్పటికే దేశంలో మోడల్ రాష్ట్రంగా గుర్తింపు పొందిన కేరళ.. తాజాగా మరో ఘనతను సాధించింది. దేశంలో మొట్టమొదటి డిజిటల్ సైన్స్ పార్క్‌ను బుధవారం ప్రారంభించింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ పార్క్‌ను ప్రారంభించారు. ఈ పార్క్ కోసం టెక్నో పార్క్ ఫేజ్-4లో సుమారు 14 ఎకరాలను కేటాయించారు. అలాగే ఈ పార్క్ కోసం కెఐఐఎఫ్‌బి నుంచి 200 కోట్లను కేరళ ప్రభుత్వం కేటాయించింది. దీని మొత్తం అంచనా విలువ రూ. 1,515 కోట్లు. ఈ ఏడాది ఏప్రిల్ 5న దీనికి శంకుస్థాపన జరిగింది. కేవలం మూడు నెలల వ్యవధిలోనే డిజిటల్ సైన్స్ పార్క్‌కు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడం విశేషం. వచ్చే ఏడాదిన్నర లేదా రెండు ఏళ్లలో 2,50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు భవనాలను ఇక్కడ నిర్మిస్తారు. దీంతో పార్క్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.

33 ఏళ్ల క్రితం ఈకే నాయనార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే తొలి టెక్నో పార్క్‌ను కేరళలో ఏర్పాటు చేశారు. రెండేళ్ల క్రితం దేశంలో తొలి డిజిటల్ యూనివర్శిటీని ప్రారంభించి దేశం మొత్తానికి ఐటి రంగంలో కేరళ రోల్ మోడల్‌గా నిలిచింది. ఈ యూనివర్శిటీ సమీపంలోనే డిజిటల్ సైన్స్ పార్క్ వాస్తవ రూపం దాల్చనుంది. ఈ పార్క్ నిర్మాణంలో ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ ఎఆర్ఎం కేరళ ప్రభుత్వానికి సహకరిస్తుంది.

నా ఎన్నికల అఫిడవిట్‌పై దుష్ప్రచారం

- అన్ని విషయాలనూ కోర్టుకు నివేదిస్తాం : మంత్రి శ్రీనివాసగౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తన ఎన్నికల అఫిడవిట్‌పై దుష్ప్రచారం జరుగుతోందని రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాసగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆ అఫిడవిట్‌లో ఎలాంటి టాంపరింగ్ జరగలేదంటూ స్పష్టంగా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో నాంపల్లి కోర్టు పోలీస్ స్టేషన్‌కు పిటిషన్‌ను పంపిస్తే ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన క్లీన్‌చిట్‌ను పిటిషన్‌దారుడు కోర్టులో దాఖలు చేయకపోవటం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందని వివరించారు. ఈ నేపథ్యంలో కోర్టుకు అన్ని విషయాలనూ నివేదిస్తామన్నారు. న్యాయం తమ వైపే ఉందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎమ్మెల్యేలు ఏ.వెంకటేశ్వరరెడ్డి, కృష్ణమోహనరెడ్డితో కలిసి మంత్రి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. పీసీసీ చీఫ్ రేవంత్... ప్రజాక్షేత్రంలో తనను, బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే కోర్టుల్లో పిటిషన్లు వేస్తున్నారని విమర్శించారు. ఆయన వృత్తి రాజకీయాలైతే.. ప్రవృత్తి చీటింగ్, బ్లాక్ మెయిలింగ్ అని ఎద్దేవా చేశారు. ఆర్టీఐని అడ్డం పెట్టుకుని రేవంత్ కోట్లు సంపాదించారని చెప్పారు. తాను వక్ఫ్ భూములను కబ్జా చేశానంటూ ఆయన చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని కొట్టి పారేశారు.

డిమాండ్ల సాధన కోసం ఏఐఐఈఏ, ఎంప్లాయిస్ ఫెడరేషన్ల ఆందోళన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎల్ఐసీలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనబాట పట్టారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ), ఎల్ఐసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆయా కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళనలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా మాట్లాడుతూ... ఎల్ఐసీ యాజమాన్యం ఎన్‌పీఎస్‌లో తన కాంట్రిబ్యూషన్‌ను 10 నుంచి 14 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ కోసం యాజమాన్యం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. సంస్థలో పదవీ విరమణ పొందే ఉద్యోగుల శాతం అధికంగా ఉందన్నారు. ఈ క్రమంలో నూతన ఉద్యోగ నియామకాలను సత్వరమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు మెడికల్ క్లెయిమ్ పథకం, హౌజింగ్ లోన్ తదితర సదుపాయాలను కల్పించాలని కోరారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ... కుటుంబ పెన్షన్‌ను 30 శాతానికి పెంచొచ్చంటూ ఎల్ఐసీ యాజమాన్యం కేంద్ర ప్రభుత్వానికి తన సమ్మతితో కూడిన నివేదికను నాలుగేండ్ల క్రితమే సమర్పించిందని గుర్తు చేశారు. అయినా ఇప్పటి వరకూ అమలు జరపకపోవటం శోచనీయమన్నారు.

ఆర్టీసీ విలీనం చారిత్రాత్మక నిర్ణయం

- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామంటూ గతంలో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు. సర్కారు నిర్ణయంతో ఆర్టీసీ కార్మికుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు మంజూరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న 3,541 మంది కాంట్రాక్టు అధ్యాపకులకు సంబంధించి ఏప్రిల్, మే వేతనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ ఆర్జేడీ జయప్రదబాయి మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఏప్రిల్, మేలో మూడు రోజులకు సంబంధించి రూ.21.10 కోట్లను విడుదల చేశామని తెలిపారు. సింది. వారికి జీతాలందేలా జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులు (డీఐఈవో), ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలని కోరారు. జీతాల బడ్జెట్ విడుదల చేయడం పట్ల ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, ఆర్జేడీ జయప్రదబాయికి టీజీజేఎల్ఏ-475 వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేశ్ ధన్యవాదాలు తెలిపారు.

ఎస్‌సీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దూలం శ్రీనివాస్, బి.మధు ఎన్నిక

- ఆ యూనియన్ మహాసభలో 13 తీర్మానాలకు ఆమోదం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఎస్‌సీకేఎస్-సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులుగా దూలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బి.మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం బి.మధు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ యూనియన్ రాష్ట్ర ఆరో మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జులై 29 నుంచి 31 వరకు జరిగాయని పేర్కొన్నారు. ఆ మహాసభలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు, కార్మిక చట్టాలు-వేతన ఒప్పందాల అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వైద్యం, తదితర అంశాలపై ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని తీర్మానం చేశామని తెలిపారు. మహాసభలో మొత్తం 13 తీర్మానాలు చేశామని పేర్కొన్నారు.

ఎస్‌సీకేఎస్ నూతన కమిటీ ఇదే..

గౌరవాధ్యక్షులు : మందా నర్సింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : బి.మధు రాష్ట్ర అధ్యక్షులు : దూలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు : జి.మహేందర్, ఎ.ఓదేలు, ఉపేందర్, సిహెచ్ లక్ష్మినారాయణ , కె.రాజయ్య , కార్యదర్శులు : సిహెచ్.అరవింద్, గద్దల శ్రీనివాస్,వి.కుమారస్వామి, సారయ్య, వి.కుమారి,కోశాధికారి : సూరం ఐలయ్య

లోక్‌సభలో ఢిల్లీ బిల్లు

వ్యతిరేకించిన ప్రతిపక్షాలు

- రాజ్యాంగ ఉల్లంఘన, సమాఖ్య వాదంపై దాడి



ఓటింగ్‌కు అనుమతించని స్పీకర్

న్యూఢిల్లీ : గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (సవరణ) బిల్లు-2023 (జీఎన్‌టీసీ)ను కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, హౌం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. ఈ ఆర్డినెన్స్ బిల్లుపై బుధవారం చర్చ జరగనున్నది. తొలిత లోక్‌సభలో కేంద్ర హౌం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ బిల్లును ప్రవేశపెట్టారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ బిల్లు రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ప్రతిపక్ష ఎంపీలు స్పష్టంచేశారు. అవిశ్వాస తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు ఎలాంటి విధానపరమైన అంశాలు సభ ముందుకు తీసుకురాకూడదనీ, ఇది సభా ఉల్లంఘన అవుతుందని విమర్శించారు. ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు అధిర్ రంజన్ చౌదరి, ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్, సౌగత్ రాయ్, టిఆర్ బాలు, గౌరవ్ గొగోయ్, శశిథరూర్, అసదుద్దీన్ ఓవైసి తదితర ఎంపీలు వ్యతిరేకించారు. ఈ బిల్లుతో ఢిల్లీ అసెంబ్లీ ప్రాధాన్యతను, సుప్రీంకోర్టు తీర్పును పక్కన పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ "ఒక రాష్ట్రం హక్కులపై ఈ ప్రభుత్వం చేసిన దారుణమైన ఉల్లంఘనలో భాగమే ఈ బిల్లు. కనుక ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను.

సహకార సమాఖ్య వాదంపై దాడి చేస్తున్నది. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వంపై కేంద్రం చేసే యుద్ధం" అంటూ విమర్శించారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు ఓటింగ్‌ను కోరగా, స్పీకర్ ఓం బిర్లా అనుమతించలేదు. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుపై కేంద్రానికి ఒరిస్సాలోని అధికార బీజేపీ మద్దతుగా నిలిచింది. ఢిల్లీకి సంబంధించి చట్టాలను చేసే హక్కు పార్లమెంట్‌కు ఉందని సుప్రీంకోర్టు తీర్పు పేర్కొన్నదని చెప్పారు. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ఢిల్లీలో చట్టాలు చేసే అధికారం కేంద్రానికి ఉంటుందనీ, ఇది రాజ్యాంగంలోనే ఉందని అన్నారు. ఢిల్లీకి సంబంధించి ఎలాంటి చట్టాన్నైనా పార్లమెంటు తీసుకురావచ్చని సుప్రీంకోర్టు సైతం తీర్పునిచ్చిందని చెప్పారు. దీనిపై అభ్యంతరాలన్నీ రాజకీయపరమైనవేనని, బిల్లు ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని స్పీకర్‌ను అమిత్ షా కోరారు. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమంటూ ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేసిన నినాదాల హౌరు మధ్య ఆయన సభలో బిల్లు ప్రవేశపెట్టారు. మూజు వాణి ఓటుతో స్పీకర్ ఓం బిర్లా బిల్లును ఆమోదించారు.

ఢిల్లీ బిల్లులో ఏముందీ?

ఢిల్లీ ప్రభుత్వంలోని సీనియర్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌ల కోసం జారీ చేసిన ఆర్డినెన్స్‌కు బదులుగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ (సవరణ) బిల్లులో అఖిల భారత సర్వీసులు, కేంద్ర పాలిత డివిజన్ కేడర్ అధికారుల నియామకంపై ఢిల్లీ ప్రభుత్వం కంటే కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లు ప్రాధాన్యతనిస్తుంది. మంత్రుల సిఫార్సులను తిరస్కరించే, సవరణలు కోరే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు కల్పిస్తుంది. ఢిల్లీ ప్రభుత్వంలో సీనియర్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లు అన్నీ ఢిల్లీ ముఖ్యమంత్రి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీచే చేయబడుతుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి నేతృత్వంలోని నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీ సిఫార్సు చేసిన పేర్ల ప్యానెల్ ఆధారంగా ఢిల్లీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్డులు, కమిషన్‌లకు లెఫ్టినెంట్ గవర్నర్ నియామకాలు చేస్తారని బిల్లులోని కొత్త నిబంధన పేర్కొంది. అయితే ఈ త్రిసభ్య కమిటీలో ఢిల్లీ సీఎంతో పాటు కేంద్ర ప్రభుత్వం నియమించే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ చేసిన సిఫార్సులపై లెఫ్టినెంట్ గవర్నర్‌దే అంతిమ నిర్ణయం. అంటే ఇక్కడ ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వానికి, అసెంబ్లీకి ఎటువంటి అధికారాలు ఉండవు.

ఆర్డినెన్స్‌లోని కొన్ని అంశాలు బిల్లులో తొలగింపు

ఆర్డినెన్స్‌లోని కొన్ని అంశాలు ఈ బిల్లులో తొలగించారు. 'సేవల'పై ఎటువంటి చట్టాన్ని రూపొందించడంలో రాష్ట్ర అసెంబ్లీ పాత్ర లేదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్న నిబంధనను బిల్లులో తొలగించారు. ఢిల్లీ ప్రభుత్వం వార్షిక నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని ఆర్డినెన్స్ కింద నిర్దేశించిన అవసరాన్ని బిల్లులో తొలగించారు. "ప్రతిపాదనలు, అంశాలకు సంబంధించిన మంత్రుల ఆదేశాలను లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ ముఖ్యమంత్రి ముందు కేంద్ర ప్రభుత్వానికి రిఫర్ చేయాల్సిన అవసరం ఉంది" అనే నిబంధనను కూడా తొలగించారు. న్యాయ పరిశీలనలో బిల్లు నెగ్గాలంటే, ఆర్డినెన్స్‌లోని ఈ తొలగింపులు తప్పని సరి అని భావించి తొలగించారు.

చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఎక్కడికక్కడ సంబరాలు చేయాలని నిర్ణయం

- పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్ర ప్రభుత్వం చేసిన చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వీఆర్ఏ క్రమబద్ధీకరణ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, హైదరాబాద్ చుట్టూ మెట్రో ప్రాజెక్టులు వంటి నిర్ణయాలపై ఎక్కడిక్కడ సంబురాలు చేయాలి. అనాథల పాలసీని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి' అని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జనరల్ సెక్రటరీలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఒక టెలి కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజానుకూల నిర్ణయాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లేలా ప్రయత్నించాలని పార్టీ శ్రేణులను కోరారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ కూడా గతంలో ఎన్నడూ తీసుకొని విధంగా ఉద్యోగుల పట్ల ఎంతో ఔదార్యంతో నిర్ణయం తీసుకున్నారని, దీన్ని ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని దిశా నిర్దేశం చేశారు. తాజాగా 21 వేల మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని, ఆర్టీసీ ఉద్యోగులందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న మానవీ యతను చాటి చెబుతుం దన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బస్సు డిపోల వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబురాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. దీంతోపాటు ఒకటి రెండు రోజుల్లో అటు వీఆర్ఏల కుటుంబాలతోను, ఆర్టీసీ కార్మికులతోను ప్రత్యేకంగా ఆత్మీయ సమావే శాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యేలకు, నియో జకవర్గ ఇన్‌చార్జీలకు కేటీఆర్ సూచించారు. కేవలం ఉద్యోగుల పట్లనే కాకుండా రాష్ట్రంలో ఉన్న అనాథల అందరిని ఒక పాలసీ కిందకు తీసుకొచ్చి, వారి బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకునేలా చేసిన నిర్ణయం కూడా అత్యంత మానవీయమైన పరిపాలన నిర్ణయమని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్లకు విస్తరించేలా భారీ ప్రణాళికను ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎక్కడికక్కడ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా విస్తరణ తర్వాత మెట్రో అందుబాటులోకొచ్చే నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా బలోపేతం అవుతుందని, నగర విస్తరణకు అనేక సానుకూల అంశాలు ఏర్పడతాయన్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మెట్రో విస్తరణ పూర్తి అయితే హైదరాబాద్ చుట్టుపక్కలున్న సుదూర ప్రాంతాలు కూడా వేగంగా అభివద్ధి చెందుతాయన్న విశ్వాసాన్ని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలతో ఇబ్బందులు పాలైన ప్రజలకు ఉపశమనం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయంగా ప్రకటించిన రూ.500 కోట్లు ప్రజలకు ఉపయుక్తంగా ఉంటాయన్న విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. మంత్రివర్గ నిర్ణయాలపై జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ ఆలోచనల గురించి వివరించాలన్నారు.

417మంది తహసీల్దార్ల బదిలీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పెద్ద ఎత్తున తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. రెండు మల్టీజోన్ల పరిధిలో 417 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. మూడేండ్లకుపైగా పని చేస్తున్న తహసీల్దార్లను బదిలీ చేస్తూ సీసీఎల్ఏ ఆదేశాలు చేసింది. తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం బదిలీలు చేసింది. అయితే గతంలో రాండమ్‌గా బదిలీ చేస్తే రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి పోస్టింగ్ ఇచ్చేవారు. ఈ సారి మాత్రం రెండు మల్టీజోన్ల పరిధిలోనే బదిలీ చేయడంతో సమీప జిల్లాలనే పోస్టింగ్ వచ్చిందని పలువురు తహసీల్దార్లు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

వేతనాలు నిలిపేయడం లేదు

- మైనార్టీ గురుకుల కార్యదర్శి స్పష్టీకరణ: టీఎస్‌యూటీఎఫ్ నేతల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు వేతనాలను నిలుపుదల చేయడం లేదని మైనార్టీ గురుకులాల కార్యదర్శి షఫీయుల్లా స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో తక్కువ ప్రవేశాలు నమోదు చేసిన మైనార్టీ గురుకుల కాలేజీల అధ్యాపకులకు గతనెల వేతనాలను నిలిపేయాలంటూ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలియగానే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, పత్రిక సంపాదకులు పి మాణిక్‌రెడ్డి స్పందించి మంగళవారం ఆ సొసైటీ కార్యదర్శి షఫీయుల్లాను కలిసి వినతిపత్రం సమర్పించారు. వేతనాలు నిలిపేయాలన్న ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. 'ఎవరి జీతం నిలుపుదల చేయడం లేదు. కేవలం అడ్మిషన్లు, హాజరును పెంచుకోవడానికే హెచ్చరించాం'అని షఫీయుల్లా చెప్పారు. ప్రిన్సిపాళ్లకు మార్చి నుంచి రావాల్సిన వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయడానికి రీజినల్ కోఆర్డినేటర్ ఖాళీల్లో సీనియర్ ప్రిన్సిపాళ్లను నియమించడానికి ఆయన అంగీకరించారు.

టీజీపీఏ ఖండన

మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్ల పేరుతో ఆంక్షలు, టార్గెట్‌ను నిర్ణయించడాన్ని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాళ్ల సంఘం (టీజీపీఏ) తీవ్రంగా ఖండించింది. వాస్తవాలకు దగ్గరగా గురుకులాల్లో గుణాత్మక మార్పు దిశగా అధికారులు ఆదేశాను జారీ చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు. ఆర్థికంగా ఇబ్బంది పెట్టే విధంగా, అధ్యాపకుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉండొద్దని కోరారు.

వీఆర్ఏ మార్గదర్శకాలు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్ఏలో కారుణ్య నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను రెవెన్యూ శాఖ సోమవారం విడుదల చేసింది. 61ఏండ్లకుపైబడిన వీఆర్ఏలు తమ కుటుంబ సభ్యుల నుంచి ఎన్‌ఓసీతో పాటు అఫిడవిట్‌ను తప్పనిసరిగా ఇవ్వాలని రెవెన్యూశాఖ నిర్ణయించింది. అయితే వీఆర్ఏలను వెంటనే తహసీల్దార్లు రిలీవ్ చేయాలని సూచించింది. కేటాయించిన జిల్లాకు సంబంధించిన కలెక్టర్ పోస్టింగ్ ఇవ్వనున్నారు. 61ఏండ్ల వరకు ఉన్న వీఆర్ఏలకు సంబంధించిన వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లు వెరిఫై చేయనున్నట్టు రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ తెలిపారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- పాఠశాల విద్య డైరెక్టరేట్ ఎదుట మోడల్ స్కూల్స్, హాస్టల్స్ నాన్‌టీచింగ్ సిబ్బంది ధర్నా
- కమిషనర్ దేవసేనకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమను పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలివ్వాలనీ, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ హాస్టల్స్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాన్‌టీచింగ్ సిబ్బంది ధర్నా చేశారు. 'జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలివ్వాలి....పర్మినెంట్ చేయాలి...పదేండ్ల నుంచి చేస్తున్నా పట్టదా? 8 గంటల పనివిధానం అమలు చేయాలి' అని నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ దేవసేనకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, యూనియన్ నాయకులు ఎడ్ల రమేష్, కిరణ్, రేణుక, సుజాత, సంతోష, గీత పాల్గొన్నారు. అంతకుముందు ధర్నానుద్దేశించి వెంకటేశ్ మాట్లా డారు. మోడల్ స్కూల్స్, హాస్టళ్లలో పనిచేస్తున్న ఏఎన్ఎమ్‌లు, వంట మనుషులు, వాచ్‌మెన్లు, ఇతర నాన్‌టీచింగ్ సిబ్బంది ఆరేడు వేల రూపాయలను మాత్రమే పొందుతున్నారని చెప్పారు. అంత తక్కువ వేతనంతో ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వారిని పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల వల్లే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. హాస్టల్స్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జిని రద్దు చేసి కేర్ టేకర్ పూర్తి బాధ్యత వహించాలనీ, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వేతనం ఇవ్వాలని విన్నవించారు. 24 గంటల పని విధానం రద్దు చేసి 8 గంటల డ్యూటీ చార్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్స్, హాస్టల్స్ లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కామారెడ్డి జిల్లాలో 2020 ఏప్రిల్ నుంచి 2021 జనవరి వరకు పెండింగ్‌లో ఉన్న పది నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, ఫర్నీచర్, ఫోన్, తదితర సౌకర్యా లను కల్పించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు సరిపడా మందులను ఏఎన్ఎమ్ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కావెంజర్లకూ కనీస వేతనాలివ్వాలన్నారు.

నవతెలంగాణ





'సర్కారు' బస్సు స్టీరింగ్ ఎటు ?

(మొదటిపేజీ తరువాయి)

అమలవుతుందా? అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ అయితే ఆర్టీసీ ఆస్తుల మాట ఏంటనేది ప్రశ్నార్థకంగా ఉంది.

వేతనాలు, పనిగంటలపై సందేహాలు..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలున్నాయో తమకు కూడా అలాంటివే కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు. ప్రభుత్వ క్లరికల్ పోస్టుకు సమాన వేతనం ఇక్కడి కండక్టర్లకు ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటిలాగా 14, 15 గంటల డ్యూటీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 8 గంటల పనివిధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానవేతనం ఇవ్వడంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలంటున్నారు. ఆర్టీసీ విస్తరణతో పాటు ప్రయాణీకుల ప్రయోజనాలనూ దృష్టిలో ఉంచుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఏపీలో ప్రభుత్వంలో విలీనం చేసినా ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల్లో వ్యత్యాసం ఉందని, ఇక్కడా అదే పరిస్థితి ఉండకుండా చూడాలని కోరతున్నారు.

ప్రయివేటీకరణ ప్రమాదం..!

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో ప్రయివేటీకరణకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు లేకపోలేదని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే ఒక్కో బస్సుకు రూ.కోటి సబ్సిడీతో 500 ఎలక్ట్రిక్ బస్సులు, ఒక్కో బస్సుకు రూ.50 లక్షల సబ్సిడీతో 3,500 ఎలక్ట్రిక్ బస్సులను టీఎస్ఆర్టీసీలో కార్పొరేట్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో భవిష్యత్తులో ప్రయివేటీకరణ ఊపందుకునే ప్రమాదం ఉందని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి.

బీహార్ కులగణనకు పాట్నా హైకోర్టు అనుమతి



పాట్నా : బీహార్‌లో కులాల వారీగా వివరాలు సేకరించడానికి పాట్నా హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బీహార్ ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి ఏడవ తేదీన తొలి దశ కులగణన సర్వే చేపట్టింది. అయితే రెండవ దశ సర్వే కొనసాగుతుండగా ఈ ప్రక్రియపై హైకోర్టు మేలో తాత్కాలిక స్టే విధించింది. కులాల సర్వేను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి కె.వినోద్ చంద్రన్, న్యాయమూర్తి పార్థసారధితో కూడిన ధర్మాసనం మంగళవారం తోసిపుచ్చడంతో కులగణనకు అడ్డంకులు తొలగిపోయాయి. పాట్నా హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేయగా దానిలో జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం అప్పట్లో నిరాకరించింది.

జీపీ కార్మికుల బిక్షాటన

- కొనసాగుతున్న సమ్మె



నవతెలంగాణ- విలేకరులు

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా మంగళవారం పలుచోట్ల బిక్షాటన చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. రోడ్లపైనే వంటావార్పు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల, ఖమ్మం రూరల్, ముదిగొండ మండలాల్లో జీపీ కార్మికులు వంటావార్పు నిర్వహించారు. ఎర్రుపాలెంలో వంటికాలుపై నిలబడి ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో బిక్షాటన చేశారు. పట్టణంలోర్యాలీ నిర్వహించారు. అశ్వారావుపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్మికులకు ఒక పూట భోజనం పెట్టారు. ఇల్లందులో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంఘీభావం తెలిపారు.

నల్లగొండ జిల్లా కేంద్రం, తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి, చండూరులో బిక్షాటన చేశారు. వేములపల్లి మండలంలో జీపీ కార్మికులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నాంపల్లి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో జీపీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పొర్లుదండాలు పెట్టి నిరసన తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో, మోటకొండూరు, చౌటుప్పల్ మండల కేంద్రాలో బిక్షాటన చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో కార్మికులు బిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. తహసీల్దార్ సైదులుగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. తలకొండపల్లిలో వంటావార్పు చేశారు.

ఉద్యమకారులకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి రవీందర్ రావు, రమేష్ గౌడ్



నవతెలంగాణ-హైదరాబాద్

ఉద్యమ నాయకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, బీసీ నేత, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీకి ఈసారి కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి రవీందర్‌రావు, రమేష్ గౌడ్ సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ సందర్భంగా మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో ఆటుపోట్లు అవమానాలు ఎదుర్కొన్నా భయపడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమాన్ని, టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ప్రతి గడపకు తీసుకెళ్లి ఉద్యమాన్ని నడిపించారని అన్నారు. ఇప్పటికీ ఉద్యమకారులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాల ఆదుకుంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల ప్రకారం పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీకి కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరేసి కేసీఆర్‌కు కానుకగా, అసెంబ్లీకి పంపించే బాధ్యత తీసుకొని పనిచేస్తామని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు ముక్తకంఠంతో నినదిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి ఉద్యమకారునికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు, కల్వకుర్తి నియోజకవర్గ గొర్రెల కాపరుల సంఘం నాయకులు కాలె వెంకటేష్ కురుమ (కేవీకే), రావిచేడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మొబీన్ పాల్గొన్నారు.

ఇండియా వైపు లేం.. ఎన్డీయే వైపూ లేం...

ఎవరి వైపూ ఉండం

- అయినా ఒంటరిగా లేం.. మిత్రులతో కలిసే ఉన్నాం : మహారాష్ట్ర పర్యటనలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తాము ప్రతిపక్ష ఇండియా కూటమి వైపు గానీ, అధికార ఎన్డీయే కూటమి వైపుగానీ లేమని సీఎం కేసీఆర్ అన్నారు. ఎవరి వైపూ లేమనీ, ఉండబోమనీ ఆయన స్పష్టం చేశారు. అయినా తాము ఒంటరిగా లేమనీ, మిత్రులతో కలిసే ఉన్నామని తెలిపారు. మంగళవారం మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన కేసీఆర్... అక్కడి కొల్హాపూర్‌లోగల సాహూ మహారాజ్ సమాధిని సందర్శించారు. పుష్పాంజలి ఘటించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'నయా ఇండియా అంటే ఏమిటి...?' అని ప్రశ్నించారు. 50 ఏండ్లపాటు వాళ్ల (కాంగ్రెస్) అధికారంలో ఉన్నా దేశంలో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల అన్ని రంగాల్లోనూ మార్పు జరగాలని ఆకాంక్షించారు. తమ పార్టీ ఎన్నికల యుద్ధ గంటను మోగించిందని చెప్పారు. మహారాష్ట్రలో తమ పనిని ప్రారంభించామని తెలిపారు. మొత్తం 14.10 లక్షల మంది పదాధికారులు ఉన్నారనీ, ఇప్పటి వరకూ 50 శాతం పని పూర్తయిందని చెప్పారు. మరో 15 నుంచి 20 రోజుల్లో గ్రామగ్రామాన పూర్తి స్థాయిలో పనిని ప్రారంభిస్తామని వివరించారు. మహారాష్ట్ర అద్భుత వనరులున్న రాష్ట్రమని అన్నారు. అయినా ఔరంగాబాద్ లాంటి ప్రాంతాల్లో నీటి ఇబ్బందులు తప్పటం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నాభావ్ సాఠేకు భారతరత్న ఇవ్వాలి

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ మాతంగి దళిత కవి, దేశం గర్వించదగ్గ ప్రజా కవి అన్నాభావ్ సాఠేకు దేశ పాలకులు సరైన గుర్తింపు ఇవ్వలేదని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర పర్యటనలో భాగంగా అక్కడి వాటేగాల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... సాఠేకు భారతరత్న బిరుదును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాతంగి సమాజానికి మహారాష్ట్ర ప్రభుత్వం సరైన ఆదరణ, గుర్తింపు ఇవ్వటం లేదన్నారు. వారికి ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులుగా చట్టసభల్లో భాగస్వామ్యం కల్పించటం లేదని చెప్పారు. ఆ సమాజానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందజేస్తామని వివరించారు.

సీఎంకు 'ప్రగతి రథం' డ్రైవర్ల కృతజ్ఞతలు

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు సీఎం కేసీఆర్ ప్రగతి రథం (ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు వెళ్లినప్పుడు వాడే స్పెషల్ బస్సు) డ్రైవర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీకి చెందిన డ్రైవర్లు శ్రీహరి, వెంకటేశ్, మెకానిక్ నటరాజ్ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

భద్రాచలం వరదకు కరకట్టలు అసాధ్యం

భూసేకరణతోపాటు భారీ వ్యయం

- నిర్వాసితుల తరలింపుకే ప్రాధాన్యం
- సాంకేతిక అంశాలపై ప్రత్యేకంగా మరో కమిటీ :నీటిపారుదల శాఖ సమీక్షలో రజత్‌కుమార్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భద్రాచలంలో వరదలతో కరకట్టలుకట్టడం అసాధ్యమని కమిటీ తేల్చిచెప్పింది. భూసేకరణతో పాటు నిర్మాణ వ్యయం అధికమవుతుందని అభిప్రాయపడింది. రెండేండ్ల కింద వరదలతో కమిటీ వేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తు చేసింది. ఈ సంవత్సరం కూడా వరద ప్రభావం కొంతమేర పడింది. దీంతో దీనిపై శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై మంగళవారం హైదరాబాద్‌లోని జలసౌధలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్‌కుమార్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఇంజినీర్ ఇన్ ఛీఫ్‌లు సి.మురళీధర్, జి.అనిల్‌కుమార్, బి.హరిరామ్, నాగేంద్రరావుతో పాటు సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే ఆయా టెరిటోరియల్ చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం వరదపై నాగేంద్రరావు నేతృత్వంలోని సబ్‌కమిటీ నివేదికపై చర్చ జరిగింది. భద్రాచలం వరద నివారణకు కరకట్టలు కట్టేకన్నా, నివాస ప్రాంతాలు, నిర్వాసితులను తర చోట్లకు తరలించడమే మేలని కమిటీ సిఫారసు చేసింది. దీనిపై మరింత లోతుగా అధ్యయనం కోసం ఒక సాంకేతిక కమిటీని వేయాలనీ, ఈకమిటీ నెలరోజుల్లోపు నివేదిక అందించాలని రజత్‌కుమార్ ఆదేశించారు. తెలుగు రాష్ట్రాతోపాటు బ్రహ్మపుత్ర, గంగానది బేసిన్‌లోని ప్రాంతాలను కూడా కమిటీ పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై అధ్యయనం చేసి తగిన నివేదికను అందించాలని నిర్దేశించారు.

కడెం ప్రాజెక్టుకు అదనపు స్పిల్‌వే

కడెం ప్రాజెక్టు స్పిల్‌వే సామర్థ్యం ఐదు లక్షల క్యూసెక్కులను చేర్చడానికి వీలుగా అదనపు స్పిల్‌వే నిర్మాణంపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని రజత్‌కుమార్ అన్నారు. ప్రస్తుతం 3.82 లక్షల క్యూసెక్కుల వరద వెళ్లేలా స్పిల్‌వే ఉందనీ, వరద అంతకంటే ఎక్కువగా రావడంమూలంగా సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగి 65 ఏండ్లు పూర్తయినా, కొన్ని సమస్యలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్(డీఎస్ఆర్‌పీ) సిఫారసులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు కడెం ప్రాజెక్టుపై మాజ ఈఎన్సీ, నిపుణుడు రామ రాజు సిఫారసులపై కూడా చర్చించారు. ప్రాజెక్టు గేట్లన్నీ పాతవనీ, వాటిని మార్చాలన్నారు. దీంతో పాటు కడెం క్యాచ్‌మెంట్ ఏరియాలో ఆటోమేటిక్ రెయిన్‌గేజ్ స్టేషన్లు పెట్టి, వరద సమాచారాన్ని ముందు పసిగట్టి, గేట్లు ఎత్తివేయాలని సూచించారు. ఆకస్మిక వరదల మూలంగానే కడెం ప్రాజెక్టుకు సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముందు వరదలను అంచనా వేసి గేట్లు ఎత్తి ఉంచితే, సమస్యలు రావని అభిప్రాయపడ్డారు. అలాగే నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో భాగంగా డెసిషన్ సపోర్టు సిస్టమ్‌ను కడెం ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేయాలని తాజాగా నిర్ణయించారు.

రూ.30 కోట్లతో తాత్కాలిక మరమ్మతులు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలతో 590కి పైగా చెరువులకు గండ్లు పడ్డాయనీ, వీటికి శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయడానికి రూ.294 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. అయితే తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులకు రూ. 30 కోట్లు వ్యయం చేయనున్నట్టు చెప్పారు. రెవెన్యూ శాఖ నుంచి 5073 మంది రెవెన్యూ సహాయకులను లష్కర్లుగా నియమించనున్నట్టు తెలిపారు. వీరేకాక మరో 877 మంది పనిచేస్తున్నారనీ, వారి విద్యార్హతలన్నీ పరిశీలన అనంతరం తగిన నిర్ణయం తీసుకోనున్నట్టు వివరించారు.

వ్యవస్థ కుప్పకూలింది

(మొదటిపేజీ తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేసింది. మణిపూర్‌లో జరిగిన దారుణాలపై సకాలంలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంలో పోలీసులు దారుణంగా విఫలమయ్యారని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మండిపడింది. రాష్ట్రంలో జాతుల మధ్య తలెత్తిన ఘర్షణలను నివారించడంలో పోలీసుల వైఫల్యాన్ని ఎత్తిచూపింది. 'ఘర్షణలు ప్రారంభమైన మే నెల నుండి ఇప్పటి వరకూ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని ప్రభుత్వ నివేదిక తేటతెల్లం చేస్తోంది. రాష్ట్రంలో అసలు చట్టమన్నదే అమలు కాలేదు. శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి వైఫల్యం కన్పిస్తోంది. ప్రజలను, చట్టాలు కాపాడలేకపోతే ఇక వారికి దిక్కెవరు?' అని రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించింది.

పోలీసుల నిష్క్రియాపరత్వం

కేసుల విచారణ నత్తనడక నడుస్తోందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. సంఘటనలు జరిగిన సమయం, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన సమయం, సాక్షుల స్టేట్‌మెంట్లు తీసుకున్న సమయం...ఈ మూడింటి మధ్య చాలా కాలహరణం జరిగిందని తెలిపింది. అరెస్టులు కూడా చాలా తక్కువ సంఖ్యలో జరిగాయని చెప్పింది. రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితుల కారణంగా పోలీసులు కొన్ని పరిమితులకు లోబడి వ్యవహరించి ఉంటారని తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ స్పందిస్తూ 'మే 4 నుండి జూలై 27 వరకూ పోలీసుల నిష్క్రియాపరత్వం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేయలేని పరిస్థితి నెలకొన్నదా? ఏవో ఒకటి రెండు కేసులలో తప్ప ఎక్కడా అరెస్టులు జరగలేదు. కొన్ని చోట్ల సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితుల స్టేట్‌మెంట్లు కూడా తీసుకోలేదు' అని ఎత్తిచూపారు. విచారణను సీబీఐకి అప్పగించడాన్ని ప్రస్తావిస్తూ ఆరు వేలకు పైగా కేసులను ఒక్క దర్యాప్తు సంస్థ ఎలా విచారించగలదని ప్రశ్నించారు. ఇప్పటికే అనేక కేసుల విచారణలో సీబీఐ తలమునకలై ఉన్నదని, ఆ సంస్థ కూడా అచేతనంగా ఉండిపోతోందని వ్యాఖ్యానించారు.

అసమగ్ర నివేదిక

కేసుల విచారణలో పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే నివేదిక ఇవ్వడాన్ని న్యాయస్థానం తప్పుపట్టింది. ఒక సంఘటనలో తల్లిని కారు నుండి బయటికి లాగి కుమారుడితో సహా చిత్రవధ చేశారు. సంఘటన మే 4న జరిగితే జూలై 23న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరో ఘటనలో ఓ వ్యక్తిని చంపేసి, అతని ఇంటిని తగలబెడితే రెండు నెలల తర్వాత కేసు పెట్టారు. మరో ఘటనపై విచారణ మొదలైనప్పుడే సీసీటీవీ దృశ్యాలు అదృశ్యమై పోయాయి. నూట యాభై మంది చనిపోయారని రాష్ట్ర ప్రభుత్వ నివేదిక చెబుతోంది. అందులో 59 మంది మే 3-5 తేదీల మధ్యనే ప్రాణాలు కోల్పోయారు.మే 27-29 తేదీల మధ్య మరో 28 మంది బలయ్యారు. జూన్ 9న జరిగిన హింసలో 13 మంది చనిపోయారు. ప్రభుత్వం సమర్పించిన నివేదిక అసమగ్రంగా ఉన్నదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. 'మీరు చెబుతున్న కేసులలో ఎన్ని హత్యకు సంబంధించినవో, ఎన్ని అత్యాచారాలకు సంబంధించినవో తెలపలేదు. గృహదహనాలు, దోపిడీలు, ఆస్తుల విధ్వంసాలు, ప్రార్థనా స్థలాల ధ్వంసాలు వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలపలేదు' అని నిలదీసింది. తదుపరి విచారణ జరిగే ఆగస్ట్ 7వ తేదీ నాటికి అదనపు సమాచారం అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది.

ఎన్నికల కోడ్ వచ్చేలోపు టీఆర్టీ నోటిఫికేషన్ ఇవ్వాలి

డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ)పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. వచ్చేనెల 15న టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున ఎన్నికల కోడ్ వచ్చేలోపు టీఆర్టీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించినట్టుగా 10 వేల ఉపాధ్యాయ పోస్టులకు టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఆయా పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ త్వరగా అనుమతి ఇచ్చి ఎన్నికల కోడ్ వచ్చే లోపే నోటిఫికేషన్ జారీ చేసేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనవసరంగా అరెస్ట్ చేయొద్దు

- అది వారికి అవమానకరం • వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరం పోలీసులకు • సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ: అనవసరంగా ఎవరినీ అరెస్ట్ చేయవద్దని సుప్రీంకోర్టు పోలీసులను ఆదేశించింది. కారణం లేకుండా అరెస్ట్ చేస్తే దానిని వారు అవమానకరంగా భావిస్తారని, అదీకాక వారి వ్యక్తిగత స్వేచ్ఛకు అది భంగకరమని తెలిపింది. అరెస్ట్ చేసే ముందు తమ ముందు హాజరు కావాల్సిందిగా నిందితుడికి నోటీసులు ఇచ్చే విషయంపై అర్నేష్ కుమార్‌కు, బీహార్ ప్రభుత్వానికి మధ్య నడిచిన కేసులో గతంలో న్యాయస్థానం ఏం చెప్పిందో దానిని కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. వివిధ నేరాలను విచారిస్తున్న క్రిమినల్ కోర్టులు, సెషన్స్ కోర్టులు పాటించాల్సిన మార్గదర్శకాలను నోటిఫికేషన్ల రూపంలో జారీ చేయాలని హైకోర్టులను ఆదేశించింది. జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.


నిందితుడిని అరెస్ట్ చేసే ముందు అతనిని తమ ఎదుట హాజరు కావాల్సిందిగా సెక్షన్ 41-ఏ ప్రకారం పోలీసులు నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని 2014లోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ తీర్పులోని అంశాలనే పునరుద్ఘాటిస్తూ తాజాగా అన్ని రాష్ట్రాల డీజీపీలకు ఆదేశాలు జారీ చేసింది. 'అన్ని దిగువ కోర్టులకు, రాష్ట్రాలలోని పోలీస్ అధికారులకు ఎనిమిది వారాలలో మార్గదర్శకాలు, ఆదేశాలు, శాఖాపరమైన సర్క్యులర్లు జారీ చేయండి' అని ఆదేశించింది. కోర్టు ఆదేశాల అమలుపై అన్ని రాష్ట్రాలు, హైకోర్టులు వాటి రిజిస్ట్రార్ల ద్వారా అఫిడవిట్లు దాఖలు చేయాలని నిర్దేశించింది. ఒక కేసులో పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ జార్ఖండ్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై దాఖలైన అప్పీలు విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిందితుడైన పిటిషనర్ విచారణకు సహకరిస్తున్నారని కోర్టు అభిప్రాయపడింది.

ఏమిటీ కేసు?

పిటిషనర్ అయిన యువకుడిని 2020లో ఓ మహిళతో వివాహం జరిగింది. భార్య కుటుంబ సభ్యులు తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారంటూ పిటిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి ప్రతిగా ఆ మహిళ తన భర్త, అతని బంధువులపై వరకట్న వేధింపుల కేసు పెట్టింది. దీంతో పిటిషనర్ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేశాడు. అయితే సెషన్స్ కోర్టులోనూ, ఆ తర్వాత హైకోర్టులోనూ అతనికి ముందస్తు బెయిల్ లభించలేదు. దీనిపై అతను సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దిగువ కోర్టుల ఆదేశాలను సుప్రీం తప్పుపట్టింది.

ఎన్ఎస్‌సీకి స్వతంత్ర ప్రతిపత్తి ఆలోచన లేదు

- కేంద్రం స్పష్టీకరణ



న్యూఢిల్లీ : జాతీయ గణాంకాల కమిషన్ (ఎన్ఎస్ఎస్)కు చట్టం ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్‌లోని సభ్యులను రాజకీయ జోక్యం లేకుండా నియమించి, తద్వారా దానిని బలోపేతం చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా అని రాజ్యసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ సహాయ మంత్రి రావ్ ఇందర్‌జిత్ సింగ్ సమాధానమిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ సిఫార్సుల మేరకే కమిషన్ ఛైర్మన్, సభ్యుల నియామకం జరుగుతుందని ఆయన చెప్పారు. అందువల్ల కమిటీకి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆలోచన ఏదీ ప్రస్తుతానికి ప్రభుత్వానికి లేదని అన్నారు. అంతేకాక కమిషన్‌కు ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి కల్పించే ప్రతిపాదన కానీ, గణాంక వ్యవస్థ పర్యవేక్షణ కోసం చట్టపరమైన అధికారాలు కల్పిస్తూ సాంకేతిక విభాగాన్ని ఏర్పాటు చేసే ఆలోచన కానీ లేదని కూడా ఆయన తెలిపారు.

మన దేశంలో సమాచార సేకరణ, నివేదికల తయారీ వ్యవస్థలపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్న విషయం తెలిసిందే. మోడీ ప్రభుత్వం అనేక సర్వే నివేదికలను వెలుగులోకి తేకుండా తొక్కి పడుతోంది. కొన్ని సర్వేలను సకాలంలో చేపట్టడం లేదు. కోవిడ్ సాకు చూపి ఇప్పటికీ జనగణన ప్రక్రియను మొదలు పెట్టడం లేదు.

బ్రిడ్జి గిర్డర్ యంత్రం పడి 20 మంది కార్మికులు మృతి

- మహారాష్ట్రలో ఘోరం



షాహాపూర్ (మహారాష్ట్ర) : మహారాష్ట్రలోని థానే జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. షాహా పూర్ తాలుకాలో ఖుతాడి సర్లాంబే గ్రామంలో ఉదయం 1 గంట ప్రాంతంలో సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే మూడో దశ నిర్మాణ సమయంలో గిర్డర్ యంత్రం కూలిపోవడంతో 20 మంది కార్మికులు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు సైట్ ఇంజనీర్లు, 12 మంది కార్మికులు ఉన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా గిర్డర్‌లు మోసే యంత్రం 100 అడుగుల ఎత్తు పైనుంచి కార్మికులపై పడింది.

ఘటనాస్థలంలోనే 15మంది కార్మికులు మతి చెందారు. గాయాలపాలైన ముగ్గుర్ని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను షాహాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. ప్రమాద సమాచారం తెలిసివెంటనే సంఘటనా స్థలానికి పోలీసులు, అగ్నిమాపక, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. స్థానికులు వెంటనే స్పందించి సహాయక బృందాల కంటే ముందుగా సహాయక చర్యలు ప్రారంభించారు.

ఘటనా స్థలాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరిశీలించారు. మృతుల కుటుంబాలు ఒక్కొరికి రూ 5 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.మరోవైపు లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు కార్యక్రమం కోసం మంగళవారం పూణేకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రమాదంపై స్పందించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ 2 లక్ష పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ 50 వేల సహాయం ప్రకటించారు.

హర్యానాలో మతోన్మాద దుశ్చర్యలను ఖండించిన సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : హర్యానాలోని మేవాత్ ప్రాంతంలో చెలరేగిన మతోన్మాద దుశ్చర్యలను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. నుహ్‌లో తొలుత ప్రారంభమైన అల్లర్లు తర్వాత గురుగావ్‌కు విస్తరించాయి, అటుపై చోటు చేసుకున్న అల్లర్లు, గృహ దహనాల సంఘటనల్లో ఐదుగురు మరణించడానికి దారి తీశాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే మొత్తంగా ఈ పరిస్థితులకు కారణమని, పైగా ఆ పరిణామాలకు ప్రభుత్వం కూడా పరోక్షంగా సహకరించిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. బ్రిజ్ మండల్ యాత్ర నిర్వహణ సాకుతో, హిందూత్వ శక్తులు - బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్‌లు సామాజిక మాధ్యమాల్లో అత్యంత రెచ్చగొట్టే రీతిలో ప్రచారాన్ని ప్రారంభించాయి.

నాసిర్, జునైద్‌లను వేధించి చంపేసిన కేసుతో సంబంధమున్న మోనూ మనేసర్ ఈ యాత్రలో పాల్గొనాల్సిందిగా తన మద్దతుదారులకు బహిరంగంగానే పిలుపిచ్చాడు. బాధ్యతాయుతమైన నుహ్ ప్రజల విజ్ఞప్తులను పట్టించుకోకుండా, మనేసర్‌పై చర్యలు తీసుకోవడానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం యాత్రకు అనుమతినిచ్చింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా, అవాంఛనీయ సంఘటనలు తలెత్తిన పక్షంలో వాటిని నివారించేందుకు ఎలాంటి సన్నాహక చర్యలు చేపట్టకుండా యాత్రను అనుమతించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని మతోన్మాద ధోరణులను రెచ్చగొట్టాలనే ఏకైక లక్ష్యంతో ఒక పద్ధతి ప్రకారం జరిగిన ఈ ప్రయత్నాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో నిర్ద్వంద్వంగా ఖండించింది.

ఈ విద్వేష నేరాన్ని ఖండించాలి..సీపీఐ(ఎం)

ముంబయి వెళుతున్న రైల్లో ఆర్‌పిఎఫ్‌కి చెందిన కానిస్టేబుల్ తన సీనియర్‌ని, మరో ముగ్గురు ప్రయాణికులను కాల్చి చంపిన ఘటనను ఒక వ్యక్తి కలత చెందిన మనస్సుతో చేసిన చర్యలుగా చూడరాదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పేర్కొంది. తొలుత మతి స్థిమితం సరిగా లేని వ్యక్తి జరిపిన కాల్పులుగా పేర్కొన్న అధికారులు ఆ సంఘటనపై దర్యాప్తుకు చర్యలు తీసుకున్నారు. హత్యకు గురైన వారందరూ ముస్లింలేనని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఆ కానిస్టేబుల్ ఒక కోచ్ నుండి మరో కోచ్‌లోకి పరిగెడుతూ ముస్లింలనే లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడని పేర్కొంది. ముస్లింలను ముప్పు కలిగించే వారిగా పేర్కొంటూ వారికి వ్యతిరేకంగా మతోన్మాద డిక్షనరీలోని ప్రతి మాటను ఉపయోగిస్తూ అధికారంలో వున్న వారు ప్రతి రోజూ చేసే విద్వేష ప్రసంగాల ప్రత్యక్ష ఫలితమే ఈ కాల్పులని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ముస్లింలకు పాకిస్తాన్ నాయకత్వం వహిస్తోందని, వారు భారత్‌లో జీవించాలనుకుంటే మోడీ, యోగీలకు ఓటు వేయాల్సిందేనని ఆ వ్యక్తి ప్రత్యేకంగా పేర్కొంటున్న వీడియో బయటకు వచ్చింది. అయితే ఈ వీడియో విశ్వసనీయమైనదో కాదో నిర్ధారించాల్సి వుంది. బీజేపీ నేతలు ఉపయోగించే భాషనే ఆ వ్యక్తి కూడా ఉపయోగించాడు. విద్వేష ప్రసంగాలెప్పుడూ దేశ వినాశకరమైన పర్యవసానాలకే దారి తీస్తాయని, అటువంటి వాటిని కఠినంగా ఎదుర్కొనాల్సి వుందని సుప్రీం కోర్టు పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. భద్రత కల్పించడానికి అధికారికంగా నిర్దేశించబడిన వారిపై ఇటువంటి మతోన్మాద ఆలోచనా ధోరణి ప్రభావం చూపుతుందని ఈ సంఘటన స్పష్టంగా రుజువు చేసిందని, ఇది మరింత ఆందోళన కలిగించే అంశమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. హిందూత్వ శక్తుల విషపూరితమైన ఎజెండా దేశాన్ని లోతైన అగాధంలోకి నెడుతోందని, ఖండించదగిన ఈ చర్య భారతదేశానికి మేల్కొలుపు వంటిదని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో

• రూ.69వేల కోట్లతో ప్రణాళిక • మరో కోటి జనాభాకు సరిపడేలా మెట్రో విస్తరణ • మెట్రోతో శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ
• 415కి.మీ అందుబాటులోకొస్తే ఢిల్లీ మెట్రోను అధిగమించినట్టే : హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మెట్రో రైలు ఫేజ్-3 ప్రాజెక్టులో భాగంగా రూ.69,100 కోట్ల అంచనాతో 309 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని ఓఆర్ఆర్ చుట్టూ విస్తరిస్తామని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇందులో ఓఆర్ఆర్ చుట్టూ నాలుగు మెట్రో కారిడార్లు, శివారు ప్రాంతాలకు చేరేలా 8 మెట్రో కారిడార్లు ఉంటాయని వివరించారు. ఓఆర్ఆర్ చుట్టూ మెట్రోను విస్తరించడంతోపాటు మరో కోటి జనాభా రవాణాకు సరిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి తాజాగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో విస్తరణకు సంబంధించిన వివరాలను మంగళవారం హైదరాబాద్ బేగంపేట్‌లోని మెట్రో రైల్ భవన్‌లో ఎండీ మీడియాకు వివరించారు.

మెట్రో ఫస్ట్ ఫేజ్‌లో భాగంగా 69 కిలోమీటర్లలో మెట్రో కొనసాగుతుండగా, సెకండ్ ఫేజ్‌లో రాయదుర్గం-ఎయిర్‌పోర్టు, బీహెచ్ఈఎల్-లక్డికాపూల్, నాగోల్-ఎల్బీనగర్, ఎంజీబీఎస్-ఫలక్‌నుమాకు మొత్తం 67.5 కిలోమీటర్ల మేరకు 42 స్టేషన్లతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇందులో రాయదుర్గ్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా, బీహెచ్ఈఎల్-లక్డికాపూల్, నాగోల్-ఎల్బీనగర్ మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి వెంచర్‌గా రూ.9100 కోట్లతో నిర్మించనున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి త్వరలో అన్ని వివరాలూ తెలియజేస్తామని చెప్పారు.

శివారు ప్రాంతాల మెట్రో కనెక్టివిటీ కోసం రూ.39కోట్లు

మెట్రో ఫేజ్-3లో రెండు భాగాలుగా పనులు చేయనున్నారు. పార్ట్ 'ఏ' లో సిటీ నుంచి శివారు ప్రాంతాలకు కనెక్టివిటీ వచ్చేలా 8 కారిడార్లు.. 142 కిలోమీటర్లు.. 68 స్టేషన్లతో మెట్రో మార్గాన్ని రూ.39,190 కోట్లతో నిర్మించేందుకు ప్రతిపాదనలు రెడీ చేశారు. ఇందులో రూ.3,250 కోట్లతో బీహెచ్ఈఎల్ నుంచి పటాన్‌చెరు ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ఇస్నాపూర్ వరకు 13 కిలోమీటర్లు, రూ.3250 కోట్లతో ఎల్బీనగర్-హయత్‌నగర్- పెద్ద అంబర్‌పేట్ వరకు 13 కిలోమీటర్లు నిర్మించనున్నారు. రూ.6800 కోట్లతో శంషాబాద్-కొత్తూరు మీదుగా షాద్‌నగర్ వరకు 28 కిలోమీటర్లు, రూ.6,900 కోట్లతో ఉప్పల్ ఔటర్‌రింగ్ రోడ్- ఘట్‌కేసర్-బీబీనగర్ వరకు 25 కిలోమీటర్లు, రూ.6,600 కోట్లతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ ఓఆర్ఆర్, మహేశ్వరం మీదుగా కందుకూరు వరకు 26 కిలోమీటర్ల నిర్మాణం చేపట్టనున్నారు. రూ.2300 కోట్లతో తార్నాక నుంచి ఈసీఐఎల్ వరకు 8 కిలోమీటర్లు, రూ.5,690 కోట్లతో జేబీఎస్ నుంచి తూంకుంట వరకు 17 కిలోమీటర్ల మార్గంలో డబుల్ ఎలివేటెడ్ ఫ్లైఓవర్, రూ.4400 కోట్లతో పారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి కండ్లకోయ వరకు 12 కిలోమీటర్ల మేరకు డబుల్ ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రతిపాదించారు.

136కి.మీటర్ల మెట్రో నిర్మాణం

ఫేజ్-3 పార్టు 'బీ'లో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో వచ్చేలా రూ.20,810 కోట్లతో 136కిలో మీటర్లతో 13 స్టేషన్లతో మెట్రో కారిడార్ నిర్మించనున్నారు. ఇందులో రూ.5,600 కోట్లతో 40 కిలోమీటర్ల.. 5 స్టేషన్లతో ఓఆర్ఆర్ శంషాబాద్ ఎన్‌హెచ్-44 నుంచి తక్కుగూడ, బొంగుళూర్, పెద్ద అంబర్‌పేట్ ఎన్‌హెచ్-65 వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. రూ.6,750 కోట్లతో ఓఆర్ఆర్ పెద్ద అంబర్‌పేట్ ఎన్‌హెచ్-65 నుంచి ఘట్‌కేసర్, శామీర్‌పేట్, మేడ్చల్ ఎన్‌హెచ్-44 వరకు మరో కారిడార్, రూ.4785 కోట్లతో 45కిలోమీటర్లు 5 స్టేషన్లతో ఓఆర్ఆర్ మేడ్చల్ ఎన్‌హెచ్-44 నుంచి దుండిగల్, పటాన్ చెరు ఎన్‌హెచ్-45 వరకు మూడో కారిడార్ ఉండగా, రూ.3,675 కోట్లతో 22కిలోమీటర్ల మేరకు 3 స్టేషన్లతో ఓఆర్ఆర్ ఎన్‌హెచ్-65 నుంచి కోకాపేట్, నార్సింగి వరకు నాలుగో కారిడార్ నిర్మించనున్నారు. అయితే, ఈ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని, నిధులు సమీకరణకు



ఫేజ్-3 ఓఆర్ఆర్ మెట్రో కారిడార్స్..

- శంషాబాద్ పెద్దఅంబర్‌పేట		40కి.మీ
- పెద్దఅంబర్‌పేట	మేడ్చల్	45కి.మీ
- మేడ్చల్	పటాన్‌చెరు	29కి.మీ
- పటాన్‌చెరు	నార్సింగి	22కి.మీ

మొత్తం: 136కి.మీ..84 స్టేషన్లు.. అంచనా వ్యయం రూ.20,810కోట్లు (మార్పులు చేర్పులు ఉంటాయి.)

ఫేజ్-3 మెట్రో ఎక్స్‌టెన్షన్ కారిడార్స్

- బీహెచ్ఈఎల్	ఇస్నాపూర్	13కి.మీ
- ఎల్బీనగర్	పెద్దఅంబర్‌పేట	13కి.మీ
- శంషాబాద్	షాద్‌నగర్	28కి.మీ
- ఉప్పల్	బీబీనగర్	25కి.మీ
- శ.ఎయిర్‌పోర్టు	కందుకూరు	26కి.మీ
- తార్నాక	ఈసీఐఎల్	8కి.మీ
- జేబీఎస్	తూంకుంట	17కి.మీ
- ప్యారడైస్	కండ్లకోయ	12కి.మీ

మొత్తం: 142 కి.మీ..68 మెట్రో స్టేషన్లు..అంచనా వ్యయం రూ.39.190 కోట్లు.

ఫేజ్-2 మెట్రో

బీహెచ్ఈఎల్	లక్డికాపూల్	26కి.మీ
నాగోల్	ఎల్బీనగర్	5కి.మీ

మొత్తం: 31 కి.మీ..28 స్టేషన్లు..ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.9100 కోట్లు

మొత్తం : 309 కి.మీ..112 స్టేషన్లు..
ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.69,100 కోట్లు(మార్పులు చేర్పులు ఉంటాయి)

ఫేజ్-2 మెట్రో

రాయదుర్గ్	శ.ఎయిర్‌పోర్టు	31 కి.మీ
ఎంజీబీఎస్	ఫలక్‌నూమా	5.5కి.మీ

మొత్తం 36.5కి.మీ..14 స్టేషన్లు.. (-)

ప్రస్తుతం పూర్తయిన ఫేజ్-1 మెట్రో..

మియాపూర్	ఎల్బీనగర్	29కి.మీ
జేబీఎస్	ఎంజీబీఎస్	11కి.మీ
నాగోల్	రాయదుర్గ్	29కి.మీ

మొత్తం 69కి.మీ ..60 స్టేషన్లు.. (-)
మొత్తం ఫేజ్‌ల వారీగా మెట్రో కిలోమీటర్లు..
69(ఫే-1)+67.5(ఫే-2)+142(ఫే-3(ఏ)+136(ఫే-3బి) = 415 కి.మీ... 186 మెట్రో స్టేషన్లు..

ఓయూలో పెంచిన పీజీ, పీహెచ్‌డీ ఫీజులను తగ్గించాలి

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పరిధిలో పీజీ, పీహెచ్‌డీ కోర్సు ఫీజులను రూ.నాలుగు వేల నుంచి రూ.14 వేలకు పెంచడాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. ఇంజినీరింగ్ పీహెచ్‌డీ కోర్సులకు రూ.రెండు వేల నుంచి రూ.20 వేలకు, మరికొన్ని కోర్సులకు రూ.25 వేలు పెంచడం సరైంది కాదని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంచిన ఫీజులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు ఫీజులు కడితే తప్ప పీజీ, పీహెచ్‌డీ విద్యను చదివే పరిస్థితి లేదని తెలిపారు. ఈ ఫీజుల పెరుగుదలకు ఎలాంటి శాస్త్రీయత లేదని విమర్శించారు. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓయూ నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకులతో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పరిశోధన చేయడానికి అవకాశం కల్పించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రయివేటు రీసెర్చ్ సెంటర్లను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

4న ఇందిరాపార్క్ వద్ద కార్మిక గర్జన : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కార్మిక గర్జన నిర్వహిస్తున్నది. సోమవారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం పాల్గొనాలని ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, కార్యదర్శి వి ప్రవీణ్ పిలుపునిచ్చారు. కనీస వేతనాలు జీవోలను విడుదల చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలనీ, ఆటో కార్మికులకి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలనీ, మీటర్ చార్జీలను పెంచాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలను చెల్లించాలనీ, భవన నిర్మాణ కార్మికులకు వివిధ ప్రయోజనాలను ఇప్పటి ధరలకనుగుణంగా ప్యాకేజీలను పెంచాలని చెప్పారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ళు, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు చెల్లించే వేతనాల్లో బేసిక్‌పేని నిర్ణయించి ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు పీఆర్సీని అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. కార్మిక ప్రయోజనాలను రక్షించని ఈ ప్రభుత్వాలని కార్మికులు తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ ఎల్పీ నేతగా రఘునందన్‌రావు?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ ఎల్పీ నేతగా రఘునందన్‌రావును ఆ పార్టీ నియమించబోతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కిషన్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటి వరకూ బీజేపీఎల్పీ నేతగా ఉన్న రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలోనే రఘునందన్‌రావును నియమించబోతున్నారనీ, అధికారికంగా బుధవారం శాసనసభ కార్యదర్శికి లేఖను అందించనున్నారని తెలిసింది.

తల్లి పాలివ్వడం బిడ్డ ఆరోగ్యానికే కాదు ఆమె ఆరోగ్యానికి ముఖ్యమే :

• మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శిశువుల ఆరోగ్య సంరక్షణలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తల్లిపాల ప్రాధాన్యం గురించి వివరించే లోగోను సచివాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిపాలిస్తే బిడ్డ ఆరోగ్యంతో పాటు ఆ తల్లి ఆరోగ్యానికి కూడా మంచిదని సూచించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్ష గణాంకాల ప్రకారం శిశువులకు తల్లి పాలు అందించడంలో దేశ సగటు 63 శాతం ఉంటే తెలంగాణ మాత్రం 68 శాతంతో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. పాలిచ్చే తల్లులకు భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్ సి ఓఓ విశ్వనాథ్ స్వరూప్ ,ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సెక్రెటరీ రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక సమర్పణ

• ఓబీసీల ఉప వర్గీకరణపై మోడీ ప్రభుత్వం ముందుకు వెళుతుందా?

న్యూఢిల్లీ : ఓబీసీల ఉప వర్గీకరణ అంశంపై నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ తన నివేదికను కేంద్రానికి సమర్పించింది. దీంతో ఓబీసీల ఉప వర్గీకరణ అంశం ఇప్పుడు మోడీ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది. ప్రస్తుతం ఉన్న 27 శాతం రిజర్వేషన్లను ఓబీసీ లోని వివిధ కులాలకు పంచే విషయంపై 2017లో జస్టిస్ రోహిణి కమిషన్‌ను మోడీ ప్రభుత్వం నియమించింది. ప్రారంభంలో 12 వారాల్లో నివేదికను సమర్పించాలని కమిషన్‌ను ఆదేశించినా.. తరువాత 14 సార్లు గడువును పొడిగించారు. దీంతో నియమించిన ఆరేండ్ల తరువాత ఎట్టకేలకు కమిషన్ తన నివేదికను సమర్పించింది. ఈ ఏడాది జులై 31తో పదవీకాలం ముగియడంతో సోమవారం కమిషన్ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. ఓబీసీ కులాల మధ్య రిజర్వేషన్‌ను విభజించే చర్య వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా.. రాజకీయంగానూ ప్రభావం చూపుతుంది. కాబట్టే ఈ విషయాన్ని మోడీ ప్రభుత్వం ఇంతకాలం సాగదీసుకుంటూ వచ్చింది. అయితే కమిషన్ తన నివేదికను సమర్పించడంతో ఓబీసీ ల సబ్ కోటా విషయం ఇప్పుడు మోడీ ప్రభుత్వం వద్దకు చేరింది. మరోవైపు.. దేశవ్యాప్తంగా కుల ఆధారిత జనాభా గణన నిర్వహించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న ప్రస్తుత సమయంలో జస్టిస్ రోహిణి కమిషన్ తన నివేదికను సమర్పించడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. కుల గణనకు బీజేపీకి వ్యతిరేకంగా ఉంది. అయితే అనేక పార్టీలు, సంఘాలు కుల గణన కోసం డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి నేపథ్యంలో ఓబీసీల సబ్ కోటాలపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటోందని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

1.5 డిగ్రీల సెల్సియస్ ముప్పు గురించి అతిగా ప్రచారం వద్దు

• ఐరాస ఐపీసీసీ నూతన చీఫ్

వాషింగ్టన్ : 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ముప్పు గురించి అతిగా ప్రచారం చేయవద్దని ఐక్యరాజ్య సమితి యొక్క ఇంటర్‌గవర్నమెంటల్ ప్యానల్ ఆన్ క్లైమేట్ చేంజ్ (ఐపీసీసీ) నూతన చీఫ్ జీమ్ స్కీయా తెలిపారు. ఐపీసీసీ చీఫ్‌గా బాధ్యతల స్వీకరించిన వెంటనే మీడియాతో స్కీయా మాట్లాడారు. 1.5 డిగ్రీల సెల్సియస్ ముప్పు గురించి అతిగా ప్రచారం చేయడం వలన గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతకు పరిమితం చేయాలనే అంతర్జాతీయ సమాజం యొక్క లక్ష్యానికి ఎక్కువ విలువ లేకుండా పోతుందని అన్నారు. అలాగే గ్లోబల్ ఉష్ణోగ్రతలు ఈ స్థాయిలో పెరిగితే 'మనం (ప్రజలు) నిరాశ చెందకూడదు. దిగ్భ్రాంతి చెందకూడదు' అని అన్నారు. 'మనమందరం అంతరించిపోతున్నాము అనే సందేశాన్ని నిరంతం ప్రచారం చేస్తుంటే అది ప్రజలను స్థంభింపచేస్తుంది. వాతావరణ మార్పులపై పట్టు పొందడానికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ప్రజలను అడ్డుకుంటుంది' అని అన్నారు. అలాగే 1.5 డిగ్రీల సెల్సియస్ కంటే ఉష్ణోగ్రతలు పెరిగితే ప్రపంచం అంతం కాదని, అయితే ఇది మరింత ప్రమాదకరమైన ప్రపంచం అవుతుందని అన్నారు. స్కాట్లాండ్‌కు చెందిన 69 ఏండ్ల స్కీయా ఐపీసీసీ కొత్త చీఫ్‌గా నియమితులయ్యారు.

బస్‌భవన్ వద్ద ఈయూ విజయోత్సవాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ టీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి బస్‌భవన్ వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బాబు, కే రాజిరెడ్డి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపులో ఉన్నప్పుడే ఆనాటి రవాణా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి కమిటీ వేయించి హర్యానా, పంజాబ్ చండీఘర్‌లలో పర్యటించి వచ్చామన్నారు. ఆ తర్వాత రాష్ట్రాలు విడిపోవడంతో ఆర్టీసీలు విడిపోయాయనీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం విలీనం జరిగిందని వివరించారు. 2019 సమ్మె సందర్భంగా ఇదే తమ ప్రధాన డిమాండ్‌గా ఆందోళన చేశామని గుర్తుచేశారు. ఆ రోజు వ్యతిరేకించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఇప్పుడు విలీనం చేయడాన్ని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మిగిలిన డిమాండ్లూ పరిష్కరించాలి

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ఇతర డిమాండ్లను కూడా సత్వరం పరిష్కరించాలని టీఎస్ఆర్టీసీ మెజారిటీ యూనియన్ల జేఏసీ చైర్మెన్ ఈ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ కే హన్మంతు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారంనాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వారు మాట్లాడారు. ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. విలీన విధివిధానాలను ముందే తెలపాలనీ, పెండింగ్ పీఆర్సీలు, ఇతర బకాయిలు ఇవ్వాలనీ, పీఎఫ్, ఎస్‌బీటీ, సీసీఎస్ నిధులు ఇవ్వాలని కోరారు. రిటైరైన ఉద్యోగులకు అన్ని బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

మంచిరేవుల భూములు ప్రభుత్వానికే చెందుతాయి

• ఈ భూములు విషయంలో కింది కోర్టు జోక్యం చేసుకోవడానికి లేదు : సుప్రీం కోర్టు తీర్పు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మంచిరేవుల్లో ఆక్రమణకు గురైన భూములు అన్నీ ప్రభుత్వానికే చెందుతాయని, గ్రేహౌండ్స్‌కు సంబంధించినవిగా అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. మంచిరేవుల వద్ద ఉన్న 143 ఎకరాల భూ వివాదానికి తెరదించుతూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తల ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. 1993లో మంచిరేవులలో 143 ఎకరాల భూమిని ప్రయివేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. అసైన్డ్ భూములు ఆక్రమించుకోవడంపై ప్రయివేటు వ్యక్తులకు అప్పటి ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ భూములు ప్రయివేటు వ్యక్తులకే చెందుతాయని అప్పటి హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును 2021లో డివిజన్ బెంచ్‌లో ప్రభుత్వం సవాలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను అనుమతించి... సింగిల్ జడ్జి తీర్పును తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ పక్కన పెట్టేసింది. దీంతో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టులో ఆక్రమణ దారులు సవాలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరుగగా.. ఆక్రమణ దారులు దాఖలు చేసిన పిటిషన్‌లు కొట్టివేస్తూ సుప్రీం ధర్మాసనం తీర్పును వెల్లడించింది. ఇకపై ఈ భూముల విషయంలో క్రింది స్థాయి కోర్టులు, హైకోర్టులు ఎలాంటి జోక్యం చేసుకునే అధికారం లేదని తీర్పులో స్పష్టం చేసింది. ఇప్పుడు తాము ఇచ్చిన ఆదేశాలే ఫైనల్ అని, ఇకపై ఎలాంటి జోక్యాలు అనుమతించేది లేదని తేల్చిచెప్పింది. పోలీసు విభాగంలోని గ్రేహౌండ్స్‌కు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు సరైనవే అని, అవి చట్టబద్ధమైనవని ధర్మాసనం తీర్పులో స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాది శ్రీహర్ష తుది వాదనలు వినిపించారు.

కాంగ్రెస్ లీడర్లు విహార యాత్రలు, హనీ మూన్‌లకు వెళ్తారు

• రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎంపీల కౌంటర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఉంటే కాంగ్రెస్ నాయకులు విహార యాత్రలు, హనీ మూన్ లకు వెళ్తారని బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. కానీ కేసీఆర్ రైతుల కోసం, ప్రజల కోసం మహారాష్ట్ర వెళ్లారని రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నాడిక్కడ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ క్యాబినెట్ నిర్ణయాలు చూసి కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. కాంగ్రెస్ నేతలు నరరూప హంతకులని తీవ్ర విమర్శలు చేసారు. కాంగ్రెస్ ఉంటే ప్రజలు మేలు కంటే నష్టం ఎక్కువన్నారు. దేశం మొత్తంలో తెలంగాణ ను భేష్ అంటున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావు అన్నారు. కానీ కొందరు అనరాని మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. కొన్ని గ్రామాల్లో 25 ఏండ్లుగా పడని వర్షాలు పడ్డాయని, వరద ప్రాంతాల్లో ప్రభుత్వం పనిచేసిందన్నారు. అలాగే కేంద్ర బృందం తెలంగాణలో పర్యటిస్తోందని, వరద నష్టం అంచనా వేస్తుందని చెప్పారు. కానీ ప్రతిపక్షాలు ఇష్టారాజ్యంగా మాట్లాడడం సరికాదన్నారు. ఎడారిలా ఉన్న తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేశారని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీలకు బుద్ధి చెప్పాలని రైతులను కోరారు. కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీలు వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల గురించి కాంగ్రెస్ ఎంపీలు ఒక్క సారైనా నోరు విప్పారా అని ప్రశ్నించారు. దేశ ప్రజల ను కాపాడుకోడానికే బీఆర్ఎస్ పెట్టినట్టు చెప్పారు.

రైతులపై ఇప్పుడు ప్రేమ పుట్టిందా...?: రంజిత్ రెడ్డి

రైతులపై రేవంత్ కి ఇప్పుడు ప్రేమ పుట్టుకొచ్చిందా? అని ఎంపీ రంజిత్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం మహారాష్ట్రకు వెళ్తే రేవంత్‌కు వచ్చిన బాధేంటన్నారు.

సహాయం అందని వారు ఫోన్ చేస్తే సహాయం అందిస్తామన్నారు. ఒక్క హన్మకొండ జిల్లాకు తప్ప అన్ని జిల్లాలకు పరిహారం ఇచ్చామన్నారు. అమెరికా వాళ్ళ పైసలు కనబడగానే మూడు గంటలు కరెంటు ఇస్తామంటూ రేవంత్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని విమర్శించారు. కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను షరతులు లేకుండా నెరవేర్చడం లేదన్నారు. వాళ్ళు వచ్చి ఇక్కడ అమలు చేస్తానంటే ఎవరు నమ్మరన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమం తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.

గోదావరి వరదలు గతంలో కంటే ఎక్కువ వచ్చాయని, అయితే వరద నష్టం వాటిల్లకుండా ముఖ్యమంత్రి వ్యవహరించారని ఎంపీ వద్ది రాజు రవిచంద్ర తెలిపారు. కేసీఆర్ మహారాష్ట్ర పర్యటన గతంలోనే నిర్ణయించిన ప్రోగ్రాం అన్నారు. కేవలం మహారాష్ట్ర కాదు, దేశవ్యాప్తంగా కేసీఆర్ పర్యటిస్తారని చెప్పారు.

'లోకమాన్య తిలక్' అవార్డు స్వీకరించిన ప్రధాని, పవార్

పుణె : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం' అందుకున్నారు. 'ది తిలక్ స్మారక్ మందిర్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మోడీ.. ఇవి తనకు గుర్తుండిపోయే క్షణాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ప్రధాని మోడీని ఆప్యాయంగా పలకరించారు. విపక్షాల కూటమి మూడో విడత సమావేశం త్వరలో మహారాష్ట్రలో జరగనున్న నేపథ్యంలో ఆ కూటమి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. ప్రధాని మోడీతో పవార్ వేదికను పంచుకోవడం గమనార్హం. విపక్షాలన్నీ ఏకమై బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సమయంలోనే ప్రధాని మోడీతో పవార్ వేదిక పంచుకోవడం మంచి పరిణామం కాదని 'ఇండియా' కూటమి సభ్యులు పేర్కొన్నారు. ఆ కార్యక్రమానికి వెళ్లొద్దని చెప్పడానికి ప్రయత్నించిన కొందరు ఎంపీలనూ పవార్ కలవకపోవడం గమనార్హం. మణిపూర్ సమస్య సహా అనేక విషయాల్లో పాలక, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న తరుణంలో తాజా పరిణామం కీలకంగా మారింది. బిజెపి పట్ల అత్యంత కఠినంగా ఉండాల్సిన శరద్ పవార్.. ఏకంగా మోడీ పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్లడం, ఆయనతో సన్నిహితంగా మెలగడం విపక్షాలకు మింగుడుపడటం లేదు. దీన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) సభ్యులు.. మోడీ సందర్శించిన దగడూసేఠ్ గణేష్ ఆలయానికి కొంత దూరంలో నిరసన వ్యక్తం చేశారు. లోకమాన్య తిలక్ జాతీయ అవార్డును 1983లో ఏర్పాటు చేయగా.. ఏటా ఆగస్టు 1న దీన్ని ప్రదానం చేస్తున్నారు. మోడీ నాయకత్వ పటిమకు, పౌరుల్లో దేశభక్తిని పెంపొందించినందుకు గానూ మోడీకి ఈ ఏడాది పురస్కారాన్ని ఇచ్చినట్లు ట్రస్ట్ నిర్వాహకులు వెల్లడించారు.

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు కేంద్ర మంత్రి తీర్మానం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ అదనపు పెంపు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్‌లో తీర్మానం ప్రవేశపెట్టింది. ఉభయ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తరపున, సహాయ మంత్రి పంకజ్ చౌదరి తీర్మానం ప్రవేశపెట్టారు. పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ అదనపు పెంపుకు 2022 జులై 12న, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ అదనపు పెంపుకు 2022 జూన్ 30న చేసిన సవరణలకు సంబంధించి 2023 జులై 31న గెజిట్ ఇచ్చినట్టు తెలిపారు.

భారతి సిమెంట్ బ్యాంకు గ్యారెంటీలు తిరిగి ఇచ్చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారతి సిమెంట్స్‌కు సంబంధించి బ్యాంకు గ్యారెంటీలు వెంటనే తిరిగి ఇచ్చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలు సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వి రాజు హాజరు కాగా... భారతి సిమెంట్స్‌కు సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉపసంహరించుకున్నారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మరోసారి ఈ విషయాన్ని సరిచూసుకోవాల్సి ఉందని రాజు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలు ధర్మాసనం గుర్తు చేసింది. ఎఫ్‌డీలు ఎన్‌క్యాష్ చేసుకున్నారని భారతి సిమెంట్స్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు.

వరద సాయం కింద నెల వేతనం విరాళమిస్తాం

• మోరంచపల్లి మునిగినా పట్టదా : బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోరంచపల్లి పూర్తిగా వరదలో మునిగిపోయినా, తిండికీ అక్కడ ప్రజలు అలమటిస్తున్నా సీఎం కేసీఆర్‌కు పట్టదా? అని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకుండా మహారాష్ట్రకు వెళ్లడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. బీజేపీకి చెందిన ముగ్గురం ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీ నెల వేతనాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని, చెక్కును అందజేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ముందుకు రావాలని కోరారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిదేండ్లలో పాత బస్తీలో 5.5 కిలోమీటర్ల మెట్రో రైలు లైన్ వేయలేనివారు..ఇప్పుడు కొత్తగా 270 కిలోమీటర్ల దూరం మెట్రో రైలు వేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే ఆ ప్రకటన అని విమర్శించారు. రూ.600 కోట్లతో కడెం ప్రాజెక్టు రిపేర్లు చేయాలని పాండ్య కమిటీ సూచించిందనీ, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును క్యాబినెట్ ఆమోదించలేదని విమర్శించారు. కడెం ప్రాజెక్టు రిపేర్లకు 70 శాతం నిధులు ఇస్తామని కేంద్రం చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో విపత్తు నిర్వహణ కమిటీ ఉందా? అని ప్రశ్నించారు. రాజకీయ విపత్తు నిర్వహణ మీద ఉన్న శ్రద్ధ ప్రకృతి విపత్తు మీద కేసీఆర్ మీద లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఒకే నెలలో అన్ని రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం సరిగాదనీ, పరీక్ష తేదీలను మార్చాలని కోరారు. ఆర్టీసీ భూములను అమ్ముకునేందుకు ప్రభుత్వంలో విలీనం చేశారని ఆరోపించారు. అన్న కొడుకుకు ప్రమోషన్ కోసమే కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లారని విమర్శించారు. మునుగోడుపై ఉన్న శ్రద్ధ, మహారాష్ట్ర మీద ఉన్న ఆసక్తి... మోరంచపల్లి మీద ఎందుకు లేదు లేదని నిలదీశారు.

'ఫర్నిచర్‌కు రూ.7 కోట్లా 75 లక్షల నిధులు మంజూరు'



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్ కోసం రూ.7కోట్లా 75 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సకల హంగులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఎంపిక కానీ పాఠశాలల్లో మరమ్మతులకు ఇప్పటికే రూ.9 కోట్లా 13 లక్షల పైచిలుకు నిధులతో పనులు జరుగుతున్నాయని అన్నారు. చిన్న చిన్న మరమ్మతులు, ఫర్నిచర్ తో సహా మన ఊరు-మన బడిలో భాగంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజల భాగస్వామ్యం, సహాయం అవసరం'



నవతెలంగాణ- సంతోష్ నగర్

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం, సహాయ సహకారాలు అవసరం అని సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.శివ చంద్ర అన్నారు. ఈ మేరకు మంగళవారం సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్‌లోని నాయకులు, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచి మనసు లేకపోవడమే వైకల్యం

- సీనియర్ జడ్జి రాధికా జైశ్వాల్



నవతెలంగాణ - ధూల్ పేట్

మంచి మనసు లేకపోవడమే వైకల్యం అని నాంపల్లి మెట్రో పొలిటన్ క్రిమినల్ కోర్టు సీనియర్ జడ్జి రాధికా జైశ్వాల్ అన్నారు. చాదర్ ఘాట్‌లోని ఐఐసీడీ అంధ, బధిరుల పాఠశాలను ఆమె మంగళవారం సందర్శించారు. తర్వాత వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైకల్యం మనసుకే కానీ శరీరానికి కాదన్నారు. మూగ, చెవిటి, అంధ పిల్లల కోసం పాఠశాలను నిర్వహిస్తున్న ఐఐసీడీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీడీ సెక్రటరీ నవీదుర్రహ్మాన్, ఫారూఖ్ హుసేన్, టీచర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతోష్ నగర్, లలితా బాగ్, ఈదీ బజార్, గౌలిపురా, తలాపకట్ట, కుర్మగూడ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రైనేజీ, మంచినీటి సరఫరా, రోడ్డు రవాణా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. వర్షాకాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలంకలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్



నవతెలంగాణ- నాగోల్

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో మంగళవారం శ్రీలంక దేశంలో సీతమ్మ వాటిక(అశోక వానప్రగానం)లో 150 మంది ఐవీఎఫ్ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీలంకలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి కోడిపాక నారాయణ, ఉప్పల స్వప్న, మహిళా విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల ప్రభాకర్, మణిమాల, భువనేశ్వరి, శాంతి, శైలజ, జ్యోతి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ నాగమణి, గజ్వేల్ మున్సిపల్ కౌన్సలర్ నంగునూర్ సత్యనారాయణ, కోటగిరి దైవదినం, ఓరగంటి పరమేశ్వర్, రాము, నాగరాజు, తోట భిక్షపతి, శివశంకర్, రమేష్, బిజ్జాల శ్రీనివాస్, టి.వీరన్న, ఏ.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట్ నూతన సీఐగా శ్రీనివాస్



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా మంగళవారం జి.శ్రీనివాస్ నియమితులయ్యారు. నగర స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) నుండి జి.శ్రీనివాస్ బదిలీపై మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చారు. మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కె.శ్రీనివాస్‌ను సర్వీ సరెండర్ టూ ఐజీపీ ఎంజడ్ -2కు బదిలీ చే శారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరి రక్షణే పోలీసుల కర్తవ్యం అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ..వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

'నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ పనులు'

నవతెలంగాణ -నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద చేపట్టిన నూతన డ్రైన్ నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, దీంతో ప్రజాధనం వృథా అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డి అన్నారం, నాగోలు డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ముంపు ప్రాంతాలను, ఆయా డివిజన్‌లో ఎస్ఎన్‌డీపీ కింద చేపట్టిన డ్రైన్ నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైన్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఆరు మాసాలలోనే పూర్తి చేస్తామని ఆర్భాటంగా పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సంవత్సరం గడిచిపోతున్నా నేటికి అవి అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ రవీందర్ గౌడ్, నాగోల్, గడ్డి అన్నారం, కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయకుల సురేందర్ యాదవ్, డప్పు రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేత

నవతెలంగాణ -సంతోష్ నగర్

మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పి.రవీంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మలక్‌పేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ప్రవీణ్ కుమార్‌ను ట్రాఫిక్ అడ్మిన్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు నూతన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రవీణ్ కుమార్, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి, అభినందించారు.

బాలుడిని పరామర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి బృందావనం మెడోస్ కాలనీలోని సులివెరు జీవి తేజ అనే బాలుడు..ఆ కాలనీలో తీసిన సెప్టిక్ ట్యాంక్ గుంతలో పడిపోయాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాలనీవాసుల ద్వారా ఈ విషయాన్ని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలుసుకున్నారు. ఈ మేరకు ప్రగ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బాలుని మంగళవారం పరామర్శించారు. తర్వాత అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివశంకర్, జగన్మోహన్ చారి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి పారిశుద్ధ కార్మికులు కృషి చేయాలి



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కార్పొరేటర్..పారిశుభ్రతపై జీహెచ్ఎంసీ ఏహెచ్ఎంఒ నీలిమతో కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పారిశుభ్రత సరిగా ఉండడం లేదని, చెత్త కుప్పలు, మట్టి కుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోయి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు ఎస్ఎఫ్ఏలు డివిజన్‌లో తిరుగుతూ చెత, మట్టి కుప్పలను తొలగిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామచందర్, ఎస్ఎఫ్ఏ పురుషోత్తం, బాలకృష్ణ, మై రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు స్వయం కృషితో ఎదగాలి

- డీజీపీ అంజనీ కుమార్ ఐపీఎస్
- మీర్ పేట్‌లో 'వికల్ప్' కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మీర్ పేట్

ట్రాన్స్ జెండర్లు స్వయం కృషితో ఎదగాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజన్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యల పరిష్కారం, ఉపాధి కల్పన కోసం రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో మంగళవారం 'ప్రజ్వల' సంస్థ సహకారంతో ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్ 'వికల్ప్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేర రహిత సమాజ నిర్మాణంలో కీలకమైన కార్యక్రమాలలో భాగంగా ఇలాంటి గొప్ప కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రజ్వల సంస్థ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. 'వికల్ప్' కేంద్రం ద్వారా ట్రాన్స్ జెండర్లకు తగిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్ ఐపీఎస్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు కూడా మన సమాజంలో భాగమని..అందరూ వారికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. 'వికల్ప్' కేంద్రం ద్వారా ట్రాన్స్ జెండర్ల సమస్యలకు అవసరమైన కౌన్సెలింగ్ అందిస్తామని తెలిపారు. అంతేకాదు వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు తగిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 'వికల్ప్' ఏర్పాటు ద్వారా సమాజంలో నేర శాతం కూడా తగ్గుతుందన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీత కృష్ణన్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీకి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే విశిష్టమైన, వినూత్నమైన 'వికల్ప్' కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి రాచకొండ పోలీస్ కమిషనరేట్‌తో భాగం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్లు సమాజంలో భాగమని.. ధైర్యంగా తలెత్తుకుని నిలబడాలని సూచించారు. 'వికల్ప్' కేంద్ర ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన డీజీపీ, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ వి. సత్యనారాయణ ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ ఐపీఎస్, రాచకొండ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్-2

డిపోలో ఉచితంగా బస్‌పాస్



నవతెలంగాణ-హయత్ నగర్

సాయి సంజీవని హాస్పిటల్ సౌజన్యంతో వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు హయత్ నగర్-2 డిపో ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు తెలిపారు. సాయి సంజీవని యాజమాన్యం తరపున డాక్టర్ అంజయ్య సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, అనిల్, హైమ, అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం



నవతెలంగాణ - నాగోల్

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మూసీనది ఒడ్డున సుమారు 30 ఏండ్ల వయసుగల మహిళా మృతదేహాన్ని ఆ ప్రాం తంలో పని చేస్తున్న నవీన్ కుమార్ గుర్తించాడు. వెంటనే ఆ సమాచారాన్ని పోలీ సులకు చేరవేశాడు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహా న్ని పరిశీలించారు. మృతురాలు కుడి చేతిపై టాటు, పూల రంగు చీరలో ఉన్న ట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా దర్శకుడు బాబీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం దర్శకుడు బాబీ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ భావోద్వేగాలను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి ప్రేక్షకు లను మెప్పించే విధంగా దర్శకుడు బాబీ మంచి సినిమాలను తీశారని కొనియాడారు. ప్రశాంత్, ప్రకాష్, చైతన్య, నితిన్, మోహంతు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వారు సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మాదాపూర్ నుంచి ఐకియా వరకు జరిగింది. హాస్పిటల్ పిడియాట్రిక్ డిపార్టుమెంట్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి పెరిగే మాట్లాడుతూ ప్రసవం తర్వాత తల్లుల్లో పోస్ట్ పార్టమ్ డిప్రెషన్ సమస్య వచ్చే రిస్క్ ఉందన్నారు. దాదాపు 15 శాతం మంది తల్లులు ఈ రిస్క్ బారిన పడతారని తెలిపారు. ఎవరైతే బ్రెస్ట్ ఫీడింగ్ చేస్తారో వారిలో బ్రెస్ట్ ఫీడింగ్ చేయనివారితో పోల్చితే ఈ రిస్క్ తక్కువ అన్నారు. బ్రెస్ట్ మిల్క్ నుంచి పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. బ్రెస్ట్ మిల్క్ శిశువుకు సులభంగా జీర్ణమవుతుంది కూడా అనీ, అయితే బ్రెస్ట్ ఫీడింగ్ రేట్ తక్కువగా ఉందన్నది మాత్రం వాస్తవం అన్నారు. కొంతమంది ఆరోగ్య సమస్యల వల్ల బ్రెస్ట్ ఫీడింగ్ చేయలేకపోతుంటే.. మరికొంతమంది బ్రెస్ట్ ఫీడింగ్ పట్ల ఆసక్తి చూపించడం లేదన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశువుకు కనీసం ఆరు నెలల వరకు బ్రెస్ట్ ఫీడింగ్ తప్పనిసరి అని, ఏడాదిపాటు బ్రెస్ట్ ఫీడింగ్‌ను కంటిన్యూ చేయగలిగితే మరీ మంచిదన్నారు. పాపాయికి మొదటి ఆరు నెలల్లో అవసరమయ్యే పోషకాలన్నీ సరైన మోతాదులో బ్రెస్ట్ మిల్క్ నుంచి సంపూర్ణం గా అందుతాయని చెప్పారు. నిజానికి, పాపాయి న్యూట్రిషనల్ రిక్వయిర్మెంట్స్‌కు అనుగుణంగా బ్రెస్ట్ మిల్క్‌లోని న్యూట్రిషనల్ ఎలిమెంట్స్ కూడా మారుతాయని తెలిపారు. బ్రెస్ట్ మిల్క్‌లో యాంటీ బాడీస్ పుష్కలంగా లభిస్తాయనీ చెప్పారు. సాధ్యమైనంత వరకూ తల్లి స్ట్రిక్ట్ హైజీన్‌ను పాటించాలన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ అందిన శిశువుల్లో మిడిల్ ఇయర్ ఇన్ఫెక్షన్స్ రిస్క్, రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ రిస్క్, జలుబు, గట్ ఇన్ఫెక్షన్స్, ఇంటస్టినల్ ఇష్యూ డేమేజ్, అలర్జీలు, డయాబెటిస్, చైల్డ్ హుడ్ ల్యుకేమియా వంటి రిస్కులు, పిల్లల్లో ఊబకాయం రిస్క్ తగ్గుతుందన్నారు. గట్ బాక్టీరియా ఉంటుందని, ఇది ఫ్యాట్ స్టోరేజ్‌పై ప్రభావం చూపిస్తుందన్నారు. తల్లిపాలు తాగే శిశువుల్లో బ్రెయిన్ డెవెలప్మెంట్ కూడా ఆరోగ్యకరంగా ఉంటుందని చెప్పారు. బ్రెస్ట్ ఫీడింగ్ అందిన పిల్లల్లో ఇంటెలిజెంట్ స్కోర్స్, ప్రవర్తనాపరంగా, లెర్నింగ్ పరంగా రిస్కులు తక్కువ అన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ తల్లి బరువు తగ్గేందుకు సపోర్ట్ చేస్తుందన్నారు. పాలిచ్చే తల్లుల్లో క్యాన్సర్ రిస్క్‌తో పాటు ఇతర వ్యాధుల బారిన పడే రిస్క్ తగ్గుతుందన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ కూడా తగ్గుతుందనీ, హార్ట్ డిసీజ్‌తో పాటు ఇతర హెల్త్ ప్రాబ్లెమ్స్‌కు గురయ్యే సమస్య కూడా తగ్గుతుందన్నారు. తల్లికి అలాగే శిశువుకు మధ్య బాండింగ్ పెరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్ డిపార్టుమెంట్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, అతని సహచరులు డాక్టర్ వంశీ, డాక్టర్ నవిత, డాక్టర్ సంజయ్, సెంటర్ హెడ్ అనిల్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ సంగీత పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా నూతన న్యాయమూర్తికి స్వాగతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా కోర్టుల ప్రధాన న్యాయమూర్తి సీఎస్కే భూపతి పదవీ విరమణ, ఆత్మీయ వీడుకోలు, నూతన ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డికి ఘన స్వాగతం కార్యక్రమాన్ని ఒకే వేదికపై స్థానిక న్యాయవాదుల సంఘం అట్టహాసంగా మంగళవారం నిర్వహించింది. సంఘం అధ్యక్షుడు డి.కొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో భూపతి దంపతులను న్యాయవాదులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా భూపతి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో న్యాయమూర్తిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని పలు కోర్టులలో న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. మిగిలిన పనులను నూతనంగా వచ్చిన న్యాయమూర్తి పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన అందించిన న్యాయసేవలను పలువురు న్యాయవాదులు కొనియాడారు. అనంతరం నూతన న్యాయమూర్తి శశిధర్ రెడ్డికి అధ్యక్షుడు రవీందర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కోర్టుల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సైబరాబాద్ ఎంఎస్‌జె పట్టాభి రామారావు, సంఘం పూర్వ అధ్యక్షులు శ్రీనాథ్ గంగాపురం, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, సంయుక్త కార్యదర్శి రాంచందర్, మహిళా ప్రతినిధి జ్యోతి, పలువురు బార్ కౌన్సిల్ సభ్యులు పీజీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ సమావేశం



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో మంగళవారం వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (ఏసిబిపి) సమావేశం నిర్వహించినట్లు జీఎస్ఐ ప్రజా సంబంధాల అధికారి గంజి మల్లేష్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సిబిసి) ద్వారా వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (ఏసిబిపి) రూపకల్పన కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌చే గుర్తింపు పొందిన 10 శిక్షణా సంస్థలలో జీఎస్ఐ శిక్షణా సంస్థ ఒకటి అని తెలిపారు. ఈ సమావేశంలో జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్, జీఎస్ఐ సి.హెచ్. వెంకటేశ్వరరావు, అదనపు డైరెక్టర్ జనరల్, డాక్టర్ మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఆదిల్ జైనుల్బాయ్, చైర్మన్, సీబీసీ, జీఎస్ఐ సీనియర్ అధికారులు, సీబీసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : పెండెం కృష్ణ కుమార్



నవతెలంగాణ-చైతన్యపురి

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, ప్రముఖ కళాకారులు, సోషల్ వర్కర్ డాక్టర్ పెండెం కృష్ణకుమార్ కోరారు. మీర్ పేట నందు ఎమ్మెస్ రెడ్డి నేత్ర వైద్యశాల సిబ్బందికి 25 కేజీల లగేజ్ మోయగల క్లాస్ సంచులను మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో చేతి సంచులను తీసుకొని బజారుకెళ్లాలని సూచించారు. భవిష్యత్‌ను పొల్యూషన్ లేకుండా కాపాడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని మరవాలన్నారు. నీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్, మల్లికార్జున్, శ్యామ్ రావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

300 మందికి అల్పాహారం అందజేత



నవతెలంగాణ - చైతన్యపురి

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సత్యం ఆధ్వర్యంలో లియో కాచం తన్మయి జన్మదిన సందర్భంగా మీల్స్ ఆన్ బ్రేక్ ఫాస్ట్ బ్రేక్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సత్యం ఆధ్వర్యంలో ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేదలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. 300 మందికి అల్పాహార వితరణ, నిరుపేద విద్యార్థిని కుమారి వైష్ణవి ఠాకూర్ ఇంజనీరింగ్ చదువుల కోసం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ మందడి భరత్ రెడ్డి, లయన్ శర్మ, లయన్ రమేష్, లయన్ ఏక సాయి, లయన్ సాగర్, లయన్ లోకేష్, లయన్ శ్రీధర్, లయన్ వినయ్ బాబు, లయన్స్ క్లబ్ చైతన్యపురి సభ్యులు శివ, లియో సంతోష్, లియో శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైలు కనెక్టివిటీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

జనాభా పెరుగుదలకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రో రైల్ కనెక్టివిటీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని యాకత్‌పురా నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పార్టీ శ్రేణుల పారిశుధ్య మంగళవారం కార్మికులకు మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో మూడు ఐదు సంవత్సరాల మధ్య రూ.69 వేల కోట్ల నిధులతో కొత్త మెట్రో కారిడార్లను ఓఆర్ఆర్‌తో పాటు తుంకుంట నుండి జీఎస్ కండ్లకోయ ప్యాట్ని ఇస్నాపూర్ నుండి మియాపూర్ మియాపూర్ నుండి లకిడికాపూల్ ఎల్బీనగర్ నుండి పెద్ద అంబర్పేట్ ఉప్పల్ నుండి బీబీనగర్ తార్నాక నుండి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ కందుకూరు నుండి విమానాశ్రయం ఫార్మసిటీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో మీదగా శంషాబాద్‌కు 400 కిలోమీటర్లు విస్తరించి పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రయినేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ- సంతోష్ నగర్

బాక్స్ డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో చేపట్టిన ఎస్ఎన్ డీపీ నాలా బాక్స్ డ్రైనేజీ పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : బీఆర్ఎస్ నేత సందీప్ గౌడ్



నవతెలంగాణ- మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకుడు సందీప్ గౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాల్టీ 17వ వార్డు చెందిన ప్రమీళకు రూ.60 వేలు, స్వప్నకు రూ.52 వేల500 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ యాదవ్, రవీందర్ గౌడ్, రమేష్, వరుణ్, పెంటయ్య పాల్గొన్నారు.

గుంతలుగా ఆర్అండ్‌బీ రోడ్డు.. ఇబ్బందుల్లో వాహనదారులు



నవతెలంగాణ-మేడ్చల్

ఇటీవల కురిసిన వర్షాలకు మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి మజీద్‌పూర్‌కు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి44 నుంచి రాజీవ్ రహదారిని కలుపుతూ బైపాస్‌గా ఈరోడ్డు ఉండడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలను కొనసాగిస్తాయి. వర్షాలకు కిష్టాపూర్, చెక్ పోస్ట్ పారిశ్రామిక వాడల వద్ద రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ ధరణధర్ రెడ్డిని వివరణ కోరగా బుధవారం గుంతలను పూడుస్తామన్నారు.

దశలవారీగా డివిజన్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- చిల్కానగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

దశలవారీగా డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. మంగళవారం చిల్కానగర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం రూ.11.7 లక్షలు, రూ.17 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థా పన చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. వర్షాలకు చిల్కానగర్‌లోని కాలనీలు



నీటమునిగి గాయని చెప్పారు. సీతారామకాలనీ, కల్యాణపురి, రాఘవేంద్ర నగర్, సాయిరాంనగర్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బంది పడ్డారని అన్నారు. ప్రజల ఇబ్బందులను ప్రణాళిక బద్ధంగా వాటర్ పైపులైన్ నిర్మించి పరిష్కరి స్తామని పేర్కొన్నారు. ఈ సారి వర్షాలు వస్తే నీరు సాఫీగా కాలువలోకి వెళ్తుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరా జ్, పల్లె నర్సింగరావు, కోకొండ జగన్, ఏదుల కొండల్ రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, రామానుజన్, పోచయ్య, అల్లిబిల్లి మహేందర్, ఎండీ షఫీ, బాలు, సుందర్, పాల్గొన్నారు.

సమస్యల పై పాదయాత్ర

నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. పాదయాత్ర మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఫేజ్-2 నుంచి ప్రారంభమైన వేంకటేశ్వర నగర్, హెచ్‌బీ కాలనీ ఫేజ్-1, తిరుమలానగర్, కృష్ణానగర్ కాలనీల ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వీధి దీపాల ఏర్పాటు, డ్రయినేజీ, మ్యాన్ హెూల్స్ ఏర్పాటు, ఆసరా పెన్షన్స్, ఖాళీ ప్లాట్లలో నిల్వ ఉన్న చెత్తను తరలించాలని ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణ చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య సంచార వాహనం ప్రారంభం

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి సహకారంతో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యం సంచార వాహనాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట కార్పొరేటర్స్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ డాక్టర్ నాగేశ్వరరావు, మదన్ మోహన్ రావు, మోహన్‌రెడ్డి, రాజేశ్వరరావు, స్వర్ణలత ,రాజా మహమ్మద్, ఐలయ్య, శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



మేనేజర్‌పై కార్పొరేటర్ అనుచిత వ్యాఖ్యలు

- నల్ల బ్యాడ్జీలతో జలమండలి ఇంజనీర్ల నిరసన
-బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి మేనేజర్‌పై ఓ కార్పొరేట్ అనుచిత వాఖ్యలకు వ్యతిరేకంగా జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు నిరసన తెలిపారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జలమండలి పరిధిలోని గౌలిగూడ సెక్షన్‌లో మేనేజర్‌గా విధులు నిర్వర్తించే సూర్య ప్రకాశ్‌పై పత్తర్‌ఘాట్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండించారు. జలమండలి ఇంజినీర్లు కొవిడ్, వరదల సమయాల్లోనూ ప్రజలకు నిర్విరామంగా సేవలందిస్తున్నారని తెలిపారు. అయినా కూడా ఇలా అసభ్య పదజాలంతో దూషించడం, దుర్భాషలాడటం సరికాదన్నారు. వెంటనే మేనేజర్ కు సదరు కార్పొరేటర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంతో పాటు మున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా జలమండలి ఎండీ దానకిశోర్‌ని బుధవారం కలిసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విన్నవించను న్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్య క్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ హరిశంకర్, జాయింట్ సెక్రటరీ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



ముంపు గ్రామాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-ఘట్కేసర్

ములుగు జిల్లాలోని వరద ముంపు గ్రామాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు, ఘట్కేసర్ కౌన్సిలర్ మేకల పద్మారావు తెలిపారు. నిత్య అవసర సరుకులను తరలించే వాహనాన్ని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరదలతో నిరాశ్రయులైన వారికి సహకరించే విధంగా ఆర్గనైజేషన్ కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు పిట్టల శ్రీశైలం, సామాజిక కార్యకర్త, చందుపట్ల జీవన్‌రెడ్డి, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, కంది ప్రేమ్ కుమార్, బురుగుల చంద్ర శేఖర్, అమేయ కృషి వికాస కేంద్రం ప్రతినిధి జిట్ట బాల్‌రెడ్డి, సభ్యులు వరికుప్పల లింగస్వామి, మేకల సురేష్, మధు, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఎన్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలి



- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కోరారు. మంగళవారం చెంగిచెర్ల డిపో మేనేజర్ కవితను కలిసి కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే 18ఎన్ ఆర్టీసీ బస్సును పునఃప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్‌కు విద్యార్థులు, దినసరి కూలీలు, ఉద్యోగులు, ఇతర పనుల కోసం నగరానికి నిత్యం అనేక మంది వచ్చి పోతుంటారని తెలిపారు. వారి సౌకర్యం ఆర్టీసీ బస్సును నడిపించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ త్వరలోనే ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో అనంత రామ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నేత హరికిషన్ సింగ్ సుర్జిత్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకులు మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సుర్జిత్ 15వ వర్ధంతి సభను ఎస్.వి భాస్కర్‌రావు భవన్, కమలానగర్ పార్టీ ఆఫీసులో గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర పోరాటంలో అతి పిన్న వయసులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. పంజాబ్ రైతులకు మద్దతుగా అనేక పోరాటాల నిర్వహించారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి నవరత్నాలుగా పేరుగాంచిన 9 మంది పొలిట్ బ్యూరో సభ్యులలో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. 1980 దశకంలో దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించి దేశానికి నూతన మార్గాన్ని చూపించారని చెప్పారు. బాల్యంలోనే బ్రిటిష్ జెండాను దింపి జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర పిపాసను చూపించారని చెప్పారు. దేశ సార్వభౌమత్వాన్ని, ఫెడరల్ రాజ్యాంగాన్ని నిలబెట్టడం కోసం అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. అనంతరం సభికులందరూ హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పూలను వేసి జోహార్లు ప్రకటించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఉన్నికృష్ణన్, వెంకన్న, రాజశేఖర్, లింగస్వామి, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ నవోదయ నగర్‌కు చెందిన దేవిక ఫలక్‌నూమ గురుకుల హాస్టల్‌లో 8వ తరగతి చదువుతుంది. ఆమె ఇటీవల నిమోనియా వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఈసీఐఎల్‌లోని జినియా ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, ఫలక్‌నూమ గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్ జయంతి, వైస్ ప్రిన్సిపాల్ సుమతీ, ఉపాధ్యాయురాలు శ్రీలత, మీర్ పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పరివీన్, నాయకురాలు భాగ్యమ్మ, లావణ్య,రమేశ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల కురిసిన వర్షాలకు చిన్న చర్లపల్లి రామాలయం వద్ద డ్రయినేజీ డ్యామేజ్ అయ్యింది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమస్యను పరిశీలించి అధికారులకు సమాచారం ఇచ్చింది. అధికారులు డ్రయినేజీకి మరమ్మత్తులు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. ఆమె వెంట జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, కాప్రా

ఆర్టీసీ కార్మికుల సంబురాలు

- ఉప్పల్ డిపో వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డీఎం

నవతెలంగాణ-బోడుప్పల్

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లభించే విధంగా సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, డిపో శ్రీనివాస్‌లతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ది గొప్ప మనసు, ఆర్టీసీ ఉద్యోగులకు పెద్ద కానుక అందించారని, టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో అందరి కోరిక నెరవేరిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 43వేల మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేషన్లను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్లో పడేస్తుంటే సీఎం కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. డిపో శ్రీనివాసులు మాట్లాడుతూ.."తెలంగాణ వస్తే మాకు, మా బిడ్డలకు భవిష్యత్తు ఉంటుందన్న ఆశతో ఉద్యమ బాట పట్టినం. రాష్ట్రం వచ్చేదాక బస్సు పయ్యా నైచలేగా.. అంటూ బస్సులన్నీ బంద్ పెట్టి కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి నం. తెలంగాణ బిడ్డల కష్టాలు తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వెంటనే ఆయనపై



బోడుప్పల్‌లో..

నమ్మకంతో ఉద్యోగాలు చేస్తూ వచ్చినం. మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌కు రుణపడి ఉంటాం" అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బచ్చరాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కొండె పోచయ్య,ఎంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జోగి రెడ్డి, పాండు యువ నాయకులు ప్రభు, వెల్ఫర్ బోర్డ్ మెంబర్ ఎమ్మెస్ నారాయణ, ఆర్ సుశీల్ కుమార్ ,ఎంఎఫ్ శ్రీనివాస్, రాములు, రేణుక, కండక్టర్లు డ్రైవర్లు, మెకానిక్‌లు ఉన్నారు.



మేడ్చల్‌లో..

మేడ్చల్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మేడ్చల్ :

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు, ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, డ్రైవర్లు, కండక్టర్స్ తదితరులున్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి'



నవతెలంగాణ- మేడ్చల్

విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జెడ్పీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ బాబూ యాదవ్ సూచించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం తన సొంత డబ్బుతో చేయించిన బస్ పాస్‌లను మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామరావు, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. పలు గ్రామాల నుంచి పూడూరు పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఈ బస్సుపాస్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు హన్మంత్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు శంకర్, నగేష్, బాబు, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

25వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్ నగర్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జామల్పూర్ నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ లోని 25వ డివిజన్‌లోని పాతబస్తీలో రూ.5 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాతనే జవహర్ నగర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే రూ.120కోట్లతో సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులు చివరి దశకు చేరాయన్నారు. మల్లారెడ్డి, కేటీఆర్‌ల సహకారంతో మరిన్ని నిధులు కేటాయించి కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు నర్సింహ, అశోక్ గౌడ్, నాగరాజు, శ్రీను, నర్సింగ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాగిజావ ఆరోగ్యానికి ఎంతో మేలు : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మన ఊరు..మన బడి కార్యక్రమంతో శిథిలావస్థకు చేరిన బడులు సైతం కార్పొరేట్ హంగులు సంతరించుకున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. గురుకులాల ఏర్పాటుతో విద్యా వ్యవస్థలోనే సమూల మార్పులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాంచందర్, ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య, నర్సింహ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అర్హులైన క్రిస్టియన్ యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకం కింద రాయితీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ ఖాసీం తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో జులై 31వ తేదీ నుంచి ఆగస్టు 14వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ క్రిస్టియన్ యువతీ, యువకులు https://tsobmms. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. యూనిట్‌కు రూ.లక్ష, సబ్సిడీ 100శాతం ఉంటుందని తెలిపారు. వయస్సు 21 ఏండ్ల నుంచి 55 ఏండ్ల మధ్య ఉండాలని తెలిపారు. స్థానిక తహశీల్దార్‌తో జారీ చేయబడిన బీసీ-సీ ధృవపత్రం లేదా చర్చి ద్వారా జారీ చేయబడిన బాప్టిసం సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సంవత్సర ఆదాయం గ్రామాలో రూ.లక్షా 50వేల లోపు, పట్టణాల్లో రూ.2 లక్షలలోపు ఉండాలని తెలిపా రు. ఆహార భద్రత కార్డు గల వారు అర్హులుగా పేర్కొన్నారు. రేషన్ కార్డులో ఉన్న చిరునామాను ప్రామాణికంగా తీసుకుంటా మనీ, కుటుంబంలో ఒక్కరు మాత్రమే అర్హులు అని తెలిపారు. మహిళలకు 33శాతం, వికలాంగులకు 5శాతం పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మేడ్చల్-మల్కాజిరి జిల్లా కార్యాలయం లో లేదా 040-23391067నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. ప్రారంభానికి ఏర్పాట్లు చేయండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవనానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లపై పరిశీలన కోసం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు. ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి తగు ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన నాగారం మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన విజయేందర్‌రెడ్డిని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పులబొకే ను అందజేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. రాంపల్లిలో డీఆర్సీ సెంటర్ ల్యాండ్, మైనార్టీ ల్యాండ్ విషయాన్ని అడినల్ కలెక్టరేట్‌తో చర్చించారు. అందుకు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫార్వర్డ్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్ ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనుగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు అన్నంరాజు, సురేష్ పాల్గొన్నారు .

నవతెలంగాణ
కూకట్‌పల్లి-మల్కాజిగిరి
బుధవారం । 02 ఆగష్టు । 2023

రేపు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 3వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీటీ ఫైబర్‌నెట్ కంపెనీ వారు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, బోరబండ, టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ స్ప్లైజర్ పోస్టులకు జాబ్ మేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ అర్హత ఉండాలని తెలిపారు. వేతనం నెలకు రూ.8వేల నుంచి రూ.13వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఎఎఎ.అఆఎ.స్రశీఐ.ఆఅ జూశీఙ్ఖశ్రీ లో రిజిస్టర్ చేసుకుని హాజరు కావాలని కోరారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూ జరుగనున్నట్టు తెలిపారు. మిగతా వివరాల కోసం 9866465024ను సంప్రదించాలని కోరారు.

బతుకమ్మ కుంటతూము పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-నేరేడ్ మెట్



సఫిల్ గూడ మిని టాంక్ బండ్, బతుకమ్మ కుంట తూమును మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పరిశీలించారు. ఈ తూము నుండి శారద నగర్‌లోకి నీళ్ల సీపేజ్ అవుతోందనని కాలనీ వాసులు తెలపడంతో వెంటనే స్పందించిన ఆమె ఏఈ. దీపక్‌తో కలిసి ఈ స్థలానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. సిబ్బందితో ఇసుక బస్తాలను అడ్డు కట్ట వేయించి నీరు పోకుండా అపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకటేష్, సాగర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఉపాధ్యక్షులు సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల పొడవునా వాహన పార్కింగ్‌లు

- మలుపుల వద్ద ప్రమాదాలకు అవకాశం
- పట్టించుకోని అధికారులు, ట్రాఫిక్ పోలీసులు
- రాకపోకలలతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



నవతెలంగాణ-బాలానగర్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ జోడీకి మిశ్రమ ఫలితాలు దక్కాయి. మంగళవారం జరిగిన మహిళల డబుల్స్ తొలిరౌండ్ పోటీలో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట రెండోరౌండ్‌కు దూసుకెళ్లగా.. సిక్కిరెడ్డి-ఆరతి, అస్విని పొన్నప్ప-తానీషా జోడీ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. ప్రపంచ 17వ ర్యాంక్ జోడీ అయిన త్రీసా-గాయత్రి 21-16, 21-17తో కెనడాకు చెందిన ఛోయ్-వుయ్‌పై వరుససెట్లలో గెలుపొందారు. ఇక సిక్కిరెడ్డి-ఆరతి జోడీ 14-21, 17-21తో చైనీస్ తైపీ జంట చేతిలో, తానీషా-అశ్విని పొన్నప్ప జోడీ 11-21, 21-14, 17-21తో ఇండోనేషియాకు చెందిన కుసుమ-ప్రథ్వీ చేతిలో పోరాడి ఓడారు. బుధవారం నుంచి సింగిల్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి.

ప్రణయ్, లక్ష్యసేన్‌ల సత్తా

బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్ విడుదల

లాసన్నె: ప్రపంచ బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) తాజా ర్యాంకింగ్స్‌లో భారత షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ సత్తా చాటారు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న ప్రణయ్ 9వ స్థానంలో, లక్ష్యసేన్ 11వ ర్యాంకుకు ఎగబాకారు. ఇటీవల ముగిసిన జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో వీరిద్దరు అదరగొట్టారు. లక్ష్యసేన్ సెమీస్‌కు చేరాడు. దీంతో అతడు 11వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక కిదాంబి శ్రీకాంత్ ఒక అడుగు ముందుకేశాడు. ప్రస్తుతం అతను 19వ ర్యాంక్‌లో ఉన్నాడు. నేషనల్ చాంపియన్ మిథున్ మంజునాథ్ ఏకంగా నాలుగు స్థానాలు ఏగబాకి 50వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు 17వ స్థానంలో సరిపెట్టుకుంది. ఈ ఏడాది ఆడిన ప్రతి టోర్నమెంట్‌లో క్వార్టర్స్ కూడా దాటలేకపోయిన ఆమెకు గత పదేళ్లలో ఇదే తక్కువ ర్యాంక్. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి రెండో సీడ్ నిలబెట్టుకున్నారు. ఈ ఏడాది వీళ్లు కొరియా ఓపెన్‌తో కలిపి మూడు వరల్డ్ టూర్ టైటిళ్లు సాధించారు. దీంతో వీరు మూడో ర్యాంక్ నుంచి రెండో ర్యాంకుకు ఎగబాకారు. మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ, గాయత్రీ గోపిచంద్ 17వ ర్యాంక్‌లోనే కొనసాగుతున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మణిపూర్‌పై పార్లమెంట్‌లో కుదుపు

ఉభయ సభల్లో మూడేసి బిల్లులు ఆమోదం

న్యూఢిల్లీ: మణిపూర్ సమస్య పార్లమెంటును మంగళవారం కూడా కుదిపేసింది. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాల పర్వం తొక్కాయి. హింసాత్మక మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన ప్రతిపక్షాల ఆందోళనతో ఉభయసభలు దద్దరిల్లాయి. ఈ గందరగోళం నడుమే, సమగ్ర చర్చ లేకుండా ఉభయ సభల్లో చెరో మూడు బిల్లులు ఆమోదించు కున్నారు. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైన వెంటనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను నిర్వహించేందుకు ప్రయత్నించారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకొని వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు హోరెత్తించారు. దీంతో సభ కేవలం 16 నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన నడుమ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఢిల్లీ పరిపాలన సేవల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు సభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో జనన మరణాల నమోదు బిల్లును ఆమోదానికి కేంద్ర హెూం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ప్రతిపాదించారు. దీనిపై బీజేపీ ఎంపీ గుమన్ సింగ్ డమోర్, వైసీపీ ఎంపి ఎన్.రెడ్డప్ప, శివసేన (షిండే) ఎంపీ రాహుల్ రమేష్, బీఎస్పీ ఎంపీ సంగీతా ఆజాద్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



మాట్లాడిన తరువాత, హెూం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానమిచ్చారు. ఆ తరవాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మినరల్ డవలప్‌మెంట్ సవరణ బిల్లు ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. దీనిపై బీజేపీ ఎంపీ గోపాల్ చినయ్య శెట్టి, బీజేడీ ఎంపీ పినాకి మిశ్రా, శివసేన (షిండే) ఎంపీ కృపాల్ బాలాజీ, బీఎస్పీ ఎంపీ మలూక్ నగర్ మాట్లాడారు. అనంతరం మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధాన మిచ్చారు. తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకు న్నారు. రాజ్యాంగ (ఎస్‌సీ) ఆర్డర్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ఆమోదం కోసం సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై బీజేపీ ఎంపీ సంధ్యా రాయ్, వైసీపీ ఎంపీ జి.మాధవి, బీఎస్పీ ఎంపీ సంగీతా ఆజాద్ మాట్లాడిన తరువాత కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. తరువాత సభను నేటి (బుధవారం)కి వాయిదా వేశారు.

రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

రాజ్యసభలోనూ అదే సీన్ కొనసాగింది. రాజ్యసభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు తమ ఆందోళన కొనసాగించాయి. మణిపూర్‌పై చర్చ కోసం రూల్ 267 కింద ప్రతిపక్షాలు ఇచ్చిన 60 నోటీసులను రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. అధికార పార్టీ సభ్యులు రూల్ 176 కింద ఇచ్చిన నోటీసులను ఆమోదించారు. ప్రతి పక్షాలు నినాదాలతో ఆందోళన చేపట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన మధ్యే ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు చైర్మెన్ ధన్‌ఖర్ ప్రయత్నించారు. మణిపూర్ సంక్షోభంపై ప్రధాని మోడీ ప్రకటనకు పదే పదే డిమాండ్ చేసినా పట్టించుకోకపోవడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఈ సందర్భంగా ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ మణిపూర్ అంశంపై ప్రధాని మాట్లా డటం లేదనీ, తాము 11 రోజుల నుంచి ఎదురు చూస్తు న్నామని అన్నారు. సభలో ప్రభుత్వం ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదని అన్నారు. ప్రశ్నోత్తరాల అనంతరం సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర న్యాయ శాఖ మంత్రి అడ్వకేట్ సవరణ బిల్లును, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ పిరియాడికల్స్ బిల్లును ప్రవేశపెట్టారు. తరువాత కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ జీవ వైవిధ్య సవరణ బిల్లును ఆమోదం కోసం ప్రతిపాదించారు. ఈ బిల్లుపై బీజేడీ ఎంపీ సులతా డియో, భువనేశ్వర్ కలిట, బ్రిజ్‌లాల్, వైసిపి ఎంపిలు అయోధ్య రామిరెడ్డి, వి.విజయసాయి రెడ్డి, టీఎంసీఎం ఎంపీ జికె వాసన్, బీఎస్పీ ఎంపీ రామ్‌జీ మాట్లాడిన అనంతరం కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించి, సభను నేటి (బుధవారం)కి వాయిదా వేశారు.

కదం తొక్కిన ఇషాన్, గిల్

- భారత్ 351/5
- రోహిత్, కోహ్లికి విశ్రాంతి

టరోబా: నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ టీమిండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్ సెంచరీ భాగస్వామ్యంతో కదం తొక్కారు. బ్రియాన్ లారా స్టేడియంలో మంగళవారం ప్రారంభమైన మూడో, చివరి వన్డేలో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్-శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 143పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇషాన్ కిషన్ కేవలం 43బంతుల్లో 5ఫోర్లు, 2సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన బ్యాటర్ల సరసన నిలిచి రికార్డు నెలకొల్పాడు. నిర్ణయాత్మక వన్డేలోనూ సీనియర్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి బెంచ్‌కే పరిమితమయ్యారు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్(85), సంజు శాంసన్(51; 421బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కారు. చివర్లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా(70నాటౌట్; 52బంతుల్లో 4ఫోర్లు, 5 సిక్సర్లు) స్ఫూర్తి దాయక ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(35; 2ఫోర్లు, 2 సిక్సర్లు) బ్యాట్ ఝుళిపించాడు. దీంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 351పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లు షెపర్డ్‌కు రెండు, జోసెఫ్, మోటీ, కరియన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

రుతురాజ్, ఉనాద్కత్‌కు చోటు

టీమిండియా మేనేజ్‌మెంట్ రెండు మార్పులు చేసింది. రెండో వన్డేలో ఆడిన అక్షర్ పటేల్, ఉమ్రాన్ మాలిక్‌లను బెంచ్‌కు పరిమితం చేసి రుతురాజ్ గైక్వాడ్, జయదేవ్ ఉనాద్కట్‌లకు చోటు కల్పించింది. టాస్‌కు వచ్చిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. డిసైడర్ మ్యాచ్‌లో సత్తా చాటేందుకు కుర్రాళ్లంతా ఉత్సాహంగా ఉన్నారని, పిచ్ కూడా బ్యాటింగ్‌కు



అనుకూలంగా ఉందని అన్నాడు. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని తప్పక ఉంచుతామని తెలిపాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో ప్రయోగాలకు ఈ సిరీస్‌ను వాడుకుంటున్న టీమిండియా.. కోహ్లి, రోహిత్‌లకు రెస్ట్ ఇచ్చి మరీ బెంచ్ బలాన్ని పరీక్షిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలవడంతో ఈ మ్యాచ్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకే సిరీస్ దక్కనుంది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉందనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తెలిపాడు. ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే నిలకడగా రాణించడం ముఖ్యమని తెలిపాడు.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (స్టంప్)హోప్ (బి)కరియన్ 77, శుభ్‌మన్ (సి)కరియన్ (బి)మోటీ 85, రుతురాజ్ గైక్వాడ్ (సి)కింగ్ (బి)జోసెఫ్ 8, సంజు (సి)హెట్‌మెయిర్ (బి)షెపర్డ్ 51, హార్దిక్
సూర్యకుమార్
వికెట్ల పతనం: 1/143, 2/154, 3/223, 4/244
బౌలింగ్: సీలెస్
మయర్స్
జోసెఫ్
మోటీ
షెఫర్డ్
కరియన్



రికార్డుపుటల్లో ఇషాన్..

మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా మూడు అర్ధసెంచరీలు కొట్టి ఆటగాళ్ల జాబితాలో భారత వికెట్ కీపర్, ఓపెనర్ ఇషాన్ కిషన్ చేరాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ బాదిన ఇషాన్.. తొలి వన్డేలో 52, రెండో వన్డేలో 55పరుగులతో సత్తా చాటాడు ఈ క్రమంలో మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ పూర్తి చేసుకొని ఈ రికార్డును సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. మొత్తమ్మీద 64బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 8ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 77 పరుగులు చేసి కరియా బౌలింగ్‌లో షాయ్ హోప్‌కు క్యాచ్ ఇచ్చి పెవీలియన్‌కు చేరాడు.

వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన భారత బ్యాటర్లు..

1.	కృష్ణమాచారి శ్రీకాంత్	: శ్రీలంకపై(1982)
2.	దిలీప్ వెంగ్‌సర్కార్	: శ్రీలంకపై(1985)
3.	మహ్మద్ అజహరుద్దీన్	: శ్రీలంకపై(1993)
4.	ఎంఎస్ ధోనీ	: ఆస్ట్రేలియాపై(2019)
5.	శ్రేయస్ అయ్యర్	: న్యూజిలాండ్‌పై(2020)
6.	ఇషాన్ కిషన్	: వెస్టిండీస్‌పై(2023)

రాయపాటి ఇండ్లపై ఈడీ దాడులు

- గుంటూరు, హైదరాబాద్‌లో ట్రాన్స్‌ట్రాయ్ డైరెక్టర్ల ఇళ్లలో తనిఖీలు



గుంటూరు : బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఎగవేతకు పాల్పడిన కేసులో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ డైరెక్టర్ల ఇళ్లపై ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు మంగళవారం గుంటూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించారు. గుంటూరు లక్ష్మీపురంలోని మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు నివాసంలో ఇడి బృందం పలు రికార్డులను పరిశీలించింది. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రాయపాటి నివాసం, మరో డైరెక్టర్ మలినేని సాంబశివరావు నివాసంలో కూడా తనిఖీలు జరిగాయి. మొత్తం 15 బృందాలు వేర్వేరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి. రుణాల ఎగవేత కేసులో సిబిఐ ఇప్పటికే రాయపాటితోపాటు పలువురిపై కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 13 రకాల కంపెనీల పేరుతో రూ.9 వేల కోట్ల వరకు రుణాలు తీసుకున్నారని, ఒక అవసరం కోసం రుణం తీసుకుని మరో అవసరం కోసం వినియోగించారని, కొన్ని డొల్ల కంపెనీలను రికార్డుల్లో చూపించి రుణాలు తీసుకుని ఆ తర్వాత ఆ సొమ్మును వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. రుణాలు, వడ్డీతో సహా ప్రస్తుతం రూ.36 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని చెబుతున్నారు. 2001లో రాయపాటి సాంబశివరావు నేతృత్వంలో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ ప్రారంభమైంది. 2017 వరకు డైరెక్టరుగా ఉన్న మలినేని సాంబశివరావు ఆధ్వర్యంలో మనీ లాండరింగ్ జరిగినట్టు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దాదాపు 13 బ్యాంకుల నుంచి రుణాలు పొంది ఎగవేతకు పాల్పడిన కేసులో ప్రస్తుతం ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ కంపెనీ బ్యాంకు ఖాతాల నుంచి సింగపూర్‌కు నిబంధనలకు విరుద్ధంగా నగదు బదిలీ అయినట్టు ఇడి అధికారులు గుర్తించారు.

మణిపూర్ అంశంపై భేటీకి రాష్ట్రపతి ఓకే

- నేడు ప్రతిపక్ష నేతలతో సమావేశం


న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండపై విపక్షాల ఆవేదనను ఆలకించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంగీకరించారు. మణిపూర్ అంశంపై చర్చించేందుకు బుధవారం 11.30 గంటలకు విపక్ష ఎంపీలతో సమావేశమయ్యేందుకు ముర్ము సమయం కేటాయించారు. గత రెండు నెలలుగా మణిపూర్ అట్టుడుకుతుండగా ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండపై చర్చించేందుకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్షాలు పార్లమెంట్‌లో పట్టుబడుతున్నాయి. మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ వేదికగా ప్రకటన చేయాలని కూడా విపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. కాషాయ సర్కార్ ఏలుబడిలో ఉన్న మణిపూర్‌లో హింస అదుపుతప్పడంతో పలువురు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

సౌదీ అరేబియా నేతృత్వంలో ఉక్రెయిన్ శాంతి చర్చలు

ఉక్రెయిన్ యుద్ధ విరమణకు ఆగస్టు 5,6 తేదీలలో సౌదీ అరేబియాలోని జెద్దా నగరం వేదికగా శాంతి చర్చలు జరగనున్నాయని వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ అంతర్జాతీయ శాంతి చర్చలలో పాల్గొనటానికి ఇప్పటికే 30దేశాలను ఆహ్వానించటం జరిగింది. ఈ సమావేశంలో అమెరికా తరఫున జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లీ వాన్ పాల్గొంటున్నాడు. యూరోపియన్ యూనియన్, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు ఈ సమావేశంలో పాల్గొనబోతున్నాయి. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించటంలేదనే విషయం గమనార్హం.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు చైనాను ఒప్పించవచ్చనే ఆలోచనతో చైనాతో సత్సంబంధాలు కలిగిన సౌదీ అరేబియాను వేదికగా చేయటం జరిగిందని భావిస్తున్నారు. అయితే చైనా ఈ సమా వేశంలో ఎంతవరకు పాల్గొంటుదనే విషయం ఇంకా స్పష్టం కాలేదు. డెన్మార్క్ రాజధాని కోపెన్హాగెన్ లో జూన్ చివరన జరిగిన సమావేశానికి కొనసాగింపుగా ఈ సమావేశం జరుగుతుంది. వర్ధమాన దేశాలలో ప్రధానమైనవన్నీ ఉక్రెయిన్ యుద్ధంపైన తటస్థంగా ఉన్నందున వాటిని తమకు అనుకూలంగా మార్చుకు నేందుకు డెన్మార్క్‌లో సమావేశం నిర్వహించటం జరిగింది.

ఈ సంవత్సరం చివరికల్లా మరింత విస్తృతమైన అంతర్జాతీయ శాంతి సదస్సు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని, సమస్య పరిష్కారా నికి అవసరమైన నియమాల రూపకల్పన జరుగు



తుందని జెద్దా శాంతి చర్చల నిర్వాహకులు భావిస్తు న్నారు. ఈ నియమాలు రష్యా, ఉక్రెయిన్ ల మధ్య జరగనున్నశాంతి చర్చలకు ప్రాతిపదిక అవుతాయని, అవి ఉక్రెయిన్ కు అనుకూలంగా ఉంటాయని జెద్దా సమావేశం నిర్వాహకులలో క్రియాశీలంగావున్న దౌత్యవేత్తలు అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు సౌదీ అరేబియాలో జరగనున్న సమావేశంతోసహా చేసే ఎటువంటి ప్రయత్నాన్నయినా ఇరాన్ సమర్థిస్తుందని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి నాస్సర్ కనానీ ఛాఫీ అన్నాడు.

జెద్దాలో జరగనున్న శాంతి చర్చలు ప్రధానంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడీమీర్ జెలెన్ స్కీ ప్రతిపాదించిన 10 అంశాల చుట్టూ జరుగుతాయని భావిస్తున్నారు. ఉక్రెయిన్ ఆక్రమిత ప్రాంతాలనుంచి రష్యా వైదొలగాలని, నష్ట పరిహారం చెల్లించాలని, యుద్ధ నేరాల ట్రిబ్యునల్ విచారణకు లోబడాలని ఉక్రెయిన్ రష్యాను డిమాండ్ చేస్తోంది. అయితే ఈ ప్రతిపాదనలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవని, అవాస్తవికమైన అంచనాలతో కూడి వున్నాయని రష్యా పదేపదే తిరస్కరిస్తోంది.

ఈలోపు జెద్దా సమావేశాన్ని, ఆ సమావేశంలో జరగనున్న చర్చలను పరిశీలించనున్నట్టు రష్యా ప్రకటించింది. "ఈ సమావేశంలో ప్రతిపాదింపబడే లక్ష్యాలను, నిర్వాహకులు చేసే చర్చల సరళిని చూడవలసివుంది.

యుద్ధానికి దారితీసిన సమస్యలకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు చేసే ఎటువంటి చొరవనైనా రష్యా అభినందిస్తుంది" అని రష్యా అధికార ప్రతినిధి డిమిట్రీ పెష్కోవ్ అన్నాడు. ఉక్రెయిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు చేసే ఎటువంటి ప్రతిపాదననైనా రష్యా పరిశీలిస్తుందని, అయితే ఉక్రెయిన్, అమెరికా, నాటో దేశాలు రష్యాతో చర్చించటానికి సుముఖంగా లేవని రష్యా అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్ స్పష్టం చేశాడు.

'చైనా నుంచి వేరుపడే వ్యూహం' తమకు సమ్మతం కాదు: ఫ్రెంచ్ మంత్రి

భద్రతా కారణాల రీత్యా చైనా నుంచి 'వేరుపడాల'అని తమకు అందుతున్న సూచనలను ఫ్రాన్స్ తిరస్కరిస్తుందని ఫ్రెంచ్ ఆర్థిక మంత్రి బ్రూనో లీ మైర్ ప్రకటించాడు. చైనా మార్కెట్ తమకు మరింతగా అందుబాటులో ఉండాలని, ఆ దేశంతో మరింత మెరుగైన వాణిజ్య సంబంధాలను ఫ్రాన్స్ కోరుతుందని ఆయన చెప్పాడు. "మేము వేరుపడాలనే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. వేరు పడటం ఒక భ్రమ" అని బీజింగ్ లో చైనా ఉప ప్రధాని హే లైఫెంగ్ తో చర్చలు జరిపాక ప్రకటించాడు.



ఫ్రాన్స్ అవగాహనలో అమెరికా, ఐరోపా, చైనా ఆర్థిక వ్యవస్థలను వేరు చేయటం సాధ్యపడదు. వీటన్నిటికీ చైనా మార్కెట్ కీలకంగా ఉంటుంది. అమెరికా చైనాపట్ల అత్యంత ప్రతికూలంగావున్న స్థితిలో చైనా, యూరోపియన్ యూనియన్ ల పరస్పర సహకారానికి ప్రాధాన్యత పెరిగింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆర్థిక బలత్కాలకు పాల్పడుతోందని అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆరోపిస్తున్నాయి. చైనా వ్యతిరేక విధానాలను ముందుకు తేవటానికి అమెరికా వాణిజ్య నిబంధనలను ఆయుధీకరిస్తోందని చైనా ఆరోపిస్తోంది.

అయితే చైనాపైన ఆధారపడటాన్ని తగ్గించుకోవటానికి ఆర్థిక వ్యవస్థలను వేరుచేయటం నుంచి ప్రమాదాన్ని తగ్గించుకునే, వికేంద్రీకరించుకునే లక్ష్యంవైపు పశ్చిమ దేశాలు అడుగులు వేస్తున్నాయి. ఈ అవగాహన జపాన్ లో జరిగిన జి-7 దేశాల సంయుక్త ప్రకటనలో ప్రతిబింబించింది. ఈ సమావేశం 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చైనా విక్రుతీకరించింది' అని ఆరోపించింది. పశ్చిమ దేశాలు 'ప్రచ్ఛన్న యుద్ధ మనస్తత్వం'తో తనపైన బురద జల్లుతున్నాయని ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ చైనా ప్రకటించింది.

బిజినెస్

హీరో మోటో చైర్మెన్‌పై పీఎంఎల్‌ఎ కేసు



- ముంజల్ నివాసాల్లో ఈడీ దాడులు
- పడిపోయిన షేర్ల ధరలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో కార్ప్ చైర్మన్ పవన్ ముంజల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసును నమోదు చేసిందని సీఎన్‌బీసీ ఓ కథనంలో వెల్లడించింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో సోమవారం ముంజల్‌కు చెందిన నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు చేసింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ ఫిర్యాదు మేరకు ఈడీ అధికారులు ఢిల్లీ సహా గురుగ్రామ్ తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. పవన్ ముంజల్ సన్నిహితుల్లో ఒకరు సరైన పత్రాలు లేకుండా విదేశీ కరెన్సీ తరలిస్తూ డీఆర్‌ఐ అధికారులకు పట్టుబడడంతో ఈ దాడులు జరుగుతున్నట్టు తెలిసింది. మరోవైపు హీరో మోటోకార్ప్ బినామి కంపెనీలు ఏర్పాటు చేసి నిధులు మళ్లిస్తున్నట్టు ఆరోపణలూ వచ్చాయి. ఈ నేపథ్యంలో జూన్ 17న ఒక కీలక కంపెనీతో హీరో మోటో కార్ప్‌కు ఉన్న సంబంధాలపై విచారణకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. గతేడాది సైతం పన్ను ఎగవేత ఆరోపణలతో హీరో మోటోకార్ప్‌పై ఆదాయపు పన్ను శాఖ దాడులు చేసింది. ఈ దాడుల నేపథ్యంలో మంగళవారం బీఎస్‌ఈలో హీరో మోటో షేర్ 3.14 శాతం పతనమై రూ.3,103 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది జులైలో హీరో మోటో కార్ప్ అమ్మకాలు 12.18 శాతం పతనమై 3,91,310 యూనిట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే మాసంలో ఏకంగా 4,45,580 యూనిట్ల అమ్మకాలు చేసింది.

88 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి

- బ్యాంక్‌లకు చేరాయన్న ఆర్బీఐ



ముంబయి : ప్రస్తుత ఏడాది జులై 31 నాటికి 88 శాతం మేర రూ.2,000 నోట్లు బ్యాంక్‌లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వెల్లడించింది. వీటి మొత్తం విలువ రూ.3.14 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది. ఇంకా 42వేల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చెలామణీలో ఉన్నాయని.. ఆ మొత్తం బ్యాంక్‌లకు చేరలేదని తెలిపింది. మే 19న ఆర్బీఐ రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ నాటికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువ చేసే రూ.2,000 నోట్లు మార్కెట్‌లో ఉన్నాయి. వీటి మార్పిడికి సెప్టెంబర్ 30 వరకు ఆర్బీఐ గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు వెనక్కి వచ్చిన మొత్తం నోట్లలో 87 శాతం డిపాజిట్ల రూపంలోనే వచ్చాయని ఆర్బీఐ తెలిపింది. మిగితా 13 శాతం మాత్రమే వేరే నోట్లతో మార్పిడి చేసుకున్నారు. ఈ రెండు నెలల్లోనే మిగతా నోట్లను మార్చుకోవాలని ఆర్బీఐ ప్రజలకు సూచించింది.

దండిగా పన్ను వసూళ్లు

- జులైలో రూ.1.65 లక్షల కోట్లు



న్యూఢిల్లీ : ప్రభుత్వాలు పన్నుల రూపంలో దండిగా వసూలు చేస్తున్నాయి. వరుసగా ఐదోసారి రూ.1.60 లక్షల కోట్లపైనా వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూలు కావడమే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత ఏడాది జులైలో దేశంలో రూ.1.65 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోల్చితే 11 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. గడిచిన నెల పన్ను వసూళ్లలో సీజీఎస్టీ కింద రూ.29,773 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.37,623 కోట్లు, ఐజీఎస్టీ కింద రూ.85,930 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సెస్ పరంగా రూ.11,779 కోట్లు వచ్చాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.18.10 లక్షల కోట్లు వసూళ్లయ్యాయి. గడిచిన నెలలో ఆంధ్రప్రదేశ్‌లో 5 శాతం వృద్ధితో రూ.3,593 కోట్ల జీఎస్టీ వసూళ్లయ్యింది. గతేడాది ఇదే జులైలో రూ.3,409 కోట్లుగా నమోదయ్యింది. ఇదే సమయంలో తెలంగాణలో రూ.4,547 కోట్లు వసూలు కాగా.. 2023 జులైలో 7 శాతం వృద్ధితో రూ.4,849 కోట్లకు పెరిగింది.

బంగారం డిమాండ్‌లో పతనం

- అమ్మకాల్లో 7 శాతం పతనం

ముంబయి : అధిక ధరలతో ప్రజల ఆదాయాలు పడిపోవడానికి తోడు హెచ్చు బంగారం ధరల నేపథ్యంలో దేశంలో పసిడికి డిమాండ్ తగ్గింది. ముఖ్యంగా రికార్డ్ స్థాయికి చేరిన పసిడి ధరలు అమ్మకాలను దెబ్బతీస్తున్నాయి. వాల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్ట్ ప్రకారం.. ప్రస్తుత ఏడాది ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో భారత్‌లో బంగారం అమ్మకాలు 7 శాతం పతనమై 158.1 టన్నులకు తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 170.7 టన్నుల డిమాండ్ చోటు చేసుకుంది. ఇటీవల ఆర్బీఐ రూ.2వేల నోట్లను ఉపసంహరించుకోవడం కూడా పసిడి అమ్మకాలపై ప్రతికూల ప్రభావం చూపిందని డబ్ల్యూజీసీ పేర్కొంది. ఈ ఏడాది తొలి ఆరు నెలల కాలంలో బంగారం డిమాండ్ 271 టన్నులుగా అంచనా వేసింది. 2023 సంవత్సరంలో మొత్తంగా డిమాండ్ 650 నుంచి 750 టన్నుల మధ్య వరకు ఉండొచ్చని తెలిపింది. ప్రపంచంలో అత్యధికంగా బంగారం వినియోగించే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.160 పెరిగి రూ.60,440గా నమోదయ్యింది. 22 క్యారెట్ల ధర రూ.150 పెరిగి రూ.55,400గా పలికింది. కిలో వెండిపై రూ.1000 పెరిగి రూ.81వేలుగా నమోదయ్యింది.

ముగిసిన మోబిక్ 6వ ఎడిషన్

ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ (ఎంఓఎఫ్ఎల్ఎల్) బ్రోకింగ్ సేవలను విస్తరించడానికి వీలుగా ముంబయిలో ఏర్పాటు చేసిన మోతీలాల్ ఓస్వాల్ బిజినెస్ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్ (మోబిక్) 6వ ఎడిషన్ ముగిసిందని ఆ సంస్థ తెలిపింది. జులై 29, 30 తేదిల్లో నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో భారతీయ ఈక్విటీ మార్కెట్ల గురించి చర్చించినట్టు తెలిపింది. దీనికి తమ 2,000 పైగా భాగస్వాములు హాజరైనట్లు పేర్కొంది. ఈ సందర్భంగా మోతీలాల్ ఓస్వాల్ గ్రూప్ ఎండీ, సీఈఓ మోతీలాల్ ఓస్వాల్ మాట్లాడుతూ.. భారత స్టాక్ మార్కెట్ వృద్ధి చెందుతుందన్నారు. ఈక్విటీలలో పెట్టుబడి పెట్టడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

సిడ్స్ ఫార్మ్ నుంచి సాల్టెడ్ బటర్ శ్రేణీ

హైదరాబాద్: తెలంగాణకు చెందిన ప్రీమియం డి2సి డెయిరీ బ్రాండ్ అయిన సిడ్స్ ఫార్మ్ కొత్తగా సాల్టెడ్ బటర్ శ్రేణీని ఆవిష్కరించినట్టు ప్రకటించింది. ఈ ఉత్పాదనను తొలుత హైదరాబాద్, బెంగళూరు మార్కెట్‌లో అందుబాటులోకి తెచ్చినట్టు మంగళవారం తెలిపింది. ఆవు, గేదేలకు చెందిన ఈ కొత్త వెన్న శ్రేణీని నేరుగా వినియోగదారులకు పంపిణీ చేయనున్నట్టు పేర్కొంది. ఇది 100 గ్రాముల బాక్స్‌లో లభిస్తుందని, దీని ధర రూ.100గా నిర్ణయించామని సిడ్స్ ఫార్మ్ వ్యవస్థాపకులు కిషోర్ ఇందుకూరి తెలిపారు.

వేడుకగా రీజెన్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఫేర్‌వేల్ పార్టీ




హైదరాబాద్: బేగంపేటలోని పైగా ప్యాలెస్‌లో రీజెన్సీ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ వేడుకగా జరిగింది. హోటల్ మేనేజిమెంట్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మొదటి సంవత్సరం స్టూడెంట్స్ ఘనంగా వీడ్కోలు పలికారు. దుమ్మురేపే డాన్స్‌లు, కలర్ ఫుల్ ఫ్యాషన్‌షోతో ఆకట్టుకున్నారు. హోటల్ మేనేజ్‌మెంట్ పరిశ్రమ భూమింగ్‌లో ఉందని, కలినరీ కోర్స్‌లకు మంచి డిమాండ్ ఉందని కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు.

మౌనం వీడని మోడీ

నవతెలంగాణ ఢిల్లీ: పార్లమెంట్‌ను నేడు కూడా మణిపూర్ అంశం కుదిపేస్తోంది. పార్లమెంట్ ప్రారంభమైన దగ్గర నుంచి మణిపూర్ అంశంపై చర్చతోపాటు, ప్రధాని ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. అయినా ప్రధాని మౌనం వీడటం లేదు. ఈ క్రమంలోనే మంగళవారం మరోసారి ఉభయ సభలు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన తర్వాత కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఢిల్లీ ఆర్డినెన్స్‌పై ప్రకటన చేశారు. "బిల్లును హోంశాఖ నిబంధనలకు అనుగుణంగా రూపొందించింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ సర్కార్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైందని కేజ్రీవాల్ బందం గుర్తుంచుకోవాలి"అని జోషి అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ అంశంపై చర్చకు ఇండియా కూటమి సభ్యులు పట్టుబడుతూ.. నినాదాలు చేయడంతో, సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేస్తున్నట్టు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన చేశారు. ఏలాంటి చర్చలు లేకుండా సభ నిరంతరం వాయిదా పడటానికైనా ప్రభుత్వం అంగీకరిస్తుందే తప్ప.. ప్రధాని మాట్లాడటానికి మాత్రం అంగీకరించడం లేదు. సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించి 24గంటల్లో సమాధానం చెప్పాలని ఆదేశించినా మోడీ మాత్రం మౌనం వీడటం లేదు.

మరో వైపు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. సభ ప్రారంభం కాగానే.. మణిపూర్ ఘటనపై చర్చ జరగాలని, ప్రధాని సభలో ప్రకటన చేయాలని ప్రతిపక్ష కూటమి సభ్యులు నినాదాలు చేశారు. ఒకే అంశంపై చర్చకు పట్టుబడుతూ సభకు అంతరాయం కలిగించొద్దని ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పలుపార్లు విపక్ష సభ్యులకు సూచించారు. మణిపూర్ అంశంపై నిన్న చర్చ జరగాల్సి ఉందని, అది జరగలేదని తెలిపారు. ఈ క్రమంలో విపక్ష కూటమి సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ



నవతెలంగాణ- హైదరాబాద్ :

తెలంగాణ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత కొప్పుల ఈశ్వర్ కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. 2018లో తన ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ ను తిరస్కరించాలంటూ మంత్రి కొప్పుల హైకోర్టులో మధ్యంతర పిటిషన్ వేశారు. అయితే, హైకోర్టు ఈ పిటిషన్ ను తోసిపుచ్చింది. కేసు విచారణను బుధవారానికి వాయిదా వేసింది. 2018లో జరిగిన ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) తరపున పోటీచేసిన కొప్పుల ఈశ్వర్ స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. కొప్పుల ఈశ్వర్ పై కాంగ్రెస్ టికెట్ తో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పోటీ చేశారు. ఎన్నికల ఫలితాలపై లక్ష్మణ్ రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. రీకౌంటింగ్ తర్వాత కొప్పుల గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అయితే, రీకౌంటింగ్ లో గందరగోళం జరిగిందని, కొప్పుల అక్రమ పద్ధతులతో గెలిచారని అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. దీనిపై ఆయన కోర్టుకెక్కారు. కొప్పుల ఎన్నిక చెల్లదని, తననే ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను తిరస్కరించాలంటూ మంత్రి కొప్పుల మధ్యంతర పిటిషన్ దాఖలు చేయగా.. మంత్రి పిటిషన్ ను హైకోర్టు తాజాగా తోసిపుచ్చింది.

పిల్లలను తాకట్టు పెట్టి టమాటాలతో పరార్



భువనేశ్వర్ : ఒడిశాలో టమాటా వ్యాపారిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించాడు. తనతో వచ్చిన ఇద్దరు పిల్లలను షాపు దగ్గర కూచోబెట్టి నాలుగు కిలోల టమాటాలతో పరారయ్యాడు. కటక్‌లోని ఛత్రబజార్ ఏరియాలో ఉన్న ఓ కూరగాయల దుకాణంలో ఈ ఘటన జరిగింది. ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన ఓ వ్యక్తి నాలుగు కిలోల టమాటాలు తీసుకున్నాడు. మరో పది కిలోలు కూడా కావాలని చెప్పాడు. ఆపై బ్యాగు తీసుకొస్తానని, అప్పటి వరకు తన పిల్లలు ఇక్కడే ఉంటారని నాలుగు కిలోల టమాటాలతో వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ ఆ వ్యక్తి తిరిగి రాకపోవడంతో వ్యాపారి అనుమానించాడు. పిల్లలను విచారించడంతో తన అనుమానం నిజమేనని నిర్ధారణ అయింది. తమను తీసుకొచ్చిన వ్యక్తి ఎవరో అసలు తమకు తెలియదని ఆ పిల్లలు చెప్పారు. పని ఇప్పిస్తానని, చెరో రూ.300 ఇస్తానని చెప్పడంతో ఆయనతో కలిసి వచ్చామని వివరించారు. తమను ఇక్కడ కూర్చోబెట్టి వెళ్లిపోయాడని చిన్నారులు బోరుమన్నారు.

సుస్థిరత నేటి అవసరం :డాక్టర్ ఎన్.కళైసెల్వీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశానికి సుస్థిరత అనేది నేటి తక్షణావసరమని సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కళైసెల్వీ తెలిపారు. మంగళవారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ దేశవ్యాప్తంగా వన్ వీక్-వన్ ల్యాబ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా కళైసెల్వీ హైదరాబాద్‌లోని సీసీఎంబీలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెల్వీ మాట్లాడుతూ సుస్థిరత కోసం భిన్నమైన ల్యాబులు, శాస్త్రవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పరిశ్రమ సమిష్టి కృషి అవసరమని అభిప్రాయపడ్డారు. కోవిడ్-19 ఇలాంటి అనేక మంది భాగస్వాములను ఒక దగ్గరికి చేర్చిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ నందికూరి తదితరులు పాల్గొన్నారు.

పీవీఎన్ఆర్ తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఎస్‌సీఐఐఎన్‌వీ మధ్య ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్ (ఏఎంఆర్) సమస్యలపై సంయుక్త పరిశోధనలు చేసేందుకు వీలుగా పీ.వీ.నర్సింహారావు తెలంగాణ పశు విశ్వవిద్యాలయం, ఎస్‌సీఐఐఎన్‌వీ బయోసైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ మేరకు మంగళవారం విశ్వ విద్యాలయ ప్రాంగణంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవీందర్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జ్ఞాన ప్రకాశ్, ఫ్యాకల్టీ డీన్ డాక్టర్ రఘునందన్, ఎస్‌సీఐఐఎన్‌వీ సీఈవో డాక్టర్ ఏకాంబరం సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలను చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ సీపీఏ అధ్యక్షులు డాక్టర్ బుర్రి రంగారెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మణ్, డాక్టర్ రత్నాకర్ పాల్గొన్నారు. ఉన్నత లక్ష్యం కోసం వారంతా ప్రతిజ్ఞ చేశారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పట్ల టీజీఓ హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పట్ల టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు వి.మమత హర్షం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌లకు కృతజ్ఞతల తెలిపారు. ఈ సమావేశంలో టీజీఓ ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

ఈ ఏడాది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సాధ్యం కాదు


కేంద్ర ఆర్థిక మంత్రి భగవత్ కిషన్‌రావు కరద్

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

2023-24లో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కిషన్‌రావు కరద్ తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ పరిమల్ నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా లావాదేవీకి సలహాదారుల నియామక ప్రక్రియ పూర్తయిందని, అయితే ఆసక్తిగల అర్హతగల పార్టీల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ) ఇంకా జారీ కాలేదని అన్నారు. ఈఓఐ దశ పూర్తయిన తరువాత లావాదేవీల రెండో దశలో మాత్రమే లావాదేవీల నిబంధనలు, షరతులు ఖరారు చేయబడతాయని అన్నారు. ప్రస్తుతం, ఈఓఐ దశ ఇంకా ప్రారంభించలేదని తెలిపారు. అయితే, లావాదేవీల నిబంధనలు, షరతులను ఖరారు చేస్తున్నప్పుడు, ఉద్యోగుల చట్టబద్ధమైన ఆందోళనలు తగిన విధంగా పరిష్కరిస్తామని తెలిపారు.

ఏపీలో రూ.950 కోట్లు ఉపాధి హామీలో వేతన బకాయిలు

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీలో రూ.950 కోట్లు వేతనాల బకాయిలు ఉన్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి నిరంజన్ జ్యోతి తెలిపారు. లోక్‌సభలో ఒకప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 జులై 26 నాటికి ఏపీలో ఉపాధి హామీలో వేతనాల బకాయిలు రూ.950 కోట్లు, యంత్రాల బకాయిలు రూ.40 కోట్లు ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రూ.6,366 కోట్లు వేతన బకాయిలు, రూ.6266 కోట్లు యంత్రాల బకాయిలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణకు వేతన బకాయిలు ఏమీ లేవని, యంత్రాల బకాయిలు మాత్రం రూ. 296 కోట్లు ఉన్నాయని తెలిపారు.



తెలంగాణ విద్యుత్ బకాయిల వసూలుకు చర్యలు.. కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.6 వేల కోట్లకుపైగా విద్యుత్ బకాయిలను తెలంగాణ నుంచి వసూలు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కెసింగ్ ప్రకటించారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర విభజన అనంతరం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్ళాయని, ఫలితంగా తెలంగాణ తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొందని తెలిపారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయాలని ఏపీని ఆదేశించిందని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిన విద్యుత్ నిమిత్తం కొంతకాలం సక్రమంగానే చార్జీలను చెల్లించిన తెలంగాణ ప్రభుత్వం తదనంతరం చెల్లింపులను నిలిపివేసిందని తెలిపారు. ఫలితంగా తెలంగాణ చెల్లించవలసిన విద్యుత్ చార్జీల బకాయిలు రూ.6 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని, బకాయిల చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం ఉభయ రాష్ట్రాల అధికారులతో పలుమార్లు చర్చలు జరిపిందని అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా చేసినందున తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని మంత్రి చెప్పారు. ఒక రాష్ట్రం బకాయిలు చెల్లించకుండా మొండికేసిన సందర్భంలో బకాయిల చెల్లింపు కోసం కేంద్రం అనుసరించాల్సిన విధివిధానాలపై మంత్రిత్వ శాఖతోను, ఆర్థిక మంత్రిత్వ శాఖతోను చర్చలు జరుపుతున్నామని అన్నారు. రాష్ట్ర పన్నులలో వాటా కింద తెలంగాణకు ఇచ్చే నిధుల నుంచి ఈ బకాయిల మొత్తాన్ని మినహాయించ వలసిందిగా రిజర్వు బ్యాంక్‌ను కోరే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆర్‌కె సింగ్ తెలిపారు.

ఏపీ ప్రభుత్వం రూ.70 వేల కోట్ల రుణాలకు గ్యారెంటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.79,815 కోట్ల రుణాలు తీసుకునేందుకు గ్యారెంటీ ఇచ్చిందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్ల ద్వారా 2021-22 ఏడాదిలో రూ. 22,366.08 కోట్లు, 2022-23 ఏడాదిలో రు. 57,449.55 కోట్లు తీసుకున్నరుణాలకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారెంటీగా ఉందని తెలిపారు.

ఆదాయపు పన్ను శాఖలో 27,564 పోస్టులు ఖాళీ

ఆదాయపు పన్ను శాఖలో 27,564 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023 జూన్ 1 నాటికి 1,164 గ్రూప్ ఎ, 464 గ్రూప్ బి (గెజిటెడ్), 25,936 గ్రూప్ బి (నాన్ గెజిటెడ్), గ్రూప్ సి ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

ఆదివాసీలకు మద్దతుగా కాంగ్రెస్ పోరాటం

- టీపీసీసీ ఎస్టీ విభాగం చైర్మెన్ బెల్లయ్య నాయక్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆదివాసీల హక్కులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదని టీపీసీసీ ఎస్టీ విభాగం చైర్మెన్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.మణిపూర్ ఆదివాసీలకు అండగా ఈనెల 3న ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు మద్దతుగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఆగస్టు 6న ఆదివాసీ తండాల్లో బస చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. 7న అన్ని జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలనీ, 8న కాగడాల ప్రదర్శన చేస్తామని తెలిపారు. 9న ఆదివాసీ కవాతు, ఆదివాసీ మహాసభ నిర్వహిస్తామన్నారు. వచ్చే నెలలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తామని వెల్లడించారు.

కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
కాంగ్రెస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు డీసౌజ

బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరికీ ప్రయోజనం జరగలేదని మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు డీసౌజ అన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. లక్ష రూపాయల పంట రుణమాఫీ చేయలేదన్నారు. ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. సీఎం మాయమాటలు నమ్మి మరోసారి తెలంగాణ ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తగా మెట్రో ఎండీ
మహేష్ కుమార్ గౌడ్

ప్రజల సోమ్ముతో జీతాలు తీసుకుంటున్న అధికారుల్లో కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తల వలే మాట్లాడుతున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అదే దారిలో మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి నడుస్తున్నారని ఆరోపించారు. . మంగళవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ హయాంలోనే మెట్రో రైలు 70శాతం పనులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. మూడు దశల్లో మెట్రో విస్తరిస్తామని చెబుతున్న ప్రభుత్వం నిధులు ఎక్కడ నుంచి తెస్తారో చెప్పడం లేదన్నారు. ఓ వైపు భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, హెల్త్ డైరెక్టర్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీకి నిధులు లేవనీ, రైతుబంధు పూర్తిగా అమలు కావడంలేవని తెలిపారు. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు అందటంలేదు...అయినా, ప్రభుత్వ పెద్దలు ఆచరణ సాధ్యంకానీ హామీలివ్వడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్ ప్రజల ఓట్ల కోసమే మెట్రో పొడగిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిందని ఆయన పేర్కొన్నారు.

గ్రామీణులు ప్రభుత్వ వైద్యసేవల్ని వినియోగించుకోవాలి

- రౌండ్‌టేబుల్‌లో గవర్నర్ తమిళసై

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు ఉన్నా, వాటిని వినియోగించుకోవడానికి ప్రజలు పెద్దగా ఆసక్తి చూపట్లేదని గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం క్రింద కేంద్ర ప్రభుత్వం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రాలు నెలకొల్పిన విషయాన్ని ప్రస్తావించారు. రెండు మూడు సార్లు ఈ కేంద్రాలకు వచ్చిన వాళ్లు తమ వైద్యాన్ని అక్కడే కొనసాగించుకోవాలని భావించట్లేదనీ, ఈ లోపాన్ని ప్రభుత్వాలే సరిదిద్దాలనీ, ఆ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్‌భవన్‌లో 'మహిళా ఆరోగ్యం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందుతున్నదనీ, దీనివల్ల వారి జీవితాల్లో అనేక మార్పులు సంభవిస్తున్నాయన్నారు. గిరిజన మహిళల్లో ఆరోగ్యం పట్ల మరింత అవగాహన, శ్రద్ధ పెరగాలన్నారు. గర్భం ధరించినప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకు, ఆ తర్వాత కూడా పౌష్టికాహారాన్ని గర్భిణికి అందించాలనీ, ఈ మేరకే ప్రభుత్వాల విధానాలు రూపొందాలని చెప్పారు. మహిళల్లో మోనోపాజ్ దశ కీలకమైందనీ, ఈ సమయంలో వారిలో మానసికంగా, శారీరకంగా అనేక మార్పులు సంభవిస్తాయనీ, వాటిని కుటుంబసభ్యులు అర్థం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్పెషాలిటీ వైద్య సేవలు విస్తరించాలనీ, దాని ప్రధాన్యతను గుర్తించేలా ప్రచార కార్యక్రమాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలనీ, మిల్లెట్ల ఆహారాన్ని తీసుకోవాలనీ, గ్రామీణ ప్రాంతాలకు మొబైల్ వైద్యసేవలు మరింత ఆధునికంగా విస్తరించాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ డాక్టర్ అమరేశ్వర్, డాక్టర్ కమల్‌కిరణ్‌తో పాటు వివిధ స్పెషాలిటీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు,

- పదోన్నత్తుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి :

టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నత్తుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఎం.సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాశాఖలో దాదాపుగా 25 శాతం వివిధ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం 2015 నుంచి విద్యారంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. పదోన్నతులు, నియామకాలు చేపట్టక పోవడంతో పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయుల్లేక ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు రోజు రోజుకూ పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామానందయ్య, జిల్లా కమిటీ నాయకులు కె.సీతారామశాస్త్రి, పి.వెంకటేశ్వరప్రసాద్, పి.సోమిరెడ్డి, అందేకర్‌రవి, వి.కామేశ్వరి, అర్షియా ఫర్హత్ తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు శిక్షణను వాయిదా వేయాలి
టీఎస్‌టీయూ డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా 1-5 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీఎస్‌టీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్లా, చందూరి రాజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాల కారణంగా వారం రోజులకుపైగా సెలవులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు దూరమయ్యారని, వర్షాలు తగ్గి పాఠశాలలు ప్రారంభం కాగానే టీచర్లు శిక్షణ పేరుతో పాఠశాలలకు రాకపోతే ఉపాధ్యాయుల పట్లకు తల్లీదండ్రులకు విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు.

ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి

- 10 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలి : సీఇఓ వికాస్‌రాజ్

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఇఓ) వికాస్‌రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం బంజారాహిల్స్ బంజారా భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ అధికారులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. గతంలో శేరిలింగంపల్లి జోనల్ ఆర్.డబ్ల్యు.ఏ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు కొన్ని సమస్యలు తెలియజేశారన్నారు. అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా కాలనీల్లో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు గుర్తింపులో ఆర్.డబ్ల్యు.ఏ ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. అందుకోసం ముందుగా రెసిడెన్షియల్ కాలనీ ప్రతినిధి సహకారంతో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు నమోదు కోసం సంబంధించిన ప్రామాణికతను తెలియజేయడం జరిగిందన్నారు. అర్హులైన వారి ఓటరు నమోదుకు ప్రణాళిక రూపొందించుకొని బీ.ఎల్.ఓలు ముందుకు పోవాలని చెప్పారు. ఓటరు నమోదుకు ఒకేసారి పూర్తి వివరాలతో వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కాలనీ వాసులే కాకుండా సమీపంలో అర్హత గల వారిని కూడా ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. ఈ ప్రక్రియ 10 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అడిషనల్ ఎన్నికల ప్రధాన అధికారి లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయడంలో బూత్ స్థాయి అధికారుల క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఒకే ఇంటిలో ఉన్న వారు ఇంకొక పోలింగ్ స్టేషన్, లేదా బార్డర్ నియోజకవర్గంలో ఉన్న పక్షంలో వాటిని సరి చేయాలన్నారు.



అంతేకాకుండా ఫొటోలు మిస్ మ్యాచ్, స్పెల్లింగ్ మిస్టేక్స్, ఇంటి నెంబర్, అడ్రస్ మార్పు, ఒకే కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండే విధంగా, పుట్టిన తేదీ, రిలేషన్‌లాంటి తప్పులను కూడా సవరించేందుకు కృషి చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులను ఫారం-8 ద్వారా చేయాలన్నారు.

హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులతోపాటు ఓటింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే కుటుంబ సభ్యుల ఓటర్లు విభిన్న పోలింగ్ స్టేషన్‌లో నమోదవుతున్నాయని, వివిధ పార్టీల నుంచి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఓటరు జాబితాలో పేరును చెక్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు అమయ్ కుమార్, హరీష్, శరత్, అడిషనల్ కమిషనర్ శంకరయ్య జాయింట్ కమిషనర్ మంగతయారు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మరోసారి ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. జూబ్లీహిల్స్, మణికొండ పంజాగుట్టలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. 15 బృందాలతో సోదాలకు బయలుదేరిన ఈడీ అధికారులు ఏక కాలంలో పలువురి ఇండ్లల్లో సోదాలు చేస్తున్నారు. మాలినేని సాంబశివరావుతోపాటు పలువురు ఇండ్లల్లో సోదాలు జరుగుతున్నాయి. మాలినేని సాంబశివరావు ప్రస్తుతం నాలుగు కంపెనీలకు డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. ట్రాన్స్ ట్రై పవర్ ప్రాజెక్ట్, టెక్నో యూనిట్ ఇన్ఫ్రా టెక్, కాకతీయ క్రిస్టల్ పవర్ లిమిటెడ్, ట్రాన్స్ ట్రై రోడ్డు ప్రాజెక్ట్‌లకు సాంబశివరావు డైరెక్టర్‌గా ఉన్నారు. అయితే బ్యాంక్‌ల నుంచి లోన్ తీసుకొని ఈ సంస్థలు ఎగ్గొటినట్టు తెలుస్తోంది.

తిరుమల కాలిబాట మార్గంలో ఎలుగుబంటి కలకలం

తిరుపతి : తిరుమల శ్రీవారి భక్తులకు ఊహించని సంఘటన ఎదురైంది.తిరుమల కాలిబాట మార్గంలో అమాంతంగా ఎలుగుబంటి ప్రత్యక్షమైంది. అర్ధరాత్రి 1 గంటా ప్రాంతంలో జింకల పార్కు వద్ద ఎలుగుబంటి ప్రత్యక్షమైంది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక గతంలో చిరుత పులి చిన్నారిపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఎలుగుబంటి ప్రత్యక్షం కావడంతో శ్రీవారి భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా.. ఈ ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాలు రెండుసార్లు నిర్వహిస్తామని టీటీడీ తెలిపింది. ఈ సంవత్సరం సెప్టెంబరు 18 నుంచి 26వ తేదీ వరకూ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి వెల్లడించారు. అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో శ్రీవారి జంట బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని చెప్పారు.

చెన్నై సమీపంలో ఎన్‌కౌంటర్..

ఇద్దరు రౌడీషీటర్ల మృతి

చెన్నై: తమిళనాడులో ఎన్‌కౌంటర్ కలకలం సృష్టించింది. సోమవారం అర్ధరాత్రి సమయంలో చెన్నై సమీపంలోని గుడువంచేరీ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు రౌడీ షీటర్లు మృతి చెందారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..గుడువంచేరీలో పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీసులు తనిఖీ నిమిత్తం ఒక ఎస్‌యూవీ ఆపేందుకు ప్రయత్నించారు. ఎస్‌యూవీలో ఉన్న నలుగురు వ్యక్తులు తమ వాహనాన్ని ఆపకపోగా.. పెట్రోలింగ్ వాహనాన్ని ఢీకొట్టారు. అంతటితో ఆగకుండా వారు పోలీసులపై దాడి చేసి, బాంబు విసిరారు. 'దాడి జరగడంతో పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది. దాంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారిద్దరూ మరణించినట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి' అని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. మృతులు పలు హత్య కేసుల్లో నిందితులని తెలిపారు. అలాగే మరో ఇద్దరు ఘటనా స్థలం నుంచి పారిపోయినట్టు చెప్పారు. ఈ ఘటనలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ గాయపడ్డారని పేర్కొన్నారు.

అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ఐదేండ్లు జైలు శిక్ష

మానవ అక్రమ రవాణాలో సూత్రధారి

న్యూయార్క్ : మానవ అక్రమరవాణాకు పాల్పడిన కేసులో కెనడాకు చెందిన భారత సంతతి వ్యక్తి సిమ్రన్ జీత్ షెల్లీకి ఐదేండ్లు జైలు శిక్ష, 250,000 డాలర్ల జరిమానా విధించారు. అల్బనీలోని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. కెనడాకు చెందిన షల్లీ తాను మానవ అక్రమరవాణాకు పాల్పడినట్టు అంగీకరించాడు. తొలుత ఆరుగురిని కెనడా నుంచి అమెరికాలోకి అక్రమంగా తరలించినట్టు తెలిపాడు. ఆ తరువాత మరికొందరిని ఇదే విధంగా సరిహద్దు దాటించినట్టు అంగీకరించాడు. అమెరికా అభ్యర్థన మేరకు కెనడా పోలీసులు గతేడాది జూన్ 28న అతడిని అదుపులోకి తీసుకుని అమెరికాకు తరలించారు. విచారణలో భాగంగా అతడు చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. మార్చి 2020 నుంచి మార్చి 2021 మధ్య కాలంలో అనేక మంది భారతీయులను కార్న్‌వాల్ ద్వీపం, ఆక్వెసాస్నే ఇండియన్ రిజర్వ్ మీదుగా అమెరికాలోకి అక్రమంగా తరలించినట్టు వెల్లడించాడు. ఒక్కొక్కరి నుంచి గరిష్ఠంగా 35 వేల డాలర్ల వరకూ తీసుకునేవాడని, అతడి సాయంతో అమెరికాకు వచ్చిన కొందరు చెప్పారు. ఈ క్రమంలో న్యాయమూర్తి నిందితుడికి ఐదేండ్లు జైలు శిక్ష విధించారు. దీన్ని మరో 15 ఏండ్ల వరకూ పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఆంగ్ సాన్ సూకీకి జైలు శిక్షను తగ్గించిన మయన్మార్ సైనిక ప్రభుత్వం..

నవతెలంగాణ-హైదరాబాద్ : మయన్మార్ నేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్ సాన్ సూకీకి జైలు శిక్ష నుంచి ఊరట లభించింది. సైనిక ప్రభుత్వం ఆమెకు క్షమాభిక్ష ప్రకటించింది. సూకీపై నమోదైన మొత్తం 19 కేసుల్లో ఐదింట్లో విముక్తి కల్పించింది. మొత్తం 33 ఏళ్ల జైలు శిక్ష పడగా.. అందులో ఆరేళ్ల శిక్ష ఆమెకు తగ్గనుంది. మయన్మార్‌లో నిర్వహించే బౌద్ధ పండుగ సందర్భంగా సూకీ, దేశ మాజీ అధ్యక్షుడు విన్ మైంట్ సహ మొత్తం ఏడు వేల మంది ఖైదీలకు సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. దీంతో విన్ మైంట్‌కు కూడా నాలుగేళ్ల శిక్ష తగ్గనుంది. సైనిక పాలనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినందుకు సూకీని తొలిసారి 1989లో గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ నేపథ్యంలో ఆమెను 1991లో నోబెల్ బహుమతి వరించింది. 2010లో సూకీకి గృహ నిర్బంధం నుంచి విముక్తి లభించింది. 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో వరుసగా సూకీ పార్టీ విజయం సాధించింది. అయితే 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని సైన్యం కూల్చివేసింది. పలు కేసుల్లో సూకీని దోషిగా తేల్చిన కోర్టు జైలు శిక్ష విధించింది. అప్పటి నుంచి జైలులో ఉన్న సూకీని గత వారం గృహ నిర్బంధానికి తరలించారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ. 82 లక్షల విలువ చేసే బంగారం స్వాధీనం

నవతెలంగాణ హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ. 82.42 లక్షల విలువ చేసే బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో తనిఖీలు నిర్వహించగా.. ఇద్దరు ప్రయాణికుల వద్ద బంగారం పట్టుబడినట్లు పేర్కొన్నారు. దోహ నుంచి సోమవారం అర్ధరాత్రి ఓ ప్రయాణికుడు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాడు. అతని వద్ద రూ. 42.96 లక్షల విలువ చేసే 701 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. అయితే ఈ బంగారాన్ని పురీషనాళంలో దాచి తరలిస్తుండగా పట్టుబడ్డాడు. బ్యాంకాక్ నుంచి మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టు చేరుకున్న మరో ప్రయాణికుడి నుంచి 700 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. దీని విలువ రూ. 39.46 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.